
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:236 హైదరాబాద్, మంగళవారం, 25 మార్చి 2025 పేజీలు: 12 వెల: 1.00

## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు వేగవంతం చేయాలి: సీఎం



హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికుల మృతదేహాలను వీలైనంత త్వరగా వెలికితీసేలా చూడాలన్నారు. తాత్కాలిక చర్యలతో పాటు శాశ్వత చర్యలపైనా దృష్టి పెట్టాలని.. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకెళ్లాలని సీఎం సూచించారు. అవసరమైతే ఎన్‌జీఆర్ఐ, జీఎస్ఐతో అధ్యయనం చేయించాలని అధికారులకు చెప్పారు.

సొరంగం నుంచి కార్మికుల మృతదేహాలను వెలికితీసే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం డ్రిల్ అండ్ బ్లాస్ట్ విధానాన్ని ఉపయోగించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అంశంలో ఉన్నత స్థాయి కమిటీ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది. కేంద్ర హోంశాఖ మార్గదర్శకాల ప్రకారం.. గల్లంతైన ఏడుగురు బాధితుల కుటుంబాలకు పరిహారం చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

## విద్యా వ్యవస్థ ఆర్ఎస్ఎస్ అధీనంలోకి వెళ్తే దేశం నాశనమే

న్యూఢిల్లీ: విద్యావ్యవస్థ పూర్తిగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధీనంలోకి వెళ్లిపోతే దేశం నాశనమవుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ )అన్నారు. ఆయా పార్టీల సిద్ధాంతాలు, విధానాల విషయంలో 'ఇండియా' కూటమి భాగస్వామ పార్టీల మధ్య సల్ప తేడాలు ఉండవచ్చునీ, కానీ దేశ విద్యా వ్యవస్థ విషయంలో ఎప్పుడూ రాజీపడలేదని చెప్పారు. నిరుద్యోగ సమస్య, జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి పార్టీల అనుబంధ విద్యార్థి సంఘాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సోమవారంనాడు





నిరసన తెలిపాయి.

%రాహుల్ గాంధీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "దేశ భవిష్యత్తు, విద్యా వ్యవస్థను ఒక సంస్థ నాశనం చేయాలని చూస్తోంది. ఆ సంస్థ పేరు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. విద్యావ్యవస్థ వారి చేతుల్లోకి వెళ్తే దేశం నాశనమవుతుంది. ఎవరికీ ఉపాధి అవకాశాలు రావు" అని అన్నారు. ఇండియన్ యూనివర్శిటీల వైస్ ఛాన్సలర్లపై ఆర్ఎస్ఎస్ అధిపత్యం చెలాయిస్తోందని, రాబోయే రోజుల్లో రాష్ట్ర యూనివర్శిటీల వీసీలను కూడా ఆర్ఎస్ఎస్ సిఫారసుతోనే నియమిస్తారని, దీనిని మనం ఆపాలని, ఈ విషయాలన్నీ విద్యార్థుల మందుకు విద్యార్థి సంఘాలు తీసుకువెళ్లాలని సూచించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత వారం పార్లమెంటులో మహాకుంభ్ ప్రస్తావన చేశారని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గురించి కూడా ఆయన మాట్లాడి ఉంటే బాగుండేదని రాహుల్ అన్నారు. విద్యా వ్యవస్థపై కూడా ఒక్క ముక్క మాట్లాడలేదని అన్నారు. దేశంలోని వనరులన్నింటినీ అదానీ, అంబానీలకు, సంస్థలన్నింటినీ ఆర్ఎస్ఎస్‌కు అప్పగించడమే వారి మోడల్ అని విమర్శించారు. గత నెలలో యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులరేషన్స్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో డీఎంకే నిర్వహించిన నిరసన కార్యక్రమంలోనూ రాహుల్ పాల్గొన్నారు. యూనివర్శిటీలు, కాలేజీల్లో టీచర్లు, సిబ్బంది నియామకాలకు సంబంధించిన యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులేషన్స్ కేవలం ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాషను బలవతంగా రుద్దాలనే ఆర్ఎస్ఎస్ ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నంగా ఆయన పేర్కొన్నారు.

## బెట్టింగ్ యాప్ కేసు.. వారే టార్గెట్‌గా పోలీసుల యాక్షన్

హైదరాబాద్, మార్చి 24: రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో ( కీలక మలుపు చోటు చేసుకుంది. 19 మంది బెట్టింగ్ యాప్ ఓనర్లపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. యాప్ల యజమానులే లక్ష్యంగా పోలీసుల చర్యలు చేపట్టారు. ఈ కేసులో సెలబ్రిటీలను సాక్షులుగా చేర్చే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. యాప్ నిర్వాహకులే టార్గెట్‌గా కొత్త సెక్షన్లు ప్రయోగిస్తున్నారు. మొత్తం 19 మందిని నిందితులుగా చేర్చి విచారణ చేపట్టనున్నారు. ఈ వ్యవహారంలో కోర్టులో మియాపూర్



పోలీసులు మెమో దాఖలు చేశారు. యాప్ ప్రమోషన్స్ చేసిన వాళ్ళ స్టేట్‌మెంట్ రికార్డ్ చేయనున్నారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేసిన వారిని ఛార్జ్ షీట్‌లో సాక్షులుగా చేర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు బెట్టింగ్ యాప్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఓవైపు ఇన్ఫ్లూయెన్సర్లను, యూట్యూబర్లను కూడా పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటి వరకు యాప్స్ ప్రమోషన్స్ చేసిన వారి మీదనే కేసులు నమోదు చేసిన పోలీసులు.. తాజాగా యాప్స్ ఓనర్స్‌పై ఫోకస్ చేశారు. ఇందులో భాగంగా సుమారు 19 మంది బెట్టింగ్ యాప్ ఓనర్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇందులో వివిధ రకాల బెట్టింగ్ యాప్స్ ఉన్నాయి. వీరంతా కూడా కొంతకాలంగా ఈ బెట్టింగ్ యాప్స్‌కు యాజమానులుగా ఉన్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ వల్ల చాలా మంది నష్టపోయారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసిన వారిని మాత్రమే కాకుండా బెట్టింగ్ యాప్ ఓనర్లను లక్ష్యంగా చేసుకుని పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందుకు అనుగుణంగానే ప్రమోటర్లను కాకుండా బెట్టింగ్ యాప్ యాజమాన్యాలపై కేసులు నమోదు చేశారు.

ఇక.. బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసి వారిని విచారణకు పిలిచి వారి వద్ద నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తున్నారు పోలీసులు. ప్రమోటర్స్ స్టేట్‌మెంట్లనే కాకుండా బెట్టింగ్ యాప్స్ యాజమాన్యులను కూడా ఇందులో భాగస్వాములను చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇన్ఫ్లుయెన్సర్లను చార్జ్‌షీట్‌లో సాక్షులుగా పరిగణించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఢిల్లీ చేరుకున్న కాంగ్రెస్ నేతలు.. కేబినెట్ కూర్పుపై కసరత్తు

హైదరాబాద్, మార్చి 24: పార్టీ అధిష్టానం పిలుపుతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. మరి కాసేపట్లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కానీ.. ఏఐసీసీ నూతన కార్యాలయంలో కానీ పార్టీ అధిష్టానం పెద్దలతో వీరంతా భేటీ కానున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా కేబినెట్ విస్తరణపై చర్చించనున్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై చర్చించనున్నారు.




సామాజిక సమీకరణలతోపాటు గతంలో ఇచ్చిన హామీల మేరకు వీటిని భర్తీ చేయాలని పార్టీ అధిష్టానాన్ని వారు కోరనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సమావేశానికి తెలంగాణ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం హాజరు కానున్నారు. ఇక ఈ ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉన్నారు.

మరోవైపు.. రేవంత్ కేబినెట్‌లో ఆరుగురికి మంత్రి పదవులు కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. మార్చి 30వ తేదీ ఉగాది. ఈ పండగ నాటికి కేబినెట్ కూర్పును పూర్తి చేయాలనే లక్ష్యంతో పార్టీ అధిష్టానం కృత నిశ్చయంతో ఉందని సమాచారం. ఆ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలను ఢిల్లీకి పిలిపించారనే చర్చ సాగుతోంది.

ఇంకోవైపు రంగారెడ్డి, హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో చోటు లేదు. దీంతో ఆ యా జిల్లాల్లోని వివిధ సామాజిక వర్గాల నేతలంతా రేసులో ఉన్నారు. ఇక నిజామాబాద్ జిల్లాలో సుదర్శన్ రెడ్డితోపాటు పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ సాగర్ రావుతోపాటు ఎమ్మెల్యే వివేక్ పేరు సైతం వినిపిస్తోంది.

వాకాటి శ్రీహరి ముదిరాజ్ పేరు వినిపిస్తోంది. అదే విధంగా నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేరు సైతం వినిపిస్తోంది. అయితే ఎంపీ ఎన్నికల్లో భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే.. కేబినెట్‌లో బర్త్ కేటాయిస్తామంటూ అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆఫర్ ఇచ్చినట్లు ఓ చర్చ సైతం గతంలో వైరల్ అయింది. ఆయన గెలుపుతో తనకు కేబినెట్‌లో చోటు కన్‌ఫార్మ్ అని రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

అదీకాక.. రాజగోపాల్ రెడ్డికి కేబినెట్‌లో చోటు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం వీరంతా ఈ రోజు రాత్రి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి పేరు సైతం కేబినెట్‌లో కూర్పు కోసం జరుగుతోన్న చర్చలో వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

## శ్రవణ్‌ను అరెస్ట్ చేయెుద్దు.. సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 24: ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావుకు ఊరట లభించింది. విదేశాల నుంచి భారత్ వచ్చేందుకు ఆయనను అరెస్ట్ చేయకుండా సుప్రీం కోర్టు మధ్యంతర రక్షణ కల్పిస్తూ



ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం నుంచి ఊరట లభించడంతో ఈవారం చివర్లో శ్రవణ్ రావు హైదరాబాద్ రానున్నారు. పోలీసుల విచారణకు హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. ఈరోజు ఏమైనా అరెస్ట్ చేస్తారా అని ధర్మాసనం ప్రశ్నించగా.. లేదంటూ తెలంగాణ ప్రభుత్వం తరుపు న్యాయవాది సమాధానం ఇచ్చారు. 48 గంటల్లో శ్రవణ్ రావు ఇండియాకు వస్తారని సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు కోర్టుకు తెలిపారు.

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌పై ఈరోజు సుప్రీంలో విచారణకు వచ్చింది. శ్రవణ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఈ క్రమంలో శ్రవణ్‌కు సుప్రీంలో స్వల్ప ఊరట లభించింది. శ్రవణ్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ సుప్రీం ఆదేశాలు ఇచ్చింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్‌కు సుప్రీం ఆదేశించారు. కచ్చితంగా విచారణకు హాజరుకావాల్సిందే అని స్పష్టం చేసింది. విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్‌కు వచ్చేందుకు శ్రవణ్‌ను అరెస్ట్ చేయకుండా సుప్రీం మధ్యంతర రక్షణ కల్పించింది.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్యూరోకాట్‌లో హైకోర్టు న్యాయమూర్తుల అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్ రావు నిందితుడిగా ఉన్నారు. తెలంగాణ హైకోర్టులో ముందుస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. అందుకు ధర్మాసనం నిరాకరించింది. ఈ క్రమంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టును శ్రవణ్ రావు ఆశ్రయించారు. దీంతో జస్టిస్ బి.వి నాగరత్నతో కూడిన ధర్మాసనం ముందు పిటిషన్ విచారణకు వచ్చింది. శ్రవణ్ రావు తరపున సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. శ్రవణ్‌ను అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇక 48 గంటల్లోనూ శ్రవణ్ అమెరికా నుంచి భారత్‌కు చేరుకుంటారనే విషయాన్ని కూడా కోర్టుకు తెలియజేశారు సీనియర్ న్యాయవాది. అలాగే పోలీసులు ఏమైనా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారాని కోర్టు ప్రశ్నించగా.. అలాంటి ఏమీ లేదని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు. ఈ క్రమంలో ఈవారంలో హైరదాబాద్‌కు రానున్న శ్రవణ్ రావుకు పోలీసులు నోటీసులు ఇస్తారా లేక.. విచారణకు పిలిపి అనేక విషయాలు తెలుసుకున్న తర్వాత అరెస్ట్ చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.

## ఎంఎంటీఎస్ రైలులో దారుణం.. దూకేసిన యువతి

హైదరాబాద్: ఎంఎంటీఎస్ రైలుబోగీలో దారుణం జరిగింది. ఒంటరిగా ఉన్న ఓ యువతిపై యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. హైదరాబాద్ కొంపల్లిలో ఎంఎంటీఎస్ ట్రైన్‌లో ఒంటరిగా యువతి ప్రయాణిస్తోంది. ఆ బోగీలో ఇంక ఎవరూ లేరు. దీంతో అదే బోగీలో ప్రయాణిస్తున్న యువకుడు.. యువతిపై కన్నేసాడు. అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో యువకుడి నుంచి తప్పించుకునేందుకు యువతి రన్నింగ్ ట్రైన్‌లో నుంచి కిందికి దూకేసింది. ఈ ఘటనలో ఆమె తీవ్రంగా గాయపడింది.

ఇది గమనించిన స్థానికులు యువతిని సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న జీఆర్పీ పోలీసులు ఆస్పత్రికి చేరుకుని బాధితురాలి నుంచి స్టేట్‌మెంట్ తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆమె అనంతపురం జిల్లాకు చెందిన యువతిగా గుర్తించారు. మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో యువతి ఉద్యోగం చేస్తోంది.

పోలీసులు తెలిపిన వివరాలు..

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మేడ్చల్?లోని ఓ వసతి గృహంలో యువతి ఉంటూ ప్రైవేట్? కంపెనీలో పని చేస్తోందన్నారు. 22వ తేదీ (శనివారం) సాయంత్రం మేడ్చల్ రైల్వేస్టేషన్?కు వెళ్లి అక్కడి నుంచి ఎంఎంటీఎస్ రైల్లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్?కు చేరుకుందని, తన సెల్ ఫోన రిఫేరింగ్ చేయించుకుని తిరిగి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వచ్చి.. ఎంఎంటీఎస్? రైల్లో మేడ్చల్?కు మహిళల కోచ్?లో బయలుదేరిందన్నారు. అప్పటికే ఆ బోగీలో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు మార్గమధ్యంలోని అల్వాల్ రైల్వే స్టేషన్?లో దిగిపోయారని, అనంతరం ఆ బోగీలో ఆమె ఒక్కరే ఉండటాన్ని గమనించిన ఓ యువకుడు ఆమె వద్దకు వచ్చి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడని.. అతని నుంచి తప్పించుకునే ప్రయత్నంలో యువతి నడుస్తున్న రైలు నుంచి బయటకు దూకేసిందని పోలీసులు తెలిపారు. యువకుడి కోసం గాలిస్తున్నామని చెప్పారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## రాజకీయ పార్టీల పేరుతో బోగస్ ఐటీ క్లెయిమ్స్....

దేశంలో రిజిస్టర్ అయి గుర్తింపులేని రాజకీయ పార్టీలు ఫుల్ జోరుమీదున్నాయి. ఓట్ల రూపంలో కాదు.. ఫండింగ్ లో. అవును మీరు వింటున్నది నిజమే.. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ కూడా వీటి ముందు దిగదుడుపే మరి. నిజానికి రాజకీయ పార్టీ పెట్టిన వారు ఏం చేయాలి.. ఎన్నికలు వస్తే అభ్యర్థులను పోటీకి పెట్టాలి. జనంలోకి వెళ్లి ప్రచారం చేయాలి. మరి వీటికి జనం ఇచ్చే విరాళాలే కీలకం. అందుకే ఫండింగ్ తీసుకుంటాయి. పార్టీని రన్ చేసుకుంటాయి. కానీ ఈసీ గుర్తింపులేని, అడ్రస్ లేని కొన్ని రాజకీయ పార్టీలు.. విచిత్రంగా.. ఎన్నికల్లో ప్రచారం చేయడం కంటే.. పార్టీకి విరాళం ఇవ్వడం వల్ల కలిగే ఐటీ మినహాయింపు బెనిఫిట్స్ గురించి ఫుల్ జోష్ తో ప్రచారం చేస్తుంటాయి. ఎందుకంటే వారి లెక్కలు వారికి ఉన్నాయి మరి. జస్ట్ పొలిటికల్ ఫండింగ్ కోసమే నడిచేవి పెరుగుతున్నాయనడానికి తాజాగా బయటికొస్తున్న బోగస్ క్లెయిమ్ లెక్కలే నిదర్శనం.. కానీ చాలా మంది ఇదే లూప్ హోల్ ను అడ్డం పెట్టుకుని బోగస్ క్లెయిమ్ గేమ్ నడిపిస్తున్నారు. ఇందుకోసం పొలిటికల్ పార్టీలను వాడుకుంటున్నట్లుగా తేలింది. 2022 నుంచి 2024 మధ్య ఏకంగా పది వేల కోట్ల రూపాయల స్కాం నడిచిందన్న మ్యాటర్ తెరపైకి వచ్చింది. మనది ప్రజాస్వామ్య దేశం. రాజకీయ పార్టీ పెడితే కామన్ మ్యాన్ కు లేని బెనిఫిట్స్ ఎన్నో వచ్చి పడుతాయి. మొన్నటిదాకా పార్టీలకు విరాళం ఎవరు ఇస్తున్నారో కూడా తెలియకపోయేది. సుప్రీం తీర్పుతో ఇది మారింది. సో సరిగ్గా ఇలాంటి బెనిఫిట్స్ ను క్యాష్ చేసుకునేందుకే రాజకీయ పార్టీ అవతారం ఎత్తుతారు కొందరు. జస్ట్ పాన్ డబ్బా మాదిరిగా పార్టీ ఆఫీస్ ఉంటుంది. ఒక కుర్చీ, ఒక టేబుల్ అంతే. అది కూడా సాదాసీదా ఏరియాల్లోనే. చుట్టు పక్కల వారికి కూడా ఏం డౌట్ రాదు. కానీ ఆ పార్టీ అకౌంట్లలో మాత్రం లక్షలు, కోట్ల ట్రాన్సాక్షన్స్ ఆ డబ్బా ఆఫీస్ నుంచే నడిపిస్తుంటారు. అక్కడే గేమ్ ఉంది మరి. ఇక్కడ మనం అన్ని గుర్తింపు లేని పార్టీలను పాయింట్ అవుట్ చేయడం లేదు. ఐటీ నిఘాలో తేలిన విషయాలనే ప్రస్తావిస్తున్నాం. మూడేళ్లలో ఏకంగా 10 వేల కోట్ల రూపాయల మేర స్కాం నడిచినట్లు ప్రాథమికంగా ఐడెంటిఫై చేసింది. 2022 నుంచి 2024 వరకు రెండేళ్లలో 3,260కి పైగా ఇలాంటి పార్టీలకు ఇంత మొత్తం ఫండింగ్ గా వచ్చిందని తేలింది. రాజకీయ పార్టీలు విరాళాలు సేకరించడం తప్పు కాదు. కానీ పోటీ పెట్టకుండా, ఖాతాల నుంచి డబ్బును ఎక్కడికి తీసుకెళ్తున్నారు.. ఎటు మళ్లిస్తున్నారో చూస్తే అసలు డౌట్లన్నీ బయటికొస్తున్నాయి. షెల్ కంపెనీలకు వెళ్తున్నట్లు, థర్డ్ పార్టీలకు చేరుతున్నట్లుగా ఐటీ శాఖ గుర్తించింది. నిజానికి గుర్తింపు లేని పార్టీల్లో 75 శాతం అసలు పోటీనే పెట్టడం లేదని సాక్షాత్తూ ఎన్నికల సంఘమే గుర్తించింది. ఇందులోనూ 90 శాతం పార్టీలు ట్యాక్స్ బెనిఫిట్స్ కోసం కచ్చితంగా ఇవ్వాల్సిన రిపోర్ట్స్ ను రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇవ్వట్లేదని ఐడెంటిఫై చేశారు. ఈసీ గుర్తింపు పొంది, దేశ రాజకీయాలను శాసిస్తున్న జాతీయ, ప్రాంతీయ పార్టీల కంటే గుర్తింపు లేని పొలిటికల్ పార్టీల ఖజానా గలగలలాడుతోంది. ఒక్కసారి ఆ లెక్కలు చూద్దాం. 2025 జనవరిలో ఎన్నికల సంఘం తన తాజా ఆడిట్ రిపోర్ట్ లో ఇచ్చిన లెక్కల ప్రకారం బిజెపి వద్ద 7,113 కోట్ల క్యాష్, అలాగే బ్యాంకు బ్యాలెన్స్ ఉంది. అదే కాంగ్రెస్ వద్ద 857.15 కోట్ల రూపాయలున్నట్లు తేలింది. సో ఈ లెక్కలతో పోల్చితే గుర్తింపులేని పార్టీల మ్యాటర్ జోరుగా ఉంది. మరో విషయం.. సీబీడీటీ కూడా ఈ లెక్కల్ని కాలిక్యులేట్ చేయగా.. ట్యాక్స్ పేయర్స్ ఇస్తున్న విరాళాలకు.. ఫండింగ్ తీసుకుంటున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలు చూపిస్తున్న లెక్కలకు అస్సలు మ్యాచింగ్ కుదరట్లేదు. సో ఎలక్టోరల్ ఫండింగ్ ను దుర్వినియోగం చేస్తున్నారని అఃఉ హైలెట్ చేసింది. గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు 5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విరాళాలు ఇచ్చిన వారిని ఐటీ శాఖ లిస్టవుట్ చేసింది. 2022-23లో దాతలు ఐటీ చట్టంలోని 80ఉఉః అలాగే 80ఉ ఉఅ కింద కలిపి 10,975 కోట్ల రూపాయలకు పైగా పన్ను మినహాయింపును క్లెయిమ్ చేసినట్లు ఐటీ డేటా చెబుతోంది. రాజకీయ పార్టీలు ప్రకటించిన విరాళాల లెక్కలు చూస్తే కేవలం 4,858 కోట్ల రూపాయలు మాత్రమే ఉంది. అదే సమయంలో 6,116 కోట్ల విరాళాలు అందుకున్నట్లు గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఎందుకు బయటపెట్టలేకపోయాయన్న ప్రశ్నలు అలాగే ఉన్నాయి. వీటిని ఎన్నికలు ప్రచారం వంటి వాటికి ఖర్చు చేయకుండా వేరే అవసరాలకు మళ్లించినట్లు స్పష్టంగా అర్థమవుతున్న విషయం. ఐటీ శాఖ డౌట్లు పెరగడం, స్క్రూటినీ పెంచడంతో 2023-24లో అదనపు విరాళాల సంఖ్య సగానికి తగ్గి 3,053 కోట్లుగా లెక్క తేలింది. సో పన్ను మినహాయింపు కోరుకునే నెంబర్ ఒకలా ఉంటే.. పార్టీలు చూపిస్తున్న స్లిప్స్ మాత్రం ఇంకోలా ఉంటున్నాయి. లెక్క కుదరడం లేదు. గుర్తింపులేని రాజకీయ పార్టీలకు హైదరాబాద్ కు చెందిన పలువురు సాఫ్ట్ వేర్ నిపుణులు పెద్ద మొత్తంలో ఫండింగ్ చేస్తున్నట్లు లేటెస్ట్ గా ఇన్ కమ్ ట్యాక్స్ డిపార్ట్ మెంట్ దృష్టికి వచ్చింది. ఇలాంటి పార్టీలపై ఐటీ నిపుణులకు ప్రేమ ఎందుకు పెరిగిందో చూస్తే అసలు లెక్కలన్నీ బయటపడ్డాయి. విరాళాలు ఇచ్చినట్లు నటిస్తూ ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80ఉ అఅని వాడుకుని క్లెయిమ్ చేసుకున్నట్లు గుర్తించారు. ఇలా హైదరాబాద్ సిటీలోని 36 కంపెనీలకు చెందిన వారిలో ఎక్కువ వేతనాలు ఉండే ఐటీ నిపుణులు ఇలా విరాళం ఇచ్చి ట్యాక్స్ మినహాయింపు కోసం 110 కోట్ల రూపాయల రీఫండ్ కు అప్లై చేసినట్లు ఐటీ శాఖ దర్యాప్తులో తేలింది. ఏడాది 46 లక్షల రూపాయల వేతనం ఉన్న సాఫ్ట్ వేర్ ఎంప్లాయీ.. ఒక గుర్తింపు లేని రాజకీయ పార్టీకి 45 లక్షల విరాళం ఇచ్చినట్లు క్లెయిమ్ చేయడంతో ఐటీ శాఖ లోతుగా దర్యాప్తు చేసి ఈ మ్యాటర్ ను బయటపెట్టింది. ఇలాంటి మోసపూరిత రిఫండ్ క్లెయిమ్స్ పై ఐటీ శాఖ నజర్ పెట్టడంతో చాలా వరకు తగ్గాయి.

# పోసాని తర్వాత విడదల రజనీ...?

గుంటూరు, మార్చి 24,

మాజీ మంత్రి విడదల రజనీపై ఏసీబీ కేసు నమోదయింది. ఆమెను త్వరలోనే అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని తెలిసింది. ఏసీబీ కేసులో విడదల రజనీతో పాటు మరికొందరిపై కూడా కేసులు నమోదయ్యాయి. విజిలెన్స్ అధికారులను పంపించి బెదిరించి యడ్లపాడులోని స్టోన్ క్రషర్ నుంచి 2.20 కోట్ల రూపాయలు విడదల రజనీ బ్యాచ్ వసూలు చేసిందని ఏసీబీ ఆరోపిస్తుంది. రజనీతో పాటు ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతా? పాటు మరికొందరిపైన కూడా కేసులు నమోదు చేశారు. అనేక సెక్షన్లకింద నమోదయిన ఈకేసుల్లో ఏ2 నిందితురాలిగా విడదల రజనీ ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇచ్చిననివేదిక ను ఆధారంగా చేసుకుని కేసు నమోదయింది. ఎక్కేది ఎప్పుడంటే? 2.20 కోట్లు తీసుకుని... 2020లో ఈ ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. స్టోన్ క్రషర్ ను క్లోజ్ చేయకుండా ఉండాలంటే తమకు 2.20 కోట్ల రూపాయలు చెల్లించాలని బెదిరించడంతో దాని యజమానులు చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావులు రజనీని కలిసి చర్చించారు. తర్వాత రజనీ అనుచరులకు ఆ డబ్బులు చెల్లించినట్లు ఆధారాలున్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. డబ్బులు ఇవ్వడం ఆలస్యమయిందని భావించి, ఆగ్రహించి రజనీ విజిలెన్స్ అధికారుల చేత స్టోన్ క్రషర్ పై దాడులు కూడా నిర్వహించి దాని యజమానులను భయభ్రాంతులకు గురి చేసినట్లు కూడా ఫిర్యాదు అందింది. ఎవరి అనుమతి లేకుండానే విచారణ చేసిన అప్పటి ఐపీఎస్ అధికారి పల్లె జాషువాను కూడా ఈకేసులో నిందితులుగా చేర్చారు. స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి యాభై కోట్ల రూపాయలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్ ను నిర్వహిస్తున్నారని విజిలెన్స్ అధికారుల బెదిరింపులకు దిగారన్నఆరోపణలున్నాయి. దీంతో భయపడిన స్టోన్ క్రషర్ యజమానులు రజనీని కలసి తమకు జరిమానా పడకుండా సాయంచేయాలని కోరగా, అందుకు ప్రతిగా 2.20 కోట్ల రూపాయలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఇప్పుడు ఏసీబీ కేసు నమోదు చేసింది. విడుదల రజనీతో పాటు అప్పటి గుంటూరు



ఆర్వీఈవో, ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు మరికొందరిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఆరోపణలు రాగా తొలుత విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు అందింది. దీంతో ఆ విభాగానికి చెందిన డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణకు ఆదేశించారు. విచారణ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఆ నివేదిక సిఫార్స్ మేరకు ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులు ఇందుకు సంబంధించి ప్రాథమిక దర్యాప్తు పూర్తి చేశారు. లంచం తీసుకోవడం, అనుచిత లబ్ధి కలిగించడం, నేరపూరిత కుట్ర, బెదిరింపు తదితర అభియోగాలపై అవినీతి నిరోధక చట్టంలోని 7, 7ఏ, ఐపీసీలోని 384, 120బీ సెక్షన్లు మీద కేసు పెట్టినట్లు తెలుస్తోంది. ఇందులో ఏ1గా విడదల రజిని, ఏ2గా ఐపీఎస్ అధికారి పల్లె జాషువా, ఏ3గా విడదల రజిని మరిది అయిన విడదల గోపి, ఏ4గా రజిని పీఏ దొడ్డ రామకృష్ణలను నిందితులుగా చేర్చింది. బెదిరింపులు, అక్రమ వసూళ్ల పై తొలుత విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్స్ కు ఫిర్యాదు అందగా.. ఆ విభాగం డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణ జరిపించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ ప్రాథమిక దర్యాప్తు చేశారు. ఆధారాలు లభించడంతో కేసు నమోదు చేశారు. కేసు విషయానికి వస్తే.. '2020 సెప్టెంబరు 4న పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం విశ్వనాథుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ కండ్రికను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు. స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, స్టోన్ క్రషర్ ను మూయించకుండా ఉండాలంటే రజినిని కలవాలని ఆదేశించారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావు రజిని ఆఫీసుకు వెళ్లి కలిశారు. వ్యాపారం సజావుగా జరగాలంటే అడిగినంత డబ్బులివ్వాల్సిందేనని, మిగతా విషయాలన్నీ తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారికి హుకుం జారీ చేశారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5కోట్లు డిమాండ్ చేశారు. ఆ తర్వాత వారం రోజులకే సెప్టెంబర్ 10న అప్పటి గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి (ఆర్‌వీఈవో)గా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా తన బృందంతో శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లారు. ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే హడావుడి చేశారు. అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ మెయిన్ ఆఫీసుకు ఈ తనిఖీల గురించి సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక రెడీ చేశారు. జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని మిగతా అధికారులను ఏసీబీకి తెలిపారు. ఎఫ్ఐఆర్ లో కూడా విడదల రజనీ ప్రమేయం ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో విడదల రజనీ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లే కనపడుతుంది. పోసాని బెయిల్ పై బయటకు రావడంతో తర్వాత ఇక జైలుకు వెళ్లేది విడదల రజనీ అంటూ సోషల్ మీడియాలో పోస్టింగ్ లు కనపడుతున్నాయి.

భయపడను...లొంగను

తనపై నమోదయిన కేసులపై మాజీ మంత్రి విడదల రజనీ స్పందించారు. తనపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. బీసీ మహిళ రాజకీయంగా ఎదిగితే కూటమి ప్రభుత్వం తట్టుకోలేకపోతుందన్నారు. తనపై నమోదయిన కేసులన్నీ అక్రమ కేసులేనని, రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే కేసులు నమోదు చేశారని విడదల రజని అన్నారు. అక్రమ కేసులకు తాను భయపడనని, న్యాయపోరాటం చేస్తానని విడదల రజనీ తెలిపారు. ఆధారాలు లేకుండా తనపై కేసులు నమోదు చేశారంటూ విడదల రజనీ ధ్వజమెత్తారు. కేసులకు భయపడి తాను రాజకీయంగా లొంగిపోనని తెలిపారు. తాను వైసీపీలోనే ఉంటూ పోరాటం సాగిస్తానని విడదల రజనీ స్పష్టం చేశారు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన పనిలేదని విడదల రజనీ అన్నారు.

# కొరకురాని కొయ్యిగా కొలికపూడి

విజయవాడ, మార్చి 24,

నోరు మంచిదయితే ఊరు మంచిదవుతుంటారు. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కాకముందే వంద ఆరోపణలు ఆయన ఎదుర్కొన్నారు. అది కూడా ప్రత్యర్థుల నుంచి కాదు. సొంత పార్టీ నేతలు, కూటమి పార్టీల నాయకుల నుంచి ఆయన ఆరోపణలు ఎదుర్కొనడం టీడీపీ నాయకత్వానికి తలనొప్పిగా మారింది. ఇప్పటికే పలు మార్లు పంచాయతీ కొలికిపూడి వివాదాలపై చేయడం, క్రమశిక్షణ కమిటీ ముందు హాజరు కావడం వంటివి జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు మార్లు హెచ్చరించినా కొలికపూడి శ్రీనివాసరావు వైఖరిలో మార్పు రావడం లేదు. వరస వివాదాల్లో చిక్కుకోవడంతో పాటు తానే నియోజకవర్గంలో మోనార్క్ లాగా వ్యవహరిస్తుండటంతో పార్టీ పెద్దలు కూడా ఏమీ చేయలేక, చర్యలు తీసుకోలేక చేతులెత్తేస్తున్నట్లే కనపడుతుంది. చాలా రోజుల తర్వాత తిరువూరు నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధించింది. అయితే ఆ విజయం సాధించామన్న ఆనందం మాత్రం పార్టీ నేతలు, శ్రేణుల్లో కొలికపూడి శ్రీనివాసరావు మిగల్చడం లేదు. ఎన్నికయిన నాటి నుంచి ప్రతిదీ వివాదమే. ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఆయన పోస్ట్ చేస్తున్న వీడియోలు కూడా వైరల్ గా మారడంతో పార్టీ పెద్దలు అక్షింతలు వేశారు. బెల్ట్ షాపులంటూ దాడులు ఎమ్మెల్యే కొలికపూడి స్వయంగా నిర్వహించడంతో పాటు రహదారులపై కూర్చుని నిరసన వ్యక్తం చేయడం వంటి వాటిపై పార్టీ నాయకత్వం విచారణకు ఆదేశించింది. అదే సమయంలో ఒక దళిత మహిళను అవమానించారంటూ ఆమె ఆత్మహత్యాయత్నం చేయబోవడంతో అది కాస్తా పార్టీకి ఇబ్బందికరంగా మారింది. తిరువూరు నుంచి టీడీపీలోని ఒక వర్గం వచ్చి నేరుగా చంద్రబాబు నాయుడును కలిసి కొలికపూడి శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. అప్పుడే చంద్రబాబు నాయుడు కొలికపూడిని హెచ్చరించారు. అమరావతి రాజధాని కోసం జరిగిన ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారన్న ఏకైక కారణంతోనే పార్టీ నేతలను పక్కన పెట్టి కొలికపూడి శ్రీనివాసరావుకు టిక్కెట్ ఇస్తే గెలిచిన తర్వాత తమకు ఇబ్బందిగా మారారంటున్నారు టీడీపీ నేతలు. కొలికపూడి తన వైఖరిని మార్చుకోకపోతే పార్టీ నియోజకవర్గంలో తీవ్రంగా నష్ట పోతుందని కూడా వారు చెబుతున్నారు తాజాగా జనసేన పార్టీకి చెందిన తిరువూరు నేత ఒకరు కొలికపూడి శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేశారు. తనను చంపేందుకు కొలికపూడి సుపారీ ఇచ్చారని కూడా జనసేన నేత ఆరోపణలు చేయడంతో పాటు కొలికపూడి శ్రీనివాసరావు అనేక



అవినీతి పనులకు పాల్పడుతున్నారని, అనేక మంది నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించడం ఇప్పుడు కూటమికి ఇబ్బందికరంగా మారింది. స్థానిక టీడీపీ నాయకత్వంతో పడకపోవడం, కూటమి నేతలను కొలికపూడి కలుపుకుని పోకుండా తనకు ఇష్టమున్న వాళ్లకే పదవులు కట్టబెడుతుండటం వంటి కారణాలతోనే ఆయన వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారని తెలిసింది. ఇప్పటికైనా కొలికపూడి శ్రీనివాసరావు తన వైఖరి మార్చుకోకుంటే తిరువూరులో పార్టీ మరింత ఇబ్బదుల్లో పడే అవకాశముందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

# ఇక నో బ్యాగ్ డే

విజయవాడ, మార్చి 24,

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. పుస్తకాల మోతకు స్వస్తి పలికేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు ప్రస్తుతం ప్రతి నెల మూడో శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తుండగా... ఇకపై దీనిని ప్రతి శనివారం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం నో బ్యాగ్ డేను అమలు చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారుప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అందులో భాగంగానే 'నో బ్యాగ్ డే' అమలు చేస్తోంది. ఆ రోజు విద్యార్థులకు క్విజ్లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని లోకేశ్ తెలిపారు. నో బ్యాగ్ డే వల్ల విద్యార్థులకు కలుగుతున్న ప్రయోనాలపై వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తెలిపిన విశేషాలతో కూడిన వీడియోను లోకేశ్ షేర్ చేశారు. అయితే ఈ నిర్ణయాన్ని పలువురు నెటిజన్లు సైతం అభినందిస్తున్నారు. ఇదిలాఉండగా.. ప్రస్తుతం నెలలో మూడో శనివారం నో బ్యాగ్ డేగా అమలు చేస్తున్నారు. అయితే కొన్నిచోట్ల అది సరిగా అమలు కావడం లేదనే విమర్శ ఉంది. ఈ ఏడాది జనవరిలో మంత్రి నారా లోకేష్ పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై జరిగిన సమీక్షలో పాఠశాలల్లో ప్రతి శనివారం నో బ్యాగ్ డే అమలు చేయాలని నిర్ణయించారు. విద్యార్థుల కోసం కో కరిక్యులమ్ రూపొందించాలని కూడా మంత్రి నారా లోకేష్ అధికారులను కోరారు. విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించడం, బడి అంటే భయాన్ని పోగొట్టడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్న మంత్రి నారా లోకేష్ జనవరి నెలలో కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రతి శనివారం నో బ్యాగ్ డే గా ప్రకటించి విద్యార్థులకు కో కరిక్యులం యాక్టివిటీస్ రూపొందించాలని సంబంధిత విద్యాశాఖ అధికారులను మంత్రి అప్పుడు ఆదేశించారు. ఈ ఆదేశాలు అమలైతే ప్రతి శనివారం విద్యార్థులు పాఠశాలకు పుస్తకాల బరువులతో వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉన్నత పాఠశాల స్థాయి చదువుల కోసం విద్యార్థులు పుస్తకాల రూపంలో అధిక బరువులను మోస్తున్న పరిస్థితి. వారంలో ఆరు రోజులు విద్యార్థులకు ఏకధాటిగా తరగతులు నిర్వహిస్తారు. ఆదివారం రోజు సెలవు దినం కావడంతో, ఆరోజున విద్యార్థులు తమకు అప్పగించిన హోంవర్క్ పూర్తి చేసే పనిలో ఉంటారని చెప్పవచ్చు. అలాగే తమకు దొరికిన కొద్ది సమయంలో ఆటపాటలకు సమయాన్ని కేటాయిస్తారు. ఇటువంటి పరిస్థితులను అర్థం చేసుకున్న కూటమి ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

## మహనీయుల జయంతి నిర్వహణ కమిటీ ఎన్నిక

పెద్దపల్లి ప్రతినిధి: మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీని స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎన్నుకున్నారు. ఇందులో ఉత్సవ కమిటీ చైర్మన్ గా స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావును ఏకగ్రీవం చేసుకోగా, కన్వీనర్లుగా బొంకూరి కైలాసం, మాటూరి దుర్గయ్య, కుక్క చంద్రమొగిలిలను ప్రకటించు కున్నారు. కాగా ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్, 11న మహాత్మా జ్యోతి రావు పూలె, 14న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు పెద్దపల్లిలో ఘనంగా నిర్వహించేందుకు జయంతి ఉత్సవ కమిటీ నియామకం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కుమ్మరి అంజయ్య, కుక్క చంద్రమోగిలి, మాటూరి దుర్గయ్య, మహేష్, కండె కరుణాకర్, అరకిల్ల లక్ష్మన్, కల్వల మల్లేష్, నేర్వెట్ల రామస్వామి, కాంపెల్లి చంద్రశేఖర్, కాంపెల్లి మల్లేష్, చంటి గణపతి, రామిళ్ల శారద, దేవయ్య, దుస్సా అశోక్, జనగామ జనార్ధన్, కల్వల రాజేష్, ఎనగందుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

========================

## హనుమకొండలో యువకునిపై ముస్లిం యువకుల దాష్టీకం

హన్మకొండ

న్యూ శాంపేటకు చెందిన సాయి చరణ్ (22) అనే యువకున్ని మైనార్టీ యువకులు కిడ్నాప్ చేసి దాడికి పాల్పడ్డారు. యువకుడిని బలవంతంగా బైక్ పై ఎక్కించుకొని పలు ప్రాంతాలలో తిప్పుతూ తీవ్రంగా కొట్టి గాయపరిచారు. ముస్లిం అమ్మాయితో మాట్లాదుతున్నదంటూ సాయి చరణ్ ను చితకబాదారు. బాధితుడు సాయి చరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి 12 మందిపై హనుమకొండ పోలీసులు కేసు నమోదు చేసారు. ముస్లిం అమ్మాయిలతో మాట్లాడుతున్నారని నెపంతో ఇప్పటివరకు 150 మందిని వరంగల్ ఓసిటిలో ఓ పాత బంగ్లాలో కొట్టినట్లు సమాచారం. దాడికి పాల్పడిన పదిమందిలో ఆరుగురిని పోలీసులు జిల్లా జడ్జి ముందు హాజరు పరిచారు.

## తల్లికి గుర్తుగా పాదాల నమూనాలు

## అద్దాల అలమరాలో పాద నమూనాలు

## కొడుకు అమిత ప్రేమ

ఖమ్మంనవమాసాలు కని పెంచిపోషించిన ఓతల్లిని చనిపోయిన తరువాత కూడా ఆమె గుర్తులు జీవితాంతం గుర్తుండే విదంగా తల్లిపై ప్రేమను ఇలా వినూత్నరీతిలొ చాటుకున్నాడు.. పెంచి పెద్ద చే సిన తల్లి ఇక తనకు కనపడద ని తెలిసిన కొడుకు ఆమె పాదాలను అపురూపంగా చూసుకోవాలను కున్నాడు ఆ కొడుకు. కిందపడి మెదడులో రక్తం గడ్డ కట్టడంతో ఆమె బతకదని వైద్యులు నిర్ధారిం చగా తల్లి బతికుండగానే పాద ముద్రల అచ్చులు సేకరించి పాద నమూనాలను తయారుచేసి తల్లి మీద ఉన్న ప్రేమను చాటుకున్నా డు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పా ల్వంచలోని మార్కెట్ ఏరియాకు చెందిన అల్లి శరత్ తల్లి లక్ష్మి ఇ టీవల మరణించారు.

## మట్టి కుండనే కదా అని లైట్ గా తీసుకోకండి.

### -మట్టి కుండ లో నీరు తాగటం వల్ల ఎన్నో ప్రయోజనాలు

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

మట్టి కుండనే కదా అని లైట్ గా తీసుకోకండి.మట్టి కుండ లో నీరు తాగటం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.అయుర్వేద నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం కుండలోని నీటిని వినియోగించడం వలన జీర్ణశక్తి వృద్ధి చెందుతుంది. ఈ నీటివలన శరీరంలోని టెస్టోస్టెరాన్ స్థాయి పెరుగుతుంది.ఫ్రిడ్జ కు బదులు మట్టికుండలోని నీరు మనకు అవసరమైనంత చల్లగా ఉండటంతోపాటు పలు ప్రయోజనాలను అందిస్తుంది. ఆరోగ్యానికి కూడా ఈ నీరు తాగడం అత్యుత్తమం.కుండలో నీళ్ళు త్రాగితే అల్కలైన్ అనే పదార్థం ఉంటుంది ఇది శరీరంలో అనవసరపు గ్యాస్ ని బయటకు తరిమేసి శరీరంలో మరియు పొట్టలోని చల్లదనం ఇస్తుంది.కుండలోని నీరు సహజసిద్ధంగా చల్లబడుతుంది. అందుకే ఈ నీరు శరీరానికి హాని చేయదు. జలుబు దగ్గు గొంతు నొప్పి ఇవేం రావు. అలాగే చల్లగా నిరు కూడా త్రాగిన తృప్తి ఉంటుంది.జలుబు,దగ్గు మరియు గొంతు నొప్పి ఫ్రిడ్జ లో నీళ్ళు త్రాగగానే వెంటనే జలుబు వచ్చేస్తుంది, కాని కుండ లోని నిరు త్రాగితే ఎంతో చల్లగా మరియు దాహం తీరుతుంది.ఫ్రిజ్లోని నీరు తాగడంతో వచ్చే గొంతు సమస్యలు కుండలోని నీటితో తలెత్తవు. చల్లటి ఫ్రిజ్ నీరు తాగితే గొంతు సమస్యలు, జలుబు రావటానికి అవకాశం ఉంది.పిల్లలకి మరియు పెద్దలకి వడదెబ్బ నుండి రక్షణ ఇస్తుంది. ఇది మట్టి తో చెయ్యడం వల్ల దానిలో ఎంతో చలవ చేసే పదార్థం ఉంటుంది. వడదెబ్బ నుండి రక్షణ ఇస్తుంది.

అలాగే శరీరం వేడి ఎక్కకుండా ఉష్ణోగ్రత పెంచకుండా ఉంటుంది. ఫ్రిజ్లోని నీటి కన్నా కుండలోని నీరు ఆరోగ్యదాయకం. ఇది శరీర ఉష్ణోగ్రతను తగిన స్థాయిలో నిలిపివుంచుతుంది.

## దక్షిణాదిలో ప్రత్యేక దేశం కావాలని ఉద్యమం రావచ్చు

హైదరాబాద్మార్చి 2

కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ సంచలన వ్యాఖ్యలు చేసారు. దక్షిణాదిలో ప్రత్యేక దేశం కావాలని ఉద్యమం మొదలయ్యే అవకాశం కూడా ఉంది. దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపిపై వ్యతిరేకత ఉంది . తెలంగాణ ఉద్యమం తరహాలో మొదలయ్యే అవకాశం ఉందంటూ ఓ తెలుగు ఛానల్ తో ఇంటర్వ్యూలో హాట్ కామెంట్స్ చేసారు.

## కృష్ణా జలాల్లో నీటి కొరత ఉండటం వాస్తవమే

సూర్యాపేట

సూర్యాపేట జిల్లాలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. పాలకీడు మండలం జానపహాడ్ దర్గాను సందర్శించారు. ఈ నెల 30 న మట్టపల్లిలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30న హుజుర్ నగర్ పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణిని ప్రారంభిస్తారు. ఏప్రిల్ నెల నుండి రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తాం. రాష్ట్రంలో 84%మందికి సన్న బియ్యం అందుతాయి. దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల పేదలు తినకుండా అమ్ముకున్నారు. కృష్ణా జలాల్లో నీటి కొరత ఉండటం వాస్తవమే.

శ్రీశైలం నుంచి కరెంట్ తయారీకీ విడుదల చేసిన నీటిని సాగర్ ప్రాజెక్ట్ లోకి విడుదల చేస్తాం. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు అన్ని పూర్తి చేస్తాం. సాగర్ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు.

## బీబీగూడం దగ్గర రోడ్డు ప్రమాదం ముగ్గురు మృతి

సూర్యాపేట

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీబీగూడం వద్ద ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న 11 మందిలో ముగ్గురు మృతి చెందగా మరొకరికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ హాస్పిటల్ కి తరలించారు. వివరాల్లోకి వెళితే ఆత్మకూర్ ఎస్ మండలం కోటపాడు గ్రామంలో శుభకార్యానికి పోయి వస్తూ తిరుగు ప్రయాణంలో యాక్సిడెంట్ జరిగిందని సూర్యాపేట జిల్లా డి.ఎస్.పి రవి తెలిపారు. మృతులు గడ్డం రవీందర్ (34), గడ్డం రేణుక (29) రీతిక (7).

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

హైదరాబాద్

అకాల వర్షంతో రైతుల తీవ్రంగా నష్టపోయారు. రైతులు నష్టపోయిన పంటలను మీడియాకు చూసేందుకు వస్తుండగా మార్షల్స్ అడ్డుకున్నారని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మొక్క కంకులు, మామిడి పిందెలు తీసుకొస్తే అవి ఏమైనా బాంబులా వాటిని కూడా అడ్డుకున్నారు. ప్రధానమంత్రి తీసుకువచ్చిన ఫసల్ బీమాని ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. అకాల వర్షంతో నష్టపోయిన రైతుల పంటలపై వెంటనే సర్వే నిర్వహించాలి. ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలనీ డిమాండ్ చేస్తున్నామని అయన అన్నారు.

# జగన్ దారి ఎటూ...



కాకినాడ, మార్చి 24, వైఎస్ జగన్ రాజకీయంగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఏపీలో తన పార్టీ పరిస్థితి మాత్రమే కాదు. జాతీయ స్థాయిలో ఎలాంటి రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలన్న దానిపై ఆయనకు స్పష్టత లేకుండా పోయింది. ఓ వైపు ఎన్డీఏ కూటమి కాదనేసింది. ఇండియా కూటమి రమ్మంటోంది. కానీ ?యన మాత్రం ధైర్యం చేయలేకపోతున్నారు.దక్షిణాదికి నియోజకవర్గాల పునర్విభజన విషయంలో అన్యాయం జరుగుతోందన్న వాదనతో నిర్వహించిన సమావేశానికి డీఎంకే నుంచి ప్రతినిధులు వచ్చి జగన్ ను కలిశారు. అప్పట్లో వారికి వస్తామా లేదా అన్న సమాచారం ఏమీ చెప్పలేదు. చివరికి వెళ్లలేదు. అయితే సన్నిహిత పార్టీగా గుర్తింపు ఉన్న బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ సమావేశంలో పాల్గొంది. కేటీఆర్ హాజరయ్యారు. కానీ జగన్ మాత్రం వెళ్లలేదు. స్టాలిన్ తో జగన్ కు మంచి సంబంధాలు ఉన్నాయి. 2019లో జగన్ ప్రమాణ స్వీకారానికి వచ్చిన ఇద్దరు ముఖ్యమంత్రుల్లో ఒకరు . అయినా స్టాలిన్ పిలుపునకు జగన్ స్పందించలేదు. కొద్ది నెలల కిందట జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేస్తే .. ఆయనకు మద్దతు ఇవ్వడానికి ఇండియా కూటమిలోని పార్టీల నేతలందరూ వచ్చారు. టీడీపీపై విమర్శలు చేశారు. కానీ జగన్ మాత్రం ఇండియా కూటమికి ఏ విషయంలోనూ మద్దతు ప్రకటించడానికి ధైర్యం చేయలేకపోతున్నారు. గతంలో పార్లమెంట్ లో ఏ విషయంలోనూ కాంగ్రెస్ కూటమిని సమర్థించలేదు సరి కదా ఇప్పుడు స్టాలిన్తో భేటీకి కూడా దూరంగా ఉన్నారు. దక్షిణాదికి అన్యాయం జరుగుతుందా లేదా అన్న అభిప్రాయాన్ని చెప్పడానికి కూడా భయపడుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఢిల్లీలో స్టాలిన్ సమావేశం జరుగుతున్న సమయంలో జగన్ ప్రధానికి ఓ లేఖ రాశారని వైసీపీ వర్గాలు మీడియాకు సమాచారం ఇచ్చాయి. వచ్చే ఏడాది (2026) జరగబోయే డీలిమిటేషన్ ప్రక్రియలో ఆయా రాష్ట్రాల సీట్ల విషయంలో అన్యాయం జరగకుండా చూడాలి. ప్రస్తుతం ఉన్న జనాభా లెక్కల ప్రకారం డీలిమినేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం కచ్చితంగా తగ్గుతుంది. అందుకే జనాభా లెక్కల ప్రకారం ఈ డీలిమిటేషన్ లేకుండా చూడండి అని లేఖలో మోదీని కోరారు. సమావేశానికి వెళ్లకుండా.. బీజేపీని సంతృప్తి పరిచిన ఆయన మోదీకి లేఖ రాసి.. ఆ సమాచారాన్ని స్టాలిన్ కు పంపి.. వారినీ సంతృప్తి పరిచే ప్రయత్నం చేశారు. జగన్ తమ వైపే ఉన్నారని కనిమొళి కూడా ప్రకటించారు. అయితే రాజకీయాల్లో ఇలా రెండు పడవలపై చేసే ప్రయాణం మనకకే దారి తీస్తుందన్న అభిప్రాయాలు ఉన్నాయి. జగన్ ఏదో ఓ కూటమి వైపు మొగ్గితే మంచిదని అంటున్నారు. ఎన్డీఏతో కలిసే అవకాశాలే ఉండనప్పుడు బీజేపీ చల్లని చూపుల కోసం ప్రయత్నించడం రాజకీయంగా నష్టం జరుగుతుందని అంటున్నారు.

# 2 7న పోలవరానికి చంద్రబాబు

ఏలూరు, మార్చి 24,

ఎట్టి పరిస్థితుల్లోనూ వచ్చే పోలవరం పూర్తి చేస్తామని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలోనే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి పోలవరం వద్ద పర్యటించనున్నారు. ఈ నెల 27న అంటే గురువారం నాడు పోలవరం వెళ్లి అక్కడ క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులతో అక్కడే సమీక్ష నిర్వహించనున్నారు. రాష్ట్ర విభజన తర్వాత రెండోసారి అధికారులకు వచ్చిన కూటమి ప్రభుత్వం పోలవరంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టింది . ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ టర్మ్ పూర్తయ్యే లోపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఒక తీరానికి చేర్చాలని చంద్రబాబు ప్రభుత్వం పట్టుదలగా పని చేస్తుందని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పదే పదే చెబుతున్నారు.రెండోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పలుమార్లు పోలవరం వద్ద పర్యటించిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టు నిర్మాణ పురోగతిని దగ్గర నుంచి మరోసారి పరిశీలించనున్నట్టు ఏపీ సీఎంవో చెబుతోంది. గురువారం నాడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3:30 వరకు పోలవరంలో చంద్రబాబు టూరు జరగనుంది .మరోవైపు ఇటీవల పార్లమెంట్లో పోలవరం నిర్మాణాన్ని వచ్చే ఏడాది కల్లా పూర్తి చేస్తామని కేంద్ర జల శక్తి మంత్రి అఖీ పాటిల్ స్పష్టం చేశారు. గతంలో చాలా ప్రభుత్వాలు మారినా పోలవరం కి ఏమీ చేయలేదని కానీ ఔఆం అధికారులకు వచ్చిన తర్వాత ప్రధాని మోదీ ఇంతవరకు పోలవరం కోసం 15 వేల కోట్లు కేటాయించారని ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేంద్ర జలశక్తి మంత్రి స్పష్టం చేసారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా 12 వేల కోట్లు కేటాయించారని నెక్స్ట్ ఇయర్ కల్లా పోలవరం నిర్మాణాన్ని ఓ దరికి చేరుస్తామని లోక్ సభ లో ప్రస్తావించారు.పోలవరం పూర్తయితే సుమారు మూడు లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని 28 లక్షల మందికి పైగా ప్రత్యక్ష లబ్ధి చేకూరుతుందని అదనంగా మరో 540 గ్రామాలకు శాశ్వతంగా త్రాగునీరు లభిస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. ఇక పోలవరం ఏపీకి జీవనాడి లాంటిదని ఎప్పటినుంచో చెప్పుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ పై పట్టు చిక్కిన నేపథ్యంలో వీలైనన్ని ఎక్కువ నిధులను సాధించి పోలవరం నిర్మాణం పూర్తి చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తుంది. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు గురువారం చేపట్టిన పోలవరం టూర్ పై సర్వత్రా ఆసక్తి నెలకొని ఉంది

## విశాఖ మేయర్ పై అవిశ్వాసం.. ?

విశాఖపట్టణం, మార్చి 2

గ్రేటర్ విశాఖ మేయర్ పీఠం కైవసం చేసుకోవడానికి కూటమి నేతలు స్కెచ్ వేశారు. కలెక్టర్ ను కలిసి మేయర్ హరి కుమారిపై అవిశ్వాస నోటీసు ఇచ్చిన కూటమి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. వైసీపీ తరపున మేయర్ గా ఉన్న గొలగాని వెంకట హరికుమారిపై అవిశ్వాసం పెట్టేందుకు కూటమి కార్పొరేటర్లు కొంత కాలంగా సన్నాహాలు చేసుకుంటున్నారు. వైసీపీకి చెందిన కనీసం ముప్పై మంది కార్పొరేటర్లు ఇప్పటికే పార్టీ ఫిరాయించారు. మొత్తం 99 మంది కార్పొరేటర్లు ఉన్న కార్పొరేషన్ లో ఇప్పుడు వైసీపీకి పాతిక మంది కార్పొరేటర్లు కూడా లేరు. అయినా మేయర్ పీఠాన్ని నిలబెట్టుకుంటామని కొత్త ఇంచార్జ్ కన్నబాబు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ధీమాగా ఉన్నారు. మున్సిపల్ చట్టం ప్రకారం మొదటి సారి ఎన్నికైన తర్వాత నాలుగేళ్ల వరకూ అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం లేదు. ఇప్పుడు మేయర్ పదవి కాలం నాలుగేళ్లు పూర్తయింది ఇప్పటికే పార్టీలో చేరిన వారు.. కూటమి కార్పొరేటర్లు కలిసి మేయర్ ను దింపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుత మేయర్ పై అనేక ఆరోపణలు ఉన్నాయి. మేయర్ అభ్యర్థిగా కూటమి తరపున ఎవరిని ఖరారు చేయాలన్నదానిపై చర్చలు జరుపుతున్నారు. విశాఖ మేయర్ పీఠం వైసీపీ నుంచి జారిపోవడం ఖాయంగా ఉంది. అయితే అమర్నాథ్, కన్నబాబులకు పార్టీ హైకమాండ్ మాత్రం వార్నింగ్ ఇచ్చింది. కార్పొరేటర్లను జారిపోకుండా చూసుకుని కూటమికి షాక్ ఇవ్వాలని ఆదేశించింది. దాంతో వారిద్దరూ తమ శక్తికి మించి ప్రయత్నిస్తున్నారు. కానీ వారి మాటల్ని కార్పొరేటర్లు వినే అవకాశం కనిపించడం లేదు. ప్రస్తు బలం ప్రకారం శాఖపట్నం, అనకాపల్లి కూటమి తరపున గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కలుపుకుని 109 ఓట్లకుగాను, కూటమి బలం 73కు చేరింది. సీపీఐకి చెందిన స్టాలిన్, ముత్తంశెట్టి కూతురు కూటమికే మద్దతు ఇచ్చే అవకాశం ఉంది.విశాఖలో వైసీపీకి ముఖ్య నేతలు ఉన్నారు. మండలిలో ప్రతిపక్ష నేతగా ఉన్న బొత్స సత్యనారాయణ ఇంచార్జ్ గా లేకపోయినా ఉత్తరాంధ్ర సీనియర్ నేతగా... విశాఖ ఎంపీ స్థానానికి ఆయన భార్యతో పోటీ చేయించిన వ్యక్తిగా ఆయన బాధ్యత తీసుకుని మేయర్ పీఠం చేజారకుండా చేయాల్సి ఉంది. అలాగే విజయసాయిరెడ్డి రాజీనామాతో కొత్తగా ఇంచార్జ్ గా నియమితులైన మాజీ మంత్రి కన్నబాబు కూడా ప్రయత్నిస్తున్నారు. గుడివాడ అమర్నాథ్ .. పార్టీ మారిన కార్పొరేటర్లతోనూ చర్చలు జరుపుతున్నారు. వీరి ప్రయత్నాలు ఫలిస్తాయో లేదో చూడాల్సి ఉంది. వచ్చే వారం కౌన్సిల్ సమావేశం నిర్వహించి అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ పెట్టే అవకాశాలు ఉన్నాయి.

## వన్యప్రాణుల మాంసం కలకలం

నల్గొండ

వేములపల్లి (మం) శెట్టిపాలెం ఎరుకలవాడలోని వన్యప్రాణుల మాంసం కలకలం రేపింది. ఓ ఇంట్లో విక్రయిస్తున్న వన్యప్రాణుల మాంసం స్వాధీనం చేసుకున్నారు. విక్రయదారు నరసింహ గా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల విచారణలో మాసం ఏ జీవిది,ఎక్కడ నుంచి తీసుకువచ్చారని తేలనుంది.

## దిష్టి పడి టన్నెల్ కూలింది

నల్గొండ :

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో మొదటిసారిగా ఆర్జాల బావి పీఏసీఎస్ రబీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించాం. ధాన్యం విక్రయించిన రెండు రోజుల్లోపే రైతులకు డబ్బులు చెల్లిస్తాం. తెలంగాణలో గత సీజన్ లో ధాన్యం కొనుగోళ్లు, విక్రయాల్లో నల్గొండ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఎస్ఎల్ బీసీ సొరంగం పూర్తయి జిల్లా సస్యశ్యామలం అవుతుందనుకునే సమయంలోనే ఎవరి దిష్టి పడిందో. సొరంగం 17 మీ. తవ్వగానే ఎస్ఎల్ బీసీ టన్నెల్ కూలి పోయి 8మంది చనిపోవడం దురదృష్టకరమని అన్నారు.

వ్యాపారస్తులు డబ్బే లక్ష్యంగా వ్యాపారం చేయిద్దు... రైతులను కావాలని ఇబ్బంది పెడితే ఆ మిల్లులు సీజ్ చేయిస్తా. రైతులు ఆదాయం వచ్చే పంటలపై దృష్టి సారించాలని అన్నారు.

# స్వామి వారితో పెట్టుకుంటే అంతే



అనంతపురం, మార్చి 24,

అనంతపురం జిల్లా ఉరవకొండ మండలంలో ఉన్న పెన్నహోబిలం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సిబ్బంగదిచేతివాటం ప్రదర్శించారు. భక్తులు హుండీలో వేసిన నగల మూటను తస్కరించే ప్రయత్నం చేశారు. అయితే వారి ప్లాన్ బెడిసి కొట్టి.. నగలమూటను తిరిగి హుండీలో వేయాల్సి వచ్చింది. ఈ ఘటన కలకలం రేపింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వేలూరు రంగయ్య అనే వ్యక్తి భార్యతో కలిసి పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామిని గతేడాది దర్శించుకున్నారు. డిసెంబర్ ఏడో తేదీన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న వేలూరు రంగయ్య దంపతులు.. మొక్కులు చెల్లించుకున్నారు. రూ.8లక్షల విలువైన నగలను మూట కట్టి ఆలయ హుండీలో వేశారు.అయితే పెన్నహోబిలం లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అధికారులు ఇటీవల హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. మార్చి 18వ తేదీన ఈవో రమేష్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సమయంలో కొంతమంది సిబ్బంది.. హుండీలోని ఈ నగలమూటను గుర్తించారు. నగలను కాజేయాలనే దుర్బుద్ధితో మూటను దాచి పెట్టారు. మొత్తం హుండీ లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యాక.. ఈ నగల మూటను పంచుకోవాలని ఆలయ సిబ్బంది పక్కాగా ప్లాన్ వేసుకున్నారు. అయితే కథ అడ్డం తిరిగింది.పంపకాల్లో తేడా రావటంతో సీన్ రివర్సైంది.ఈలోపే నగల మూట మాయమైందనే విషయం బయటకు వచ్చింది. వేలూరు రంగయ్య దంపతులు ఆలయ పూజారి ఎదుటే హుండీలో నగల మూట వేశారు. అయితే లెక్కించేటప్పుడు నగలమూట కనిపించకపోవటంతో నగలు మాయమయ్యాయనే విషయం బయటకు వచ్చింది. దీనికి తోడు పంపకాల సమయంలో తేడా రావటంతో.. ఏం చేయాలో పాలుపోక సిబ్బంది బుధవారం రాత్రి నగల మూటను తీసుకువచ్చి తిరిగి హుండీలో వేశారు. గురువారం ఆలయ అధికారులు ఈ విషయాన్ని గుర్తించారు. ఆలయ హుండీలో వేసిన నగల మూటను చోరీ చేసేందుకు యత్నించడంపై భక్తులు మండిపడుతున్నారు.ఈ ఘటనపై ఏపీ దేవాదాయశాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.పెన్నహోబిలం లక్ష్మీ నరసింహస్వామి ఆలయం పెన్నా నది ఒడ్డున కొలువై ఉంది. ఈ ఆలయానికి ఎంతో చారిత్రక ప్రాముఖ్యత ఉంది. ఐదు అడుగుల మూడు అంగుళాల లక్ష్మీ నరసింహస్వామి పాదముద్రపై ఈ ఆలయాన్ని నిర్మించారు. ఏటా ఏప్రిల్ నెలలో ఇక్కడ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. ఈ ఆలయం వివాహ వేడుకలకు ప్రసిద్ధి చెందింది.

# దండు మారెమ్మ జాతరలో అశ్లీలం..

## బూతు...బూతు

తిరుపతి, మార్చి 24, (ఏదైనా పండుగలు, జాతరలు, తిరునాళ్లు సమయంలో పల్లెల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గతంలో సాంస్కృతిక కార్యక్రమాలు పేరుతో గ్రామాల్లో రికార్డింగ్ డాన్సలు నిర్వించేవారు. కొన్ని సార్లు డాన్స్ బేబీ డాన్స్తో అశ్లీల నృత్యాలు నిర్వహించేవాళు . రాను రాను వీటిపై నిషేదించారు. చాలా ఏళ్ల నుంచి నిషేదం ఉన్నప్పటికీ.. గత కొంత కాలంగా రికార్డింగ్ డాన్సులు, అశ్లీల నృత్యాలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది.ముఖ్యంగా ఈ మధ్య కాలంలో యువత చెడు వ్యసనాలకు బానిసవడంతో.. ఇలాంటి డాన్సులుపై నిషేదం విధించారు. అయినా సరే కొన్ని గ్రామాల్లో జాతరలు, పండుగల సమయంలో సాంస్కృతిక కార్యకాలాపాలు పేరిట అశ్లీల నృత్యాలు చేస్తూ వస్తున్నారు. ఇలాంటి కార్యాక్రమాలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పోలీసులు ఇలాంటి ప్రోగ్రామ్లను అడ్డుకున్నప్పటికీ.. మరికొన్ని చోట్ల చూసీచూడనట్లు వ్యవహరిస్తూ విమర్శలు పాలవుతున్నారు.ఇదిలా ఉంటే.. తాజాగా అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నిర్వహిస్తున్న దండు మారెమ్మ జాతర అభాసుపాలైంది. జాతరలో నిర్వహించకూడని డ్యాన్సలను హిజ్రాల చేత యాథేచ్ఛగా చేయించారు జాతర నిర్వహకులు. అశ్లీల నృత్యాలతో పాటుగా జుగుప్సాకరంగా ఎలాంటి బట్టలు లేకుండా శరీర భాగాలు కనిపించే విధంగా డ్యాన్స్ లు చేశారు కొంతమంది హిజ్రాలు.ఈ వ్యవహారమంతా స్థానిక ముదివేడు పోలీస్ స్టేషన్ పోలీసులు గమనిస్తున్నా ఆ డ్యాన్స్ లను అడ్డుకునే ప్రయత్నం ఏ మాత్రం చేయలేదు. ఆ సమయంలో అక్కడే డ్యూటీలు చేస్తున్న ఇద్దరు ఎస్ఐలు తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరించారని స్థానికులు తెలిపారు. ఆ నృత్యాలను ౹ాఎ గాని సంబంధిత అఎ గాని ఎందుకు ఆపలేదని ? ప్రజలు విమర్శిస్తున్నారు. అత్యంత జుగుప్సాకరంగా ఉన్న విజువల్స్ చూస్తే పోలీసులే అశ్లీల డ్యాన్స్ లను ప్రోత్సహించారని, వారి సహకారం ఉండటం వల్లే జాతర నిర్వహకులు ఈ తరహా డ్యాన్స్ లను నడిపిస్తున్నారని ప్రజలు పేర్కొన్నారు.దండు మారెమ్మ జాతర చిత్తూరు పడమటి మండలాల్లో ప్రేత్యేక గుర్తింపు పొందిన వేడుక. అయితే ఈ సారి ఆచారం పేరుతో అర్ధరాత్రి టైమ్లో అసభ్యకరమైన డాన్సలు చేయడం, వేడుకను విచ్చలవిడిగా మార్చేయడం అందరిని షాంకింగ్కు గురిచేసింది. సభ్య సమాజం తలదించుకునే విధంగా ట్రాక్టర్పై నగ్న దృశ్యాలతో డ్యాన్సులు చేయడం అత్యంత దారుణంగా ఉన్నాయి.ఈ వ్యవహారంపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ఈ తరహా డ్యాన్స్ లు జిల్లాలో ఏ జాతరలో కూడా మరలా రీపీట్ కాకుండా చూడాలంటున్నారు ప్రజలు. దండు మారెమ్మ జాతర నిర్వహకులపై, డ్యూటీలో ఉన్న ఎస్ఐ లపై జిల్లా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నకిరేకల్ పదో తరగతి పేపర్ లీక్

## విద్యా వ్యవస్థపై మాయని మచ్చ"

నల్గొండ

నల్గొండ జిల్లా నకిరేకల్లో పదో తరగతి పరీక్ష పత్రం లీక్ అంశం విద్యా వ్యవస్థపై మరోసారి చెరగని మచ్చగా నిలిచింది. ఈ ఘటనలో 12 మంది పై కేసులు నమోదు చేసారు. ఒక విద్యార్థిని రెండు సంవత్సరాల పాటు డిబార్ చేయబడింది.నల్గొండ జిల్లా నకిరేకల్ లో పరీక్షలు ప్రారంభమైన మొదటి రోజే పదవ తరగతి తెలుగు పేపర్ లేకేజి వ్యవహారం వెలుగులోకివచ్చింది.

"మార్చి 24, 2024 న నకిరేకల్లో పదో తరగతి తెలుగు పరీక్ష పేపర్ లీక్ కావడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగించింది. పరీక్ష ప్రారంభమైన కొన్ని నిమిషాలకే పేపర్ బయటకు రావడం విద్యా వ్యవస్థపై అనుమానాలు రేకెత్తించింది. ఈ ఘటన నకిరేకల్లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుండి లీక్ అయింది. దీనికి బాధ్యుడైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు అనుమతించకపోవడం, కట్టుదిట్టమైనా నిఘా వున్నా పేపర్ ఎలా లీక్ అయ్యింది అనే దానిపైన అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

అసలు ఈ లీకేజీ ఎలా జరిగింది? ఎక్కడి నుండి మొదలైంది? అసలు సూత్రధారులు ఎవరు? ఈ విషయాలన్నీ రాబట్టేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘటనపై పోలీసులు 12 మంది పై కేసులు నమోదు చేశారు. అందులో 6 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. అరెస్టైన వారిలో ప్రైవేట్ స్కూల్ టీచర్ గునుగుంట్ల శంకర్, జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడు బ్రహ్మదేవర రవిశంకర్, చిట్ల అశోక్, బండి శ్రీను, చిట్ల శివ, ఒక బాలుడు ఉన్నారు. మిగిలిన నిందితుల్లో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అలాగే ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు అధికారులు, సిబ్బందిపై విద్యాశాఖ చర్యలు చేపట్టింది. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ను పరీక్ష విధుల నుంచి తొలగించింది. ఒక ఇన్విజిలేటర్ సుధారాణి ని సస్పెండ్ చేసింది.

ఈ లీకేజీకి సంబంధించి నకిరేకల్ మండల విద్యాధికారి ఎం. నాగయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రశ్నాపత్రాన్ని బయటకు తెచ్చిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని నకిరేకల్ ఎంఈఓ ఎం. నాగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.

# మూలపేట వేణుగోపాల స్వామి గుడి అభివృద్ధి కి కృషి

నెల్లూరునెల్లూరు మూలపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థాన పాలకమండలి సమావేశానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హజరయ్యారు. వేద మంత్రోచ్ఛరణలు, మంగళకర మేళతాళాలతో మంత్రి కి ఆలయ మర్యాదలతో అర్చకస్వాములు, ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. వేణుగోపాల స్వామివారిని దర్శించుకుని మంత్రి పూజల్లో పాల్నారు. మంత్రి మాట్లాడుతూ పీఠాధిపతుల ఆశీస్సులు, సలహాలు,ఆలయ పాలకమండలి సభ్యులు, స్థానిక శాసనసభ్యులు, మంత్రి నారాయణ సూచనల మేరకు వేణుగోపాలస్వామి ఆలయ పూర్వ ప్రతిష్ట, పునర్నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు.

# సస్పెన్షన్ కాపీ రాలేదు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

హైదరాబాద్నన్ను సస్పెండ్ చేసినట్లుగా ఇంతవరకు కాపీ ఇవ్వలేదు. అధికారికంగా ఎందుకు ఇవ్వలేదని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం అయన మీడియాతో మాట్లడారు. అసెంబ్లి లోపలికి రావొద్దని ఆదేశాలు ఇచ్చారా? లేక అసెంబ్లీ ఆవరణ లోకి రావద్దని ఆదేశాలు ఇచ్చారా? లాభిలోకి కూడా రావొద్దని ఇచ్చారా? అనేది నాకు ఎలా తెలుస్తుందని అయన ప్రశ్నించారు. అందుకే నాకు అధికారిగా ఆర్డర్ కావాలని అడుగుతున్నానని అన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నిరసన

హైదరాబాద్ండు లక్షల రూపాయల రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, భారత రాష్ట్ర సమితి శాసనసభ సభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో పార్టీ ఎమ్మెల్యేలు నల్లబ్యాడ్జీలతో అసెంబ్లీ సమావేశాలకు హాజరై నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని అమలు చేయకుండా మాట తప్పిందని సభలో నినాదాలు చేశారు."రుణమాఫీ బూటకం, కాంగ్రెస్ నాటకం!" "రెండు లక్షల రుణమాఫీ అరకొర, కాంగ్రెస్ కొరకొర!" "రెండు లక్షల రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్ డౌన్ డౌన్!" అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్దపెట్టున నినదించారు.ఇచ్చిన మాట ప్రకారం రైతులకు న్యాయం చేయాలని, రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# పలు మండి హోటళ్లల్లో అధికారుల తనిఖీలు

హైదరాబాద్ హైదరాబాద్ లోని పలు మండి రెస్టారెంట్స్ లో జీహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు జరిపారు. బంజారాహిల్స్ లోని అరేబియన్ మండి 36, ఖైరతాబాద్ లోని మండి టౌన్, మండి కింగ్ రాయల్ రెస్టారెంట్లు ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదని అధికారులు తేల్చారు.

# రుషికొండ బీచ్‌కు 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపు

విశాఖపట్టణం, మార్చి 24,

రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరించారు. ఇటీవల విధించిన తాత్కాలిక ఉపసంహరణ ఆదేశాలను ఎత్తివేస్తున్నట్లు.. బ్లూ ఫ్లాగ్ ఇండియా అధికారులు ప్రకటించారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు బ్లూ ఫ్లాగ్‌ను జ్యూరీ సభ్యులు అందించారు. దీనిపై విశాఖ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..విశాఖపట్నంలోని రుషికొండ బీచ్‌కు 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపును ఇటీవల ఉపసంహరించారు. బీచ్ పరిసరాల్లో వ్యర్థాలు పేరుకుపోవడం, బట్టలు మార్చుకునే గదుల దగ్గర శుభ్రత లోపించడం, నడక దారి ధ్వంసం అవ్వడం, రుషికొండ బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, పార్కింగ్ సదుపాయాన్ని దుర్వినియోగం చేయడం, మౌలిక వసతులు కొరవడడం వంటి కారణాలతో ఉపసంహరించారు..బ్లూ ఫ్లాగ్ అనేది బీచ్‌లకు ఇచ్చే ఒక అంతర్జాతీయ పర్యావరణ గుర్తింపు. ఈ గుర్తింపు పొందిన బీచ్‌లు పర్యాటకులను ఆకర్షిస్తాయి. రుషికొండ బీచ్‌కు 2020లో బ్లూ ఫ్లాగ్ గుర్తింపు లభించింది.బ్లూ ఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లా యంత్రాంగం బ్లూ ఫ్లాగ్ కమిటీకి లేఖ రాసి పరిశీలనకు రావాలని, గుర్తింపును పునరుద్ధరించాలని కోరింది. బ్లూ ఫ్లాగ్ బృందం రుషికొండ బీచ్‌ని పరిశీలించింది. రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరిస్తున్నట్టు.. బ్లూఫ్లాగ్ ఇండియా నేషనల్ ఆపరేటర్ డాక్టర్ శ్రీజిత్ కురూప్ వెల్లడించారు.రుషికొండ బీచ్ విశాఖపట్నం నగరంలోని ఒక అందమైన బీచ్. దీనిని "తూర్పు తీరపు రత్నం" అని కూడా పిలుస్తారు. ఈ బీచ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ బీచ్ బంగారు ఇసుక, స్పష్టమైన నీలిరంగు నీటితో చాలా అందంగా ఉంటుంది. చుట్టూ కొండలు, పచ్చని ప్రకృతి దృశ్యాలు పర్యాటకులను ఆకర్షిస్తాయి.రుషికొండ బీచ్‌లో స్కూబా డైవింగ్, సర్ఫింగ్, వాటర్ స్కీయింగ్, కయాకింగ్ వంటి అనేక నీటి క్రీడలు అందుబాటులో ఉన్నాయి. ఇతర బీచ్‌లతో పోలిస్తే, రుషికొండ బీచ్ ప్రశాంతంగా ఉంటుంది. ఇది విశ్రాంతి తీసుకోవడానికి, ప్రకృతిని ఆస్వాదించడానికి అనువైన ప్రదేశంరుషికొండ బీచ్ ప్రతి సంవత్సరం వేలాది మంది పర్యాటకులను ఆకర్షిస్తుంది. రుషికొండ బీచ్‌కు 2020 సంవత్సరంలో బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ లభించింది. ఆ తర్వాత పర్యాటకుల తాకిడి మరింత పెరిగింది. దీని అభివృద్ధికి గత, ప్రస్తుత ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయి..బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన బీచ్‌లు పర్యావరణపరంగా స్థిరమైనవిగా పరిగణించబడతాయి. తద్వారా పర్యావరణ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాయి. బ్లూ ఫ్లాగ్ అనేది అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అవార్డు. ఇది బీచ్‌ల ప్రతిష్టను పెంచుతుంది.

# శ్యామల ఔట్...?

విజయవాడ, మార్చి 24,



బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామలపై కేసు నమోదైంది. సినీ సెలబ్రిటీలతో పాటు శ్యామల పేరు కూడా నిందితుల జాబితాలో చేరింది.. కాసులకు కక్కుర్తిపడి బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన శ్యామల ఇప్పుడు అరెస్ట్ భయంతో కోర్టులని ఆశ్రయిస్తున్నారు.. శ్యామల బుక్ అవ్వడంతో ఆమెను అధికార ప్రతినిధిగా నియమించుకున్న వైసీపీ ఇరుకున పడింది.. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌కు సంబంధించిన కేసులో వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామలపై కేసు నమోదవ్వడంతో రాజకీయ దుమారం రేగుతోంది. అధికార కూటమి పార్టీలు అటు శ్యామలను, ఇటు వైసీపీని ఒక రేంజ్లో టార్గెట్ చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అధికార ప్రతినిధిగా శ్యామలను నియమించారు. అధికార ప్రతినిధిగా ప్రభుత్వ విధానాలపై ప్రెస్ మీట్‌లు పెడుతున్న శ్యామల విలువలు, ప్రజాసమస్యల గురించి గొప్పగొప్ప స్పీచ్‌లు ఇస్తుంటారు. ఇప్పుడామే జనాన్ని అడ్డంగా దోచుకునే దందాకు ప్రమోటర్‌గా కేసులో ఇరుక్కోవడం తీవ్ర విమర్శల పాలవుతోంది.. అటు కూటమి పార్టీలతో పాటు ఆమె వ్యవహారం వైసీపీలో చర్చనీయాంశంగా మారింది.ఏపీ రాజకీయాల్లో శ్యామల ఎపిసోడ్ హాట్ టాపిక్‌గా మారింది.. తెలంగాణ పోలీసులు శ్యామలతో పాటు పలువురు బుల్లితెర నటులు, యూట్యూబర్లపై హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దీంతో శ్యామల అంశం రాజకీయంగా వైసీపీని ఇరుకున పడేసింది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తూ అమాయకుల జీవితాలతో ఆడుకుంటూ.. కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సోషల్ మీడియాలో విరుచుకుపడుతున్నాయి.వైసీపీ అధికార ప్రతినిధిగా శుద్దపూస కబుర్లు చెప్పిన శ్యామల చేస్తుంది ఏంటని టీడీపీ,జనసేన, బీజేపీ అభిమానులు ఆమెతో పాటు వైసీపీని కూడా ఒక రేంజ్లో ట్రోల్ చేస్తున్నారు.. శ్యామల ఇష్యూ చర్చల్లో నలుగుతూ తీవ్ర దుమారం రేపుతుండటంతో .. దానిపై వైసీపీ సమాధానం చేప్పుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. అయితే వైసీపీ నాయకులు ఎవరూ దానిపై నోరు మెదపడం లేదు.బెట్టింగ్ క్వీన్ అంటూ మీమ్స్, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైసీపీ అంటే విలాసవంతమైన బెట్టింగ్ పార్టీ అని కొందరు ట్వీట్లు చేస్తూ ఫ్యాన్ పార్టీ ఇమేజ్‌ను మరింత డ్యామేజ్ చేస్తున్నారు. టీడీపీతో పాటు జనసైనికులు శ్యామలపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. పవన్ కళ్యాణ్‌ను ఓడిస్తామని ఎగిరెగిరిపడ్డ శ్యామల ఇప్పుడు బెట్టింగ్ కేసులో బుక్కై ఓడిపోయిందని జనసేన శ్రేణులు ట్రోల్స్ చేస్తున్నారు.బీజేపీ సోషల్ మీడియా వర్గాలు కూడా ఆ మాజీ యాంకర్‌ని ఆడుకునే పనిలో పడ్డాయి. బెట్టింగ్ యాప్‌లతో పేదల డబ్బు దోచుకుని కోట్లు కూడబెట్టడం వైసీపీ నేతలకు అలవాటేనని బీజేపీ అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారట. శ్యామల వ్యవహారంపై అధికార పక్షం నుంచి విమర్శలు దాడి పెరగడంతో వైసీపీ పూర్తిగా డిఫెన్స్‌లో పడ్డట్లైంది. అధికార ప్రతినిధిగా ఉన్న శ్యామల బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసుల్లో ఇరుక్కోవడంతో వైసీపీలో కూడా పెద్ద చర్చే జరుగుతోందంట.శ్యామల ప్రభావం పార్టీ ఇమేజ్‌ను మరింత దెబ్బతీసే అవకాశం ఉందని వైసీపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారట. ఎన్నికల ముందు పార్టీలోకి వచ్చిన శ్యామలను అధికార ప్రతినిధిగా నియమించడాన్ని కొందరు నేతలు తప్పుపుడుతున్నారంట. ఎలాంటి రాజకీయ అనుభవం లేకుండా, పార్టీకి ఎలాంటి సేవ చేయకుండా.. బుల్లితెర మీద నుంచి డైరెక్ట్‌గా పార్టీలోకి వచ్చిన శ్యామలకు అంత ప్రయారిటీ ఇచ్చి.. సెల్ఫ్‌గోల్ చేసుకున్నామని వైసీపీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయంట.పార్టీ అధ్యక్షుడు జగన్‌కి తెలిసే శ్యామలను అధికార ప్రతినిధిగా ప్రకటించారా.. లేదా కోటరీ హస్తం ఉందా అనే సందేహాలను కొందరు నాయకులు వ్యక్తం చేస్తున్నారట. శ్యామలను అధికార ప్రతినిధిగా నియమించడం వెనక పార్టీలోని కోటరీ హస్తం ఉందనే అంశాన్ని తెరపైకి తీసుకువస్తున్నారట. కూటమి పార్టీలన్నీ శ్యామల విషయంలో వైసీపీని టార్గెట్ చేస్తుండటంతో ఆ పార్టీలోనే శ్యామలపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.బెట్టింగ్ కేసులో పార్టీ అధికార ప్రతినిధి ఇరుక్కోవడం పొలిటికల్‌గా పెద్ద డ్యామేజే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీనిపై ఎలా స్పందించాలో తెలియక పార్టీ అధినాయకత్వం తర్జనభర్జనలు పడుతందంట. శ్యామల ఎపిసోడ్‌పై అధినేత జగన్మోహన్ రెడ్డి ఇంకా అధికారికంగా స్పందించలేదు. అయితే, పార్టీలో జరుగుతున్న అంతర్గత చర్చల్లో శ్యామల అంశంపై ఎలా స్పందించాలనే చర్చ నడుస్తోందట. ఈ కేసుకు పార్టీకి ఏం సంబంధమనే చర్చను కొందరు నాయకులు తీసుకువస్తున్నారట. బెట్టింగ్ యాప్ ప్రయోషన్ అంతా శ్యామల వ్యక్తిగత అంశంగా చూడాలని అంటున్నారట.తాము సమాజ హితాన్ని కాంక్షిస్తూ, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇస్తున్నట్టుగా కనిపించడానికి వైసీపీ శ్యామలపై వేటు వేసే అవకాశం ఉన్నదని పలువురు అంచనా వేస్తున్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోటర్స్ వ్యవహారం బయటపడగానే.. వైసీపీ మీడియా ఒక స్పెషల్ ప్రోగ్రాం చేసింది. సమాజం పట్ల మీకు బాధ్యత లేదా అని వారిని నిలదీస్తూ.. నిందిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కేసుల్లో ఇరుక్కున్న అనేకమంది ఫోటోలతో ప్రోమోను కూడా రిలీజ్ చేసింది. అయితే అందులో వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల, ప్రకాష్ రాజ్ ల ఫొటోలు మాత్రం కనిపించలేదు.స్టార్స్ కాదు సెలబ్రెటీల ముసుగులో ఉన్న చీడ పురుగులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ కాదు.. యాంటీ సోషల్ ఎలిమెంట్స్, బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న చీటర్స్, తమను ఆరాధించే అభిమానుల కుటుంబాలను రోడ్డున పడేస్తోన్న దుర్మార్గులు.. అంటూ సమాజ హితాన్ని కాంక్షిస్తూ బోల్డు వ్యాఖ్యలు చేసింది. మరి బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న వారిపై ఆ స్థాయిలో ధ్వజమెత్తిన వైసీపీ మీడియా ఇదే కేసుల్లో నిందితురాలిగా ఉన్న తమ పార్టీ నాయకురాలు శ్యామలపై ఏం చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# రైతు ఆర్థిక పరిపుష్టి సాధించాలనే నాడు ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేశాం

నర్సంపేట

నర్సంపేట నియోజకవర్గంలో అత్యదిక ఎఫ్ పి ఓ లు ఏర్పాటు చేసి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన రైతులకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపాడు.మా పాలనలో ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేస్తున్నప్పుడు చాలా మంది వ్యంగంగా మాట్లాడారని, రైతులు ఐక్యత చాటి సంఘాలను నిలబెట్టి,రాష్ట్రంలోనే అత్యదికంగా ఎఫ్ పి ఓ లను సాధించుకున్న ఘనత నర్సంపేట నియోజకవర్గానికి దక్కిందని పెద్ది ఆనందం వ్యక్తం చేశాడు.కేంద్రం ప్రత్యేక ఎఫ్ పి ఓ మేళ నిర్వహించాలనే అవకాశం ఇచ్చినప్పుడు 30 శాతం ఎఫ్ పి ఓ ప్రస్థుత వరంగల్ జిల్లాలోనే ఉండటం విశేషమన్నాడు. నర్సంపేట నియోజకవర్గంలో 90 ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నాడు.ఈ మద్య ప్రభుత్వం వాటిని నిర్వీర్య పరచడం వల్ల ,ప్రభుత్వం సహకారం లేకపోవటంతో కొన్ని సంఘాలు స్థిరత్వం పొందలేకపోయాయని,ఐనప్పటికి వరంగల్ జిల్లాలో 57 ఎఫ్ పి ఓ లలో 18500 మంది రైతులు ఐక్యత కలిగి క్రియాశిలకంగా పనిచేస్తున్నారన్నాడు. రైతులు ఆర్థిక పరిపుష్టి కలగాలంటే తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి వ్యవసాయ యంత్రికరణ వల్ల వచ్చిందన్నాడు.సన్న ,చిన్నకారు రైతులే తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ ఉన్నారని,దానివల్ల 20 గుంటల నుండి 2 ఎకరాల లోపు రైతులే ఎక్కువ,వీటి కోసం యంత్రాలు తీసుకురావటానికి ఖర్చు పెరుగుతుందన్నాడు.ఇందుకు సంబందించి ఖర్చును తగ్గించటం కోసమే ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేయడం,సకాలంలో దిగుబడిని సాదించడం ప్రదాన ఉద్దేశ్యమని,అంతే కాకుండా శిక్షణ,శాస్త్రవెత్తల ద్వారా సూచనలు తీసుకోవటం,మెలకువలు నేర్చుకోవడం,పంటలకు వచ్చే తెగుల్లపై శాస్త్ర వెత్తల సహకారం తీసుకోవడానికి వెసలుబాటు ఉంటుందన్నాడు.ఎలాంటి గ్యారెంటీ లేకుండా నా బార్డ్ లాంటి బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకోవటానికి అవకాశం ఉంటుందని తెలిపాడు.పండించిన పంటను మార్కెటింగ్ చేసుకోవటం కోసం కూడా ఎఫ్ పి ఓ లు తోడ్పాటునందిస్తాయని,తక్కువ దరకు పంటను అమ్ముకోకుండా,పంట ఉత్పత్తిని రెండు రెట్ల ఆదాయం పొందేందుకు నిల్వ సామర్థ్యాన్ని ఎఫ్ పి ఓ ల ద్వారా ఏర్పాటు చేసుకునేందుకు ఆస్కారం ఏర్పడుతుందని వివరించాడు.రైతులు మరింత సంఘటితమై ఎఫ్ పి ఓ లు వాల్యూ ఆడెడ్ సర్వీసుల కోసం రుణాలు పొంది,రైతులే వ్యవసాయ అవసరాకు సంబందించిన వాటిచి ఉత్పత్తి చేసే అగ్రీ ఇండస్ట్రీలు నెలకొల్పుకోవటం ద్వారా ఉత్పత్తి చేసిన వాటిని ఎగుమతులు చేసుకుని ఆర్థికంగా పరిపుష్టి సాదించేశ్రీఅవకాశం ఉంటుందన్నాడు.ఈ దేశంలో ఎఫ్ పి ఓ లు ఎలాంటి షరతులు లేకుండా తమ ఉత్పత్తులను అమ్ముకునేలా,ట్రాన్స్ ఫోర్ట్ చేసుకునే చట్టాలు ఉన్నాయని,ఎలాంటి టాక్స్ కట్టాల్సిన అవసరం లేకుండా దేశంలో ఎక్కడైనా అమ్ముకునే వెసలుబాటు కలుగుతుందన్నాడు.విత్తనాల తయారి,సేంద్రీయ ఎరువుల తయారితో పాటు ఇతర ఉత్పత్తులు చేసే విదంగా నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అవకాశం కల్పించామన్నాడు.పర్టిలైజర్స్,ఫెస్టిసైడ్,విత్తనాల తయారి,దాన్యం కొనుగోలు కేంద్రాలు సైతం ఎఫ్ పి ఓ లకు ఇవ్వటం జరిగిందని,వాళ్ళ పండించిన పంటను వాళ్ళె కొనుగోలు చేసే అంశం కీలకమైనదని, రైతు బలంగా ఉంటేనే ఈ దేశం,రాష్ట్రం బలంగా ఉంటుందని.ఎఫ్ పి ఓ లు ఏర్పాటు చేసినపుడు రాబోయే తరాలకు ఉపయోగపడాలనే ముందుచూపుతో మిర్చి ఎక్కవ పండించే రైతులవి ఎక్కువ ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేయటం జరిగిందన్నాడు.మొక్కజొన్న,దాన్యం,కూరగాయలు,పండ్లు పండించే రైతులకు టజూనీ లను ఏర్పాటు చేయటం జరిగిందని,కేసీఆర్ హయాంలో నర్సంపేటలో ఏర్పాటు చేసిన ఎఫ్ పి ఓ లో దేశానికే ఆదర్శంగా నిలిచాయని,మహరాష్ట్ర,కర్నాటక,చత్తిస్ ఘడ్ లాంటి రాష్ట్రాల రైతు సంఘాల నాయకులు,వ్యవసాయ శాస్త్రవెత్తలు ఎఫ్ పి ఓ ల విషయంలో నర్సంపేటను సందర్శించాలని అనుకుంటున్నారని, ఎన్నికల నేపద్యంలో సాద్యపడలేదని.దేశ దృష్టిని ఆకర్శించే విదంగా నర్సంపేట ఎఫ్ పి ఓ లు నిలిచాయని,అందరూ ఈ ఎఫ్ పి ఓ లను అద్యయనం చేయాలని సూచించాడు.

# తెలంగాణలో ఎన్డీయే... ఎంట్రీ...

హైదరాబాద్, మార్చి 24,

పాత నినాదాన్ని తెరపైకి తీసుకొస్తున్నారా? మళ్లీ చంద్రబాబు పేరు ప్రస్తావించడం దేనికి సంకేతం? తెలంగాణలో ఎన్డీఏ కూటమి బలపడుతుందని ఆయన భావిస్తున్నారా? ఏపీలో చంద్రబాబు గెలుపునకు కూటమి కారణమని ఆయన ఎందుకు అన్నారు? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఏదైనా వ్యూహం లేకుండా కెసిఆర్ అలా మాట్లాడరు. పైగా తెలంగాణలో చంద్రబాబు రాజకీయం చేయడం లేదు. అటువంటి చంద్రబాబు ప్రస్తావన కెసిఆర్ తీసుకొచ్చారంటే తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం మాత్రం ఉంది. తాను ఒంటరిగా అధికారంలోకి వస్తానని చెప్పారు. అదే సమయంలో చంద్రబాబు కూటమి కట్టడం ద్వారా అధికారంలోకి వచ్చారని చెప్పారు. దీని వెనకే అసలు అనుమానం కలుగుతోంది.కెసిఆర్ పదేపదే చంద్రబాబు ప్రస్తావన ఎందుకు తీసుకొస్తున్నారు అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్న. తెలంగాణలో చంద్రబాబు రాజకీయాలు చేయడం లేదు. కనీసం తన పార్టీ అధ్యక్షుడిని కూడా నియమించలేదు. మరి ఎందుకు కేసీఆర్ చంద్రబాబు జపం చేస్తున్నారు? ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న కూడా ఇదే. అయితే కెసిఆర్ లో ఒక భయం కనిపిస్తోంది. తెలంగాణలోనూ ఎన్డీఏ యాక్టివ్ అవుతుందన్న ఆందోళన ఆయనలో ఉంది. ఏపీలో కూటమి ప్రస్తావన తీసుకొచ్చారు అంటే.. రేపు తెలంగాణలో అదే కూటమి వస్తే తన పరిస్థితి ఏంటనేది ఆయన ఆందోళనగా తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో ఎన్డీఏ కూటమి ఏర్పడుతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే ఈ కూటమిలోకి కెసిఆర్ ఎంట్రీ ఉండదు. దానికి కారణం చంద్రబాబు. అందుకే ఆయన ఒక గట్టు కట్టుకుంటున్నారు. ముందుగానే కారణాలను అన్వేషిస్తున్నారు.

కెసిఆర్ ది ఉద్యమ పార్టీ. తెలంగాణఉద్యమం ఆ పార్టీకి రక్షణ కవచంలా పనిచేసింది. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల మద్దతు ఆ పార్టీకి ఉండేది. అయితే స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత.. కెసిఆర్ పాలన చూసిన తర్వాత తెలంగాణ ఓటర్ల ప్రాధాన్యతలు మారిపోయాయి. ఫలితంగా బిఆర్ఎస్ ఓటు బ్యాంకు తగ్గిపోతూ వచ్చింది. చివరకు పార్లమెంట్ ఎన్నికల నాటికి అది డిపాజిట్లు కోల్పోయే పరిస్థితికి చేరింది. బలంగా ఉన్నారనుకున్న ఉత్తర తెలంగాణలో దారుణ పరిస్థితి ఎదురయింది. బలంగా లేని దక్షిణ తెలంగాణలో పరిస్థితి మరింత దిగజారుతోంది. ఇలాంటి సమయంలో ఎన్డీఏ కూటమి ఏర్పడితే మాత్రం ఆ రెండు ప్రాంతాల్లో పట్టు సాధించడం ఖాయం. కెసిఆర్ లో కూడా అదే భయం కనిపిస్తోంది. దానిని గుర్తించి కెసిఆర్ చంద్రబాబు పేరు పదేపదే ప్రస్తావిస్తున్నట్లు తెలుస్తోంది.

తాను ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వస్తానని కేసీఆర్ ప్రకటించారు. అదే సమయంలో చంద్రబాబు ప్రస్తావన తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీని అలెర్ట్ చేశారు. ఏపీలో ఎన్డీఏ కూటమి సక్సెస్ అయింది. తెలంగాణలోకి ఎంట్రీ ఇస్తే కాంగ్రెస్ పార్టీతో జత కలిసేందుకు చంద్రబాబు హింట్ ఇచ్చినట్లు అయింది. ఇప్పటికే చెన్నై వేదికగా డీ లిమిటేషన్ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీతో పాలుపంచుకున్నారు కేటీఆర్. తద్వారా వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీని ఒక ఆప్షన్ గా ఎంచుకున్నారు. సో ఆడవారి మాటలకు అర్థాలు వేరులే అన్నట్టు.. కెసిఆర్ చంద్రబాబుపై కామెంట్స్ కూడా అలానే ఉన్నాయి.

====================

# బోయిన్ పల్లిలో చోరీ

హైదరాబాద్

నెల క్రితం తన తల్లి మృతి చెందడంతో స్వగ్రామానికి కార్యక్రమాల నిమిత్తం వెళ్లిన అంజిరెడ్డి అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగిన ఘటన బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బోయిన్ పల్లి లోని సంచారపురి కాలనీలో నివాసం ఉంటున్న అంజిరెడ్డి ఇంట్లో తాళాలు పగలగొట్టిన దుండగుడు బీరువాలో ఉన్న 24 తులాల బంగారంతోపాటు, ఒక కిలో వెండి ఆభరణాలు, 12 నగదు అపహరించుకొని పరారయ్యాడు. ఈనెల 17వ తేదీన మెదక్ లోని చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామానికి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లినట్లు ఇంటి యజమాని అంజిరెడ్డి తెలిపారు. ఈరోజు ఉదయం ఇంట్లో అద్దెకు ఉంటున్న వారు ఇంటి తాళాలు పగలగొట్టి ఉ ండడాన్ని గమనించి తనకు సమాచారం అందించారని తెలిపారు. ఇంటికి వచ్చి చూసేసరికి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న విలువైన బంగారు ఆభరణాలతో పాటు నగదు అపహరణకు గురైందని గుర్తించి పోలీసులకు అంజిరెడ్డి సమాచారం అందించారు. అంజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బోయిన్పల్లి పోలీసులు చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. సీసీ కెమెరాల ఆధారంగా బోయిన్పల్లి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గుర్తుతెలియని దుండగుడు అర్ధరాత్రి వేళ ఇంట్లోకి ప్రవేశించినట్లు సిసి కెమెరాల దృశ్యాలు నమోదు అయ్యాయి. వెంటనే నిందితుడు నీ అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని అంజిరెడ్డి పోలీసులను కోరారు.

# పోలీసుల ముందు యాంకర్ శ్యామల

హైదరాబాద్

హైదరాబాద్ బెట్టింగ్ యాప్స్ కేసులో నటి, యాంకర్ శ్యామల పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. అనంతరం ఆమె వీడియోతో మాట్లాడుతూ.. పోలీసుల దర్యాప్తు కొనసాగుతోందని... విషయం కోర్టులో ఉందని, ఈ సమయంలో దీనిపై మాట్లాడం సరికాదని అన్నారు. పోలీసుల విచారణకు సహకరిస్తామని, చట్టం, న్యాయవ్యవస్థపై నమ్మకముందని అన్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేయడం తప్పేనని.. దీనివల్ల నష్టపోయిన కుటుంబాల లోటు తీర్చలేమని.. ఇక ముందు ఇలాంటివి జరగకుండా చూసుకుంటామని శ్యామల స్పష్టం చేశారు.బెట్టింగ్ యాప్స్ కేసులో యాంకర్ శ్యామల తన న్యాయవాదితో కలిసి పోలీసుల విచారణకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఆమె స్టేట్ మెంట్‌ను పోలీసులు రికార్డు చేశారు. సుమారు గంటన్నర పాటు ఆమెను పోలీసులు విచారించారు. ఓ సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# బాలకృష్ణ ను అరెస్టు చేయాలి

విశాఖపట్నం

సినీ నటులు విజయ్ దేవరకొండ, నందమూరి బాలకృష్ణ, మంచు లక్ష్మిపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఫైర్ అయ్యారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేయడంపై మండిపడ్డారు. మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదైన 25 మంది సినీ ప్రముఖులు, యూట్యూబర్లను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ నేతలు, పోలీసులు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే అందరినీ సుప్రీంకోర్టుకు లాగుతానంటూ హెచ్చరించారు కేఏ పాల్. నటుడు ప్రకాష్ రాజ్ లాగా అందరూ తప్పు ఒప్పుకుంటూ వీడియోలు రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల వల్ల 980 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని కేఏ పాల్ ఆగ్రహించారు.

# బిఆర్ఎస్ విష ప్రచారాన్ని తిప్పికొట్టాలి

## - మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, మార్చి 24,


బిఆర్ఎస్ చేసే విష ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు కొట్టాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు. ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరి పేరు గ్రామాల్లో ప్రదర్శించడం జరుగుతుందని అందుకు సంబంధించిన ఆదేశాలు అధికారులకు ఇచ్చామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా మంథనిలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గల్లా ఎగేరెస్కొని తిరగాలని సూచించారు. దేశంలో ఎవరు చేయలేని కులం గణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం బడుగు బలహీనవర్గాలకు న్యాయం చేయడమేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారని పథకాల ద్వారా లబ్ధి పొందుతూ కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేసే వారి పేర్లను బయటపెడతామని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని పక్కనపెట్టి కేంద్ర ప్రభుత్వం మనకున్న ప్రాథమిక హక్కులను కాలరాస్తుందని ఎలాంటి సిద్ధాంతం లేకుండా బిజెపి ముందుకు పోతుందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో జై భీమ్, జై సమ్విధాన్, జై బాపు అనే కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రతి గడపగడపకు పోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేసే బాధ్యత కార్యకర్తలు నాయకులపైనే ఉ ందని, ఆ విధంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు.

# డీలిమిటేషన్ తో దక్షిణాదికి అన్యాయమే జరగదని ప్రధానితో ప్రకటించే దమ్ముందా సంజయ్ :వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్, మార్చి 24(భారత శక్తి):కేంద్ర మంత్రి బండి సంజయ్ దమ్ముంటే దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని ప్రధాని నరేంద్ర మోడీతో ప్రకటన చేయించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. అసలు బండి సంజయ్ కి డీలిమిటేషన్ ప్రక్రియపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజల్లో చులకన అవుతున్నారని పేర్కొన్నారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ దేశంలో పార్లమెంటు నియోజకవర్గాల డీలిమిటేషన్ చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై చర్చించేందుకు చెన్నైలో ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాన్ని దోపిడి దొంగలు ముఠా సమావేశంగా బండి సంజయ్ అభివర్ణించడాన్ని తప్పుపట్టారు. బాధ్యతయుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ కి కనీసం డీలిమిటేషన్ ప్రక్రియ పై తెలిసి తెలియక మాట్లాడం సరికాదన్నారు. మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ దొంగల ముఠాతో బిజెపి లోపాయికారి ఒప్పందం చేసుకుందో ప్రజలందరికీ అర్థమైందని ఆరోపించారు. అందుకోసమే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేదని, కేసుల భయంతోనే బిజెపికి లొంగిపోయిందని ధ్వజమెత్తారు. కెసిఆర్ ప్రధాని మోడీకి భయపడే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరెండర్ అయ్యారని ఘాటుగా విమర్శించారు. డీలిమిటేషన్ విధానంతో దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్ దెబ్బతింటుందని, ఆ సోయి తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి లేకపోవడం దారుణమని పేర్కొన్నారు. దేశ జిడిపికి, లిమిటేషన్ కు మధ్య అవినాభావ సంబంధం ఉంటుందని, ఆ జ్ఞానం కేంద్రమంత్రి బండి సంజయ్ కి లేకపోవడం విస్మయం కలుగుతుందన్నారు. డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్ దెబ్బతింటుందని, పార్లమెంట్లో ప్రాతినిధ్యం తో పాటు అన్ని రంగాల్లోనూ అన్యాయం జరుగుతుందని తెలిపారు. నిధుల కేటాయింపుల్లోనూ నష్టం జరుగుతుందన్నారు. జనాభా ప్రాతిపదికన చేపట్టే డీలిమిటేషన్ విధానంతో అధికారం కేంద్రీకృతమై నియంతృత్వం పెరిగిపోతుందని, కేవలం నాలుగైదు రాష్ట్రాలే దేశ భవిష్యత్ ను శాసించే దుస్థితి ఏర్పడుతుందన్నారు.రాష్ట్రాలు సాధించిన అభివృద్ధికి తగ్గట్టు అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం ఉండేలా పార్లమెంట్ స్థానాల విభజన చేయాలని ఆయన పేర్కొన్నారు.50 ఏండ్లపాటు జనాభా ఆధారంగా సీట్ల పెంపును నిలిపేశారని,. ఈ 50 ఏండ్లలో దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణలో అద్భుతమైన విజయాన్ని సాధించాయని పేర్కొన్నారు. ఇప్పుడు ఇదే అదునుగా భావించి జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేయడం ఘోరమైన అన్యాయమన్నారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ జీడీపీలో 36 శాతం వాటా ఇస్తున్నాయనీ , అయితే జనాభా మాత్రం 19 శాతమేనని,. ఈ నేపథ్యంలోనే జనాభా ఆధారంగా కాకుండా జిడిపి ఆధారంగా దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రాతినిధ్యం ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. దాంతో పాటు ఆర్థిక, పరిపాలనాభివృద్ధి వంటి అంశాలను కేంద్రం పరిగణనలోకి తీసుకోవాలనీ, ఆర్థిక వృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. కులాల వారీగా దేశంలో జనగణన జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు 100 సీట్లను కోల్పోతాయని తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన సర్వజనామోదంగా, న్యాయ సమ్మతంగా ఉండాలని డిమాండ్ చేశారు. 543 సీట్లు ఉన్న లోక్ సభలో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా 24శాతం (సీట్ల సంఖ్య 130) అని, పునర్విభజన తర్వాత ఏర్పడే కొత్త లోక్సభ సీట్లలో దక్షిణాదికి 33 శాతం వాటా సీట్లు ఇవ్వాలని, ఇదే దక్షిణాది రాష్ట్రాల డిమాండ్ అని ఇటీవల చెన్నైలో జరిగిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ స్పష్టం చేశారని రాజేందర్ రావు పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ 50 శాతం ఎంపీ సీట్లను పెంచాలనుకుంటే.. అలా పెరిగే 272 సీట్లతో మొత్తం లోక్ సభ సీట్ల సంఖ్య 815 అవుతుందని , ఇందులో దక్షిణాది రాష్ట్రాలకు 33 శాతం అంటే.. 272 సీట్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం కోరారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించిన అంశాలు ప్రయోజనకరంగా ఉన్నాయని చెప్పారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేపడితే సహించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు.

# టీబీ వ్యాధి గురైనవారి తుంపర్లను పీల్చుతే సోకుతుంది: డాక్టర్ వెంకటరమణ



కరీంనగర్, మార్చి 24(భారత శక్తి):జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం హాల్లో వరల్డ్ టీబీ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన రి ఓరియంటేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ టీబీ వ్యాధి వ్యాప్తికి కారణమయ్యే మైక్రో బ్యాక్టీరియం టుబర్క్యులోసిస్ క్రిములు కలిగి ఉన్న వ్యక్తి తో క్లోజ్ గా ఉన్న వారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వచ్చేటువంటి తుంపర్లను పీల్చడం వల్ల ఆరోగ్యవంతులకు ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉందన్నారు. కాబట్టి వ్యాధి సోకకుండా టీబీ పేషెంట్లు దగ్గినప్పుడు తుమ్మినప్పుడు తుంపర్లు ఇతరులకి సోకకుండా కవర్ చేసుకోవాలని సూచించారు. ఎవరు దగ్గినా తమ్మిన మనము ఆ తుంపర్లను పీల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైతే పోషకాహారం లోపం కలిగి ఉన్న హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఉన్నటువంటి వారు ఎక్కువగా ఈ జబ్బుకు గురయ్యే అవకాశాలున్నాయి. అదేవిధంగా ఎక్కడైతే గుంపులు గుంపులుగా అపరిశుభ్రమైన వాతావరణంలో ఉండే వారికి కూడా ఈ క్షయ వ్యాధి తొందరగా సోకే అవకాశం ఉంటుందని ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దగ్గు, దగ్గినప్పుడు కళ్లే లో రక్తం పడటం, జ్వరము, బరువు తగ్గడము, తొందరగా అలసిపోవడం, ఛాతిలో నొప్పి లక్షణాలు ఉన్నటువంటి వారు తప్పకుండా టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని టీబీ నిర్ధారణ అయితే 6 నుంచి 12 నెలల వరకు డాట్స్ ద్వారా పూర్తి చికిత్స ఉచితంగా అందించబడుతుందని మరియు వారికి మందులు వాడుతున్న కాలంలో నెలకు ?1000 చొప్పున పోషకాహారం కొరకు నగదు వారి బ్యాంక్ అకౌంట్ కి జమ చేయడం జరుగుతుంది. ఈ టీబీ వ్యాధి రాకుండా పిల్లలకి పుట్టిన వెంటనే బీసీజీ వ్యాక్సినేషన్ సార్వత్రిక వ్యాధినిరోధక టీకా కార్యక్రమంలో ఇస్తున్నాం. ఈ బీసీజీ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల టీబీ వ్యాధి రాకుండా ఉంటుంది. టీబీ వ్యాధి లక్షణాలు ఉన్నవారికి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ,జిల్లా ఆస్పత్రిలోనూ ఉచితంగా పరీక్షలు చేస్తున్నాం. వ్యాధి లక్షణాలున్నవారు తొందరగా పరీక్షించుకొని టీబీ నిర్ధారణ అయితే మందులు డాట్స్ ద్వారా క్రమ పద్ధతిలో వాడినట్లయితే పూర్తిగా తగ్గించుకోవచ్చు, నక్రమంగా వాడకపోయినట్లు అయితే ఇది మొండి క్షయ వ్యాధిగా మారే అవకాశం ఉంటుంది. కాబట్టి టీబీ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వము ఉ చితంగా అందిస్తున్న ఒకటి నుంచి రెండు లక్షల రూపాయల విలువగల మందులను నక్రమంగా వాడుకొని టీబీ పూర్తిగా తగ్గించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా టీబీ వ్యాధి నివారణ కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన వైద్యాధికారులకి, టీబీ నోడల్ పర్సన్స్ కు, ఆశ నోడల్ పర్సన్స్ కు, ఇతర వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ టీం అధికారులు హేపోజిబా, ఉష, సంపత్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాజిద్, డాక్టర్ విప్లవ శ్రీ, డాక్టర్ సన జ వేరియా ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, టీబీ కోఆర్డినేటర్లు,టీబీ నోడల్ పర్సన్స్, ఆశ ఫెసిలిటేటర్స్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రిషికొండకు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు

విశాఖపట్నంవిశాఖ రుషికొండ బీచ్‌లో మంత్రి కందుల దుర్గేశ్ బ్లూఫ్లాగ్ ఎగురవేశారు. కొన్ని రోజుల క్రితం తాత్కాలికంగా బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను డెన్మార్క్ సంస్థ నిలిపేసింది. ప్రస్తుతం ఇక్కడి పరిస్థితులను చక్కదిద్దడంతో మళ్లీ బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ లభించింది. ఈక్రమంలో రెండు రోజుల క్రితం ఫ్లాగ్‌ను జిల్లా కలెక్టర్‌కు సంస్థ ప్రతినిధులు అందజేశారు.అంతర్జాతీయ పర్యాటకుల ఆకర్షణకు బ్లూ ఫ్లాగ్ తోడ్పడుతుందన్నారు మంత్రి దుర్గేష్.బీచ్ పరిశుభ్రతకు పర్యాటకులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. రాష్ట్రంలో బీచ్ పర్యాటకానికి మరింత ఊతమిచ్చేలా ప్రభుత్వ చర్యలు ఉ ంటాయన్నారు.రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరించారు. బీచ్ వద్ద 600 మీటర్ల తీర ప్రాంతాన్ని బ్లూఫ్లాగ్ బీచ్‌గా 2020లో ధ్రువీకరించారు. ఈ గుర్తింపును డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ సంస్థ అందిస్తుంది. ఇటీవల పలు కారణాలతో రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపును తాత్కాలికంగా ఉపసంహరించారు.అయితే రుషికొండ బీచ్ వద్ద ఉన్న సౌకర్యాలు,వనతులపై అధ్యయనం చేసిన సభ్యులు పునరుద్ధరిస్తున్నట్లు సభ్యులు ప్రకటించారు.సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ గత నెలలో విత్‌డ్రా చేసుకున్న గుర్తింపును పునరుద్ధరిస్తూ దానికి సంబంధించిన జెండాను విశాఖ కలెక్టర్ ప్రసాద్‌కు అందజేశారు. భద్రత, పర్యావరణ నిర్వహణ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, గ్రే వాటర్ నిర్వహణ లాంటి అంశాలను ప్రణాళికాబద్ధంగా కొనసాగించాలని పర్యాటక శాఖ అధికారులకు బ్లూఫ్లాగ్ ఇండియా బృందం సూచించింది.

ఎట్టకేలకు రుషికొండ బీచ్‌కు మళ్లీ బ్లూ ఫ్లాగ్ గుర్తింపు వచ్చింది.దీంతో సాగరతీరానికి వచ్చే పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బాధితురాలిని పరామర్శించిన సబిత

హైదరాబాద్

హైదరాబాద్ ఎంఎంటీఎస్ ట్రైన్‌లో యువతిపై అత్యాచారయత్నం ఘటనపై గాంధీ ఆసుపత్రి అధికారులను కలిసి, బాధితురాలిని పరామర్శించిన మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలో అందాల పోటీలు కాదు. మహిళలకు భద్రత కల్పించాలి రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు.. బస్సులో , ట్రైన్‌లో కూడా మహిళలకు భద్రత కరువైంది మహిళలపై అత్యాచార కేసులు, క్రైమ్ రేట్ 22 శాతం పెరిగాయి.. మహిళల భద్రతపై రాష్ట్ర పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# ఆశా వర్కర్ల ధర్నా

హైదరాబాద్

దరాబాద్‌లోని కోఠిలో ఆశా వర్కర్స్ యూనియన్ ఆందోళనలు చేపట్టింది. ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ఆశా కార్యకర్తలు ధర్నా చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, వేతనం పెంచాలని కోరారు. పదోన్నతులు, బీమా, పింఛన్ సమస్యలు పరిష్కరించాని డిమాండ్ చేశారు. ఈక్రమంలో రహదారిపై బైఠాయించిన ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.

# కేటీఆర్ ర్యాలీలో మహిళా పోలీసుకు గాయాలు

కరీంనగర్

కరీంనగర్‌లో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. ఈ ర్యాలీలో బందోబస్తుకు వచ్చిన మహిళా కానిస్టేబుల్ పద్మజను ఓ యువకుడు ప్రమాదవశాత్తు బుల్లెట్ బైక్‌తో ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఆమె కాలు విరగడంతో ఆస్పత్రిలో చేర్చారు. దీంతో ఆస్పత్రికి వెళ్లిన కేటీఆర్ ఆమెను పరామర్శించారు.

# అసెంబ్లీలో బీఆర్ఎస్ నిరసన

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నిరసన వ్యక్తం చేసింది. రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, భారత రాష్ట్ర సమితి శాసనసభ సభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో నల్లబ్యాడ్జీలతో అసెంబ్లీ సమావేశాలకు హాజరై నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని అమలు చేయకుండా మాట తప్పిందని సభలో నినాదాలు చేశారు.ఇచ్చిన మాట ప్రకారం రైతులకు న్యాయం చేయాలని, రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.

# బాధితురాలిని పరామర్శించిన రైల్వే ఎస్పీ

సికింద్రాబాద్ అగంతకుడి నుండి తప్పించుకోడానికి ఎంఎం టీ ఎస్ రైల్ నుండి యువతి దూకింది. గాంధీలో చికిత్స పొందుతున్న యువతిని తెలంగాణ జీఆర్పీ ఎస్పీ చందన దీప్తిపరామర్శించారు. చందన దీప్తి మాట్లాడుతూ యువతి పరిస్థితి ప్రాణాపాయం నుండి బయట పడింది. కానీ ఇంకా ఆ భయం నుండి బయట పడలేదు. తెల్లాపూర్ టు మేడ్చల్ ఎంఎంటీ ఎస్ రైల్ లో సికింద్రాబాద్ లో ఎక్కడం జరిగింది. మహిళా బోగీలో ఆమెతో పాటు ఉన్న ఇద్దరు ఇతర మహిళలు అల్వాల్ స్టేషన్ లో దిగిపోయారు. కొంపల్లి సమీపంలోకి రైల్ చేరుకున్న సమయంలో గుర్తు తెలియని యువకుడు ఆమెను బలవంతం చేయబోయాడు. అతడినుండి తప్పించుకునే ప్రయత్నంలో రైల్ నుండి కిందకు దూకినట్లు బాధితురాలు తెలిపింది. ఆ యువకుడు రైల్ లోకి ఎప్పుడు వచ్చాడనే విషయాన్ని బాధితురాలు చెప్పలేక పోతుంది. నాలుగు ప్రత్యేక దళాలు ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నాం. సీసీ కెమెరాలు దృశ్యాలు, సాంకేతిక ఆధారాల సేకరణలో రెండు దళాలు ఉన్నాయని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

జగిత్యాల, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## గుండ్లవాగు నుంచి సాగు నీరు రావడంలేదు

ములుగు

గుండ్ల వాగు ప్రాజెక్టు నుంచి చివరి సాగు వరకు నీరు వస్తాయనే ఆశతో వరి పంటలు వేసిన రైతులు అరిగోస పడుతున్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో గుండ్లవాగు కింద సాగు చేసిన వరి పొలాలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. గుండ్ల వాగు నీటిపై ఆశలు పెట్టుకున్న రైతులు ఆ వాగులో నీళ్లు రాక పొలాలు ఎండిపోవడంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. నీరు లేక చేతికి వచ్చిన పంటను సాగు చేయలేక వదిలేస్తున్నట్లు వాపోతున్నారు. పంట పొట్టకు వచ్చే దశలో నీరు లేక ఎండిపోవడంతో రైతులు ఆందోళనలో వ్యక్తం చేస్తున్నారు.కళ్ల ముందే ఆశలు ఆవిరి..పంటలకు పెట్టిన రూ.వేలల్లో పెట్టుబడులు కళ్ల ముందే ఆవిరవుతుంటే రైతు కంట కన్నీరు అగడం లేదు. దాదాపుగా 180 ఎకరాలకు పైగా వరి సాగు చేశారు. పంట పొట్ట దశకు వచ్చేసరికి గుండ్ల ప్రాజెక్టు వాగులో నీరు రాకపోవడంతో తమ పంట ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి రూ.20వేల చొప్పున పెట్టుబడి పెట్టి భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తే నీరు రాక పొలాలు ఎండుతున్నాయని అన్నారు. చివరి పంట చేతికి రాకుండా పోతుందా అనే చిన్న ఆశతో సాగుచేసిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతూ నీటి కోసం ఎదురు చూస్తున్నారు. గత వర్షాకాలంలో కూడా గుండ్ల వాగు వెంబటి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాగు కింద సాగు చేసిన రైతుల పంట పొలాలు కొట్టుకుపోయాయి. మళ్లీ ఈ సీజన్లో సాగు చేస్తే వాగు నుంచి నీరు అందక పొలాలు ఎండిపోవడంతో వర్షాకాలం వస్తే వరద ఉధృతికి పొలాలు కొట్టుకుపోతున్నాయాని, ఎండాకాలంలో నీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నీరు లేక పొలం బీటలు వారిందినాలుగు ఎకరాల వరి పొలం సాగు చేశాను. మొదట్లో గుండ్లవాగు నుంచి నీరు రావడంతో చివరివరకు నీరు వస్తుందని ఆశతో 4ఎకరాలు సాగు చేశాను.

# కేసీఆర్ ధీమా....ఏంటీ

హైదరాబాద్, మార్చి 24



మళ్లీ నేనే సీఎం.. రాస్కో సాంబా.. అంటూ గబ్బర్‌సింగ్ రేంజ్‌లో డైలాగులు కొడుతున్నారు కేసీఆర్. ఫాంహౌజ్‌లో తనను కలిసిన బీఆర్ఎస్ నాయకుల ముందు మాటల గారడీ చేస్తున్నారా? కేడర్‌ను కాపాడుకునేందుకు తనదైన స్టైల్‌లో కన్ఫ్యూజ్ చేస్తున్నారా? మాయల మరాఠీ, టక్కుటమారం విద్యలు ప్రదర్శిస్తున్నారు. కేసీఆర్ చెప్పే ముచ్చట్లు.. ఆయన ముచ్చట తీర్చేనా?కేసీఆర్ లేటెస్ట్ కామెంట్స్ పొలిటికల్‌గా కాక రేపుతున్నాయి. రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు సీఎం అయ్యేవారే కాదని.. తాము మాత్రం సింగిల్‌గా పవర్‌లోకి వస్తామని చెప్పారు. ఆనాడు మోదీ తన మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం తాను ఎక్కడా వెనకడుగు వేయలేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆరోపించారు. బెల్లం ఉన్న దగ్గరికే ఈగలు వస్తాయని.. ఇప్పుడు తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని అన్నారు.కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క కస్సున లేచారు. బీఆర్ఎస్ కార్యకర్తలను ఊహాలోకంలో ఉంచండి.. మీరేమో ఫాంహౌజ్‌లోనే ఉండండి అంటూ సెటైర్లు వేశారు. మీరు ఎన్ని కలలు కన్నా.. అధికారంలోకి రావడం అసంభవం అని తేల్చి చెప్పారు సీతక్క.అటు, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సైతం గులాబీ బాస్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని.. కేసీఆర్ పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు. సింగిల్‌గానే కాదు.. కేసీఆర్ బీజేపీతో జతకట్టినా గెలవలేరని.. మళ్లీ అధికారం కాంగ్రెస్ పార్టీదేనని తేల్చి చెప్పారు. ఫాంహౌజ్‌లో ఉండి కేసీఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ సృష్టించిన ఆర్థిక విధ్వంస పునాధుల మీద.. రైజింగ్ తెలంగాణను పునర్ నిర్మిస్తున్నామని కాంగ్రెస్ చీఫ్ తెలిపారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూసి బీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. కుటుంబం కోసం తెలంగాణ ప్రయోజనాలను పదేళ్ల పాటు ప్రధాని మోదీ ముందు తాకట్టు పెట్టారని మండిపడ్డారు మహేశ్ కుమార్ గౌడ్.రాజకీయ విమర్శలు ఎలా ఉన్నా.. కేసీఆర్ వైఖరి మాత్రం ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీకి రాకున్నా, ప్రజల్లోకి వెళ్లకున్నా.. ఫాంహౌజ్‌లో మకాం వేసి రాజకీయ మంటలు రాజేసే ప్రయత్నం గట్టిగా చేస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు. మళ్లీ గెలుస్తామని.. తాను మరోసారి ముఖ్యమంత్రి అవుతానంటూ.. కేసీఆర్ మైండ్ గేమ్ అడుతున్నారని అంటున్నారు. అమావాస్యకో, పున్నమికో.. ఎర్రవల్లి ఫాంహౌజ్‌కు పార్టీ నేతలను రప్పించుకోవడం.. వచ్చేది మన ప్రభుత్వమే అంటూ వారికి భరోసా ఇవ్వడం కేసీఆర్‌కు రొటీన్ ప్రోగ్రామ్‌గా మారింది.కాంగ్రెస్‌లో ఏదో అయిపోతోంది.. అన్నివర్గాల్లో వ్యతిరేకత వస్తోంది.. అంటూ ఫేక్ ప్రచారాన్ని ప్రజలపై బలంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందని చెబుతున్నారు. ఈ కుట్రను గుర్తించే.. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సోషల్ మీడియా చేస్తున్న ఫేక్ ప్రచారంపై ఫైర్ అవుతున్నారు. దోచుకుని దాచుకున్న బ్లాక్ మనీతో కేటీఆరే ఇదంతా చేయిస్తున్నారని మండిపడుతున్నారు. కేటీఆర్ సోషల్ మీడియాలో.. కేసీఆర్ ఫాంహౌజ్‌లో.. ఇద్దరూ కలిసి రేవంత్ సర్కార్‌ను బద్నామ్ చేసే కుతంత్రం అమలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు కాక మీదున్నాయి. మళ్లీ తానే సీఎం అవుతానంటూ కేసీఆర్ చేస్తున్న ఈ కామెంట్స్ మైండ్ గేమ్ మినహా మరోటి కాదని.. బీఆర్ఎస్‌కు అంత సీన్ లేదని.. వచ్చే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమేనని తేల్చిచెబుతున్నారు హస్తం నేతలు.

## రైతులకు నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తా

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల :అకాల వర్షాలకు పంట నష్ట పోయిన రైతులు ఆ ధైర్య పడవద్దని,రైతు పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ రైతులకు భరోసా ఇచ్చారు.జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానకు దెబ్బతిన్న నల్ల ఎల్లారెడ్డి,ఏలేటి రాజిరెడ్డి సంబంధించిన మొక్కజొన్న పంటలను సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరిశీలించారు.రైతులు అధైర్య పడవద్దు అని,అకాల వర్షాలకు పంట నష్టం జరిగిన వెను వెంటనే జిల్లా,మండల స్థాయి వ్యవసాయ అధికారులు,రైతు నాయకులతో మాట్లాడానని పంట నష్టాన్ని అంచనా వేయటం జరిగింది అన్నారు.రైతు పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా ఏకకాలంలో 21 వేల కోట్ల రైతు రుణమాఫీ,4 ఎకరాలకు రైతు భరోసా అమలు చేయడం జరిగిందన్నారు.

లక్ష్మి పూర్ సీడ్ ప్రాసెస్ యూనిట్ అతి త్వరలో పూర్తి అవుతుందని గత ప్రభుత్వ హయంలో నిధుల కొరతతో కొంత ఆలస్యం అయిందని అన్నారు,కౌలు రైతులు,రైతు కూలీల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని,

రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో పంట మార్పిడి పద్ధతి ఆలోచనతో 6 వేల ఎకరాల్లో మొక్క జొన్న పంటను రైతులు సాగు చేశారని,అకాల వర్షాలు వడగండ్ల వర్షాల వల్ల మొక్క జొన్న ,నువ్వు , వరి పంటలు నష్టం కావడం చాలా దుర దృష్ట కరం ఎమ్మెల్యే అన్నారు.

# నయీమ్ ఆస్తులపై అక్రమార్కుల కన్ను

నల్గొండ, మార్చి 24,

నయీమ్ ఎప్పుడో ఎన్‌కౌంటర్‌లో పోయాడు. కానీ.. అతను సంపాదించిన అక్రమాస్తులు అలాగే ఉన్నాయి. ఇప్పుడు.. నయీమ్ పేరుపై ఉన్న అక్రమ భూములపై కొందరి కన్నుపడింది. సిట్ విచారణతో.. నయీమ్‌కు సంబంధించిన భూముల్ని ప్రభుత్వం నిషేధిత జాబితాలో పెట్టింది. కానీ.. కొందరు బడాబాబులు అధికారులతో కలిసి.. ఆ భూముల్ని రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారుస్తున్నారు. ఇప్పుడు మీరు చూస్తున్న ఈ వెంచర్.. చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేటలోనిది. విజయ్ జేబీ ఇన్‌ఫ్రా పేరిట భారీ హోర్డింగులు పెట్టి.. 222 ఎకరాల లే అవుట్ అంటూ ప్రకటనలిస్తున్నారు. అయినా.. అధికారులు పట్టించుకోవట్లేదు.1991లో ఎస్వీఎస్ రియల్ పేరుతో.. 108 ఎకరాల స్థలం ఇది. తర్వాత.. విజయ్ జేబీ ఇన్‌ఫ్రా వాళ్లు కొనుగోలు చేసి.. 222 ఎకరాల మెగా లేఅవుట్‌గా డెవలప్ చేశారు. ప్లాట్లు అమ్మేస్తున్నారు. అక్కడున్న పరిస్థితుల్ని తెలుసుకోగా.. కేవలం 108 ఎకరాల భూమి మాత్రమే లేఅవుట్‌కి సంబంధించింది. సర్వే నెంబర్ 12, 13, 14లో ఉన్న 56 ఎకరాలు నయీమ్ పేరిట ఉన్న భూములు. అదేవిధంగా సర్వే నెంబర్ 17, 18లో 26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇలా.. మొత్తంగా 80 ఎకరాల భూముల్ని.. అక్రమంగా వెంచర్‌లోనే కలిపేశారు.108 ఎకరాలున్న లేఅవుట్‌ని.. 222 ఎకరాలుగా చూపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని బిగ్ టీవీ వెలుగులోకి తీసుకురావడంతో.. హోర్డింగుల్లో 222 ఎకరాలు కనబడకుండా కవర్ చేశారు. విజయవాడ హైవే నుంచి వెంచర్‌లోకి వేసిన రోడ్డుకు.. 30 ఫీట్ల వరకే పర్మిషన్ ఉంది. అడ్డదారిలో.. 60 ఫీట్ల రోడ్డు కోసం పర్మిషన్ తెచ్చుకోవడం కూడా చర్చనీయాంశంగా మారింది.



విజయ్ జేబీ ఇన్‌ఫ్రా వెంచర్ వ్యవహారాన్ని..యాదాద్రి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై సీరియస్‌గా స్పందించిన అధికార యంత్రాంగం.. ఆర్డీవోతో విచారణ జరిపిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి.. లే అవుట్ కేవలం 108 ఎకరాలు మాత్రమేనని చెబుతున్నారు. జనాన్ని మోసం చేసేలా.. 222 ఎకరాలుగా చూపుతూ.. ప్రభుత్వ భూమిని కాజేయాలని చూసిన విజయ్ జేబీ ఇన్‌ఫ్రాపై చర్యలు తీసుకుంటామంటున్నారు.నయీమ్ పేరిట ఉన్న భూములు నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ.. కొందరు బడా వ్యాపారులు రాజకీయ పలుకుబడితో, అధికారుల అండదండలతో కలిసి అక్రమంగా కబ్జా చేయాలని చూస్తున్నారని.. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆన్ లైన్ బెట్టింగ్ షురూ...

హైదరాబాద్, మార్చి 24

ఐపీఎల్ 2025 కొత్త లీగ్ సీజన్ మొదలైంది. మార్చి 22 నుంచి క్యాష్ రిచ్ లీగ్ దాదాపు 2 నెలలపాటు క్రికెట్ ప్రేమికులకు వినోదాన్ని పంచనుంది. దీంతో క్రికెట్ ప్రియులు ఆసక్తి మొత్తం అటు వైపు మళ్లుతోంది. తమ ఫేవరెట్ టీమ్స్ మ్యాచులు చూసేందుకు ఆడియెన్స్ రెడీ అవుతున్నారు. ఈసారి సన్‌రైజర్స్ ఫ్యాన్స్ తెగ ఎంజాయ్ చేయనున్నారు. దీనికి కారణం ఉప్పల్ స్టేడియంలో ఎస్ఆర్‌హెచ్ మ్యాచులతో పాటు ఓ క్వాలిఫయర్, ఒక ఎలిమినేటర్ మ్యాచ్ కూడా జరగనుంది. హైదరాబాద్‌లో ఐపీఎల్ సీజన్ ప్రారంభం కావడంతో బ్లాక్ టికెట్ దందా జోరుగా సాగుతోంది. ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు ఒకే రోజు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. రేపు జరగబోయే సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌కు బ్లాక్ టికెట్ల అమ్మకాలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. భరద్వాజ్ అనే వ్యక్తిని బ్లాక్ టికెట్లు అమ్ముతుండగా పోలీసులు అరెస్టు చేశారు. సంపత్, హరి అనే ఇద్దరు వ్యక్తులు ఐదు బ్లాక్ టికెట్లతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నిందితుల నుంచి ఐదు టికెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంపత్, హరిలపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో నేడు జరగబోయే సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌కు టికెట్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్లాక్ టికెట్ల అమ్మకాలు కూడా పెరిగాయి. పోలీసులు బ్లాక్ టికెట్ల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇలాంటి కార్యకలాపాలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా బ్లాక్ టికెట్ల అమ్మకాలను అరికట్టడానికి పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా బ్లాక్ టికెట్ల అమ్మకాలను అరికట్టడానికి పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.స్టేడియం పరిసరాల్లో.. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లపై పోలీసులు నిఘా ఉంచారు. బ్లాక్ టికెట్లు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద టికెట్లు అమ్ముతుండగా.... భరద్వాజ్ అనే వ్యక్తిని ఎల్బీనగర్ ఎూ పోలీసులు పట్టుకున్నారు. నాలుగు టికెట్లు స్వాధీనం చేసుకున్నారు.బ్లాక్ టికెట్లు కొనుగోలు చేయవద్దని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. బ్లాక్ టికెట్లు కొనుగోలు చేయడం చట్టవిరుద్ధం.. దీనికి జరిమానా, జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ లకు సంబంధించిన టికెట్లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్లలో అందుబాటులో ఉంటాయి. జొమాటోకు చెందిన డిస్ట్రిక్ట్ యాప్ లేదా వెబ్‌సైట్ లో టికెట్లను కొనుగోలు చేయవచ్చు.ఒకవేళ టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ అధికారిక వెబ్‌సైట్లకు వెళ్లినా తిరిగి డిస్ట్రిక్ట్.ఇన్ వెళ్లినా సైట్‌కే లింక్ రీడైరెక్ట్ అవుతుంది. ఇప్పటికే ఈ సీజన్‌లోని తొలి రెండు మ్యాచులకు సంబంధించిన టికెట్లను మార్చి 7న అందుబాటులో ఉంచారు. అవి హాట్ కేకుల్లా అమ్ముడ అయిపోయాయి.

## 100 మందికి 105 ఫోన్లు...

హైదరాబాద్, మార్చి 24

తెలంగాణలో మొబైల్ వినియోగదారులు ఉన్న జనాభా కంటే ఎక్కువ ఉన్నట్టు ట్రాయ్ ఓ నివేదిక విడుదల చేసింది. సెప్టెంబర్ వరకు ఉన్న డేటా ప్రకారం తెలంగాణలో టెలిఫోన్ వినియోగదారుల సంఖ్య 4.19 కోట్లు. ఇందులో మొబైల్ వినియోగదారులు 4.4 కోట్ల మంది, ల్యాండ్‌లైన్ వినియోగదారుల 15.25 లక్షల మంది ఉన్నారు. రాష్ట్ర వైర్‌లెస్ టెలీ డెన్సిటీ 105.32 శాతం అంటే ప్రతి 100 మందికి 105కిపైగా మొబైల్ ఫోన్లు ఉన్నట్టు నివేదికలో తేలింది. ఈ డెన్సిటీలో గోవా టాప్‌లో ఉంటే తర్వాత స్థానం కేరళది. అనంతరం హర్యానా మూడో స్థానం ఉంది. తెలంగాణ నాల్గో స్థానంలో ఉంది. టాప్‌లో ఉన్న గోవాలో ప్రతి వందమందికి 152 ఫోన్‌లు కలిగి ఉన్నారు. కేరళ-115, హర్యానా 114 శాతం ఉందన్నమాట. డిజిటల్ కనెక్టివిటీలో తెలంగాణకు ఇదో మైలురాయిగా చెప్పవచ్చు. ప్రస్తుతం జాతీయ సగటు 82 శాతమే ఉంటే తెలంగాణ వంద దాటిపోయింది. ఇది తెలంగాణ వ్యాప్తంగా డిజిటల్ సదుపాయాలు ఏ స్థాయిలో విస్తరిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. టెలిఫోన్ వినియోగంలో గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. గ్రామాల్లో 39 శాతం ఉంటే... పట్టణాల్లో 60 శాతంపైగా ఉంది. మొబైల్ ఫోన్ల వినియోగంలో గ్రామాల్లో 41శాతం ఉంటే... పట్టణాల్లో 59శాతంగా ఉంది. ల్యాండ్‌లైన్ ఫోన్‌లను గ్రామాలల్లో కేవలం నాలుగు శాతం మందే వాడుతుంటే పట్టణాల్లో పట్టణాల్లో 96 మంది యూజ్ చేస్తున్నారు. డిజిటల్ కనెక్టివిటీని విస్తరించడానికి, ఇంటర్నెట్ యాక్సెస్‌ను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు కీలక పాత్ర పోషించాయి. మొబైల్ నెట్‌వర్క్ కవరేజీ మెరుగుపరిచి ఇంటర్నెట్ సేవలు అందడంతో ఎక్కువ మంది డిజిటల్ వైపు మొగ్గుతున్నారు. ఇది గ్రామీణ, పట్టణ జనాభాపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఇలా డిజిటల్ పెసిలిటీ పెరుగుదల విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యాపారం, పాలనకు సహాయకారిగా ఉంటాయి.

=============

# మేడిగడ్డ పాపాలు

కరీంనగర్, మార్చి 24,

మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి నిర్మాణ సంస్థ నిర్లక్ష్యమే కారణమని నివేదిక తేల్చింది. ఈ మేరకు 257 పేజీలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి విజిలెన్స్ సమర్పించినట్లు సమాచారం. ఈ నివేదికలో పేర్కొన్న అంశాలంటూ కొన్ని విషయాలు బయటకు వస్తున్నాయి.. బ్యారేజీ నిర్మాణంలో కీలకమైన సీకెంట్ పైల్స్ వేయడంలో తీవ్ర లోపం జరిగిందని పేర్కొంది.ప్రైమరీ పైల్స్ వేసిన ఒకట్రెండు రోజుల్లో ఆర్‌సీసీ సీకెంట్ పైల్స్ వేయాల్సి ఉండగా.. నెల నుంచి నెలన్నర తర్వాత వేశారు. సీకెంట్ పైల్స్ ఎలా వేయాలన్నదానిపై నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ-పీఈఎస్ తమ అంతర్గత డాక్యుమెంట్‌నే అమలు చేయలేదు.నీటిపారుదల శాఖకు చెందిన ఫీల్డ్ ఇంజినీర్లు, క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండిపోయారు. ఫీల్డ్ ఇంజినీర్లకు సీకెంట్ పైల్స్ గురించి అవగాహన లేదు. దీని మీద ఉన్నతస్థాయి ఇంజినీర్లు పర్యవేక్షణ చేయలేదు.సీడీవో ఆమోదించిన డ్రాయింగులను అమలు చేయలేదు. లోపభూయిష్ఠ నిర్మాణం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. సీకెంట్ పైల్స్ నిర్మాణంలో లోపం వల్ల రాఫ్ట్ కింద పైపింగ్ ఏర్పడి గుంతలు ఏర్పడ్డాయి. ఈ కారణంగానే అంతిమంగా ఏడో బ్లాక్ కుంగింది.బ్యారేజీ కుంగడానికి నిర్మాణ సంస్థ చర్యలు కూడా కారణమని విజిలెన్స్ తమ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లడానికి కారణమైందని భావిస్తున్నారు. 2021 డ్యాం సేఫ్టీ చట్టం, పీడీపీపీ చట్టం-1984, పీసీ యాక్టు-1988, ఐపీసీలోని 120(బీ), 336, 409, 418, 423, 426 ప్రకారం సంస్థపై క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శికి సిఫార్సు చేసింది. మేడిగడ్డ ఏడో బ్లాకు స్థానంలో కొత్తది నిర్మించడానికి అయ్యే వ్యయాన్ని నిర్మాణ సంస్థ నుంచి వసూలు చేయాలని సూచించింది. క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు సిఫార్సు చేసిన 17 మంది ఇంజినీర్లపైనా ఈ చట్టాల ప్రకారమే చర్య తీసుకోవాలని సూచించింది.ప్రభుత్వ ప్రయోజనాలకు భిన్నంగా ఇంజనీర్లు చేశారు. పని పూర్తికాకుండానే పూర్తయినట్లు సర్టిఫికెట్ ఇవ్వడం, బ్యారేజీకి మరమ్మతులు చేయకున్నా పట్టించుకోకపోవడం ప్రభుత్వాన్ని ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టింది. ఇంజినీర్లు, కాంట్రాక్టు సంస్థ కలిసి ప్రభుత్వ ప్రయోజనాలకు భిన్నంగా కుట్ర చేసినట్లు స్పష్టమవుతోంది. పరిపాలనా అనుమతి ఇచ్చిన దానికన్నా డీవియేషన్ అదనంగా పెరిగితే 15 శాతం వరకు ప్రభుత్వానికి సమాచారమిచ్చి చీఫ్ ఇంజినీరే సవరించిన సాంకేతిక అనుమతి ఇవ్వొచ్చు. అయితే మొదటిసారి సవరించిన అంచనా ఆమోదం పొందకముందే ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా చీఫ్ ఇంజినీర్ 15 శాతం డీవియేషన్‌కు ఆమోదం తెలిపారు. మొదట సవరించి ఇచ్చిన అంచనాలో ఉన్న కొన్ని పనులు చేయలేదు.అయితే అంచనాలో లేని పనులను చేసి బిల్లులు పొందారు. కొన్ని మంజూరు చేసిన క్వాంటిటీస్ కన్నా ఎక్కువ చేసి బిల్లులు తీసుకున్నారు. రూ.1,343.76 కోట్ల డీవియేషన్‌కు చీఫ్ ఇంజినీర్ ఆమోదం తెలిపారు. 2018 జూన్ 23న రూ.3,260 కోట్ల సవరించిన అంచనాకు ఆమోదం రాగా, అంతకుముందే 2018 జూన్ 14న రూ.1,343.76 కోట్ల డీవియేషన్‌ను చీఫ్ ఇంజినీర్ ఆమోదించారు. క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించి 1,88,257 క్యూబిక్ మీటర్ల టెస్ట్ రిజిస్టర్లు లేవు. ఇందులో భారీగా అవకతవకలు జరిగాయి.కాఫర్‌డ్యాం నిర్మాణానికి అంచనా వ్యయం తొలుత రూ.12.95 కోట్లు ఉండగా, 2018 జూన్ 23న మొదట సవరించిన అంచనాలో రూ.11.64 కోట్లకు తగ్గింది. రెండోసారి సవరించిన అంచనాలో రూ.61.21 కోట్లకు చేరింది. కాఫర్‌డ్యాంకు సంబంధించిన వివరాలు ఎక్కడా నమోదు చేయలేదు. విజిలెన్స్ రికార్డులు సీజ్ చేసే సమయంలో ఎంబీ-23, పేజీ-11లో పొందుపరిచారు. తర్వాత రికార్డు చేసిన 46,851 క్యూబిక్ మీటర్ల పనిని రద్దు చేశారు.బ్యారేజీ ప్రారంభం జరిగిన తర్వాత కాఫర్‌డ్యాం వ్యయాన్ని భారీగా పెంచి సవరించిన రెండో అంచనాను ఆమోదించడం నిధులను దుర్వినియోగం చేయడం, కాంట్రాక్టర్‌కు అయాచిత ప్రయోజనం కలిగించడానికేనని స్పష్టం చేసింది. ఈ నివేదికలోని అంశాల ఆధారంగా, మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో జరిగిన లోపాలు, అక్రమాలకు కాంట్రాక్టు సంస్థ, ఇంజినీర్ల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్పష్టమవుతోంది.

ఆఫీసర్లపై క్రిమినల్ కేసులు

మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనలో బాధ్యులను చేస్తూ.. 17 మంది ఇంజనీర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సజెస్ట్ చేసింది. సస్పెన్షన్ లాంటి చర్యలు సరిపోదని భావించింది. అడుగడుగునా ఆ ఇంజనీర్ల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం ఉందని గుర్తించింది. అందుకే వారిపై ఏకంగా క్రిమినల్ చర్యలకే సిఫార్సు చేయడం మామూలు విషయం కాదు.ఆ 17 మంది కాకుండా.. మరో 30 మందిపై డిపార్ట్‌మెంటల్ యాక్షన్ తీసుకోవాలని సూచించింది. ఈ లిస్ట్‌లో కాళేశ్వరం మాజీ ఇఔఆ నల్లా వెంకటేశ్వర్లు లాంటి టాప్ అధికారితో పాటు.. గతంలో ూఇ స్థాయిలో పనిచేసిన రమణారెడ్డి, ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉన్న తిరుపతిరావు తదితరులు ఉన్నారు. దోషులుగా తేలిన 30 మంది ఇంజనీర్లలో వేరు వేరు విభాగాలకు చెందిన ఆఇఇలు, ంఇఇలు ఉన్నారు.మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీకి కారణమంటూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తప్పుబట్టిన ఆ 47 మంది ఇంజనీర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవాలా అనే దానిపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు చర్చిస్తున్నట్టు సమాచారం. కఠిన చర్యలకే మొగ్గు చూపాలా? వారి పదోన్నతులు ఆపేయాలా? ప్రభుత్వం సలహా తీసుకోవాలా? కాళేశ్వరంపై ఏర్పాటు చేసిన కమిషన్ రిపోర్ట్ కూడా వచ్చే వరకు ఆగాలా? ఇలా రకరకాల కోణాల్లో ఆలోచిస్తున్నారని తెలుస్తోంది.కేవలం ఇంజనీర్లపైనే కాదు.. మేడిగడ్డ బ్యారేజీని నిర్మించిన ఎల్ అండ్ టీ సంస్థపైనా యాక్షన్ తీసుకోవాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూచించింది. అయితే, మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటులో తమ తప్పేమీ లేదని ఒడు కంపెనీ మొదటినుంచీ వాదిస్తోంది. ప్లేస్ అండ్ ప్లాన్ డిసైడ్ చేసింది అప్పటి కేసీఆర్ సర్కారేనని.. తాము కేవలం నిర్మాణం మాత్రమే చేశామని చెప్పుకొస్తోంది. బ్యారేజీ నాణ్యతలో ఎలాంటి లోపం లేదని.. డిజైన్ ప్రాబ్లమ్ వల్లే బ్యారేజీ కుంగి ఉంటుందనేది ఎల్ అండ్ టీ వాదన. అందుకే, నిర్మాణ సంస్థ చెప్పినదాని ప్రకారమైనా.. విచారణలో బయటకు వస్తున్న విషయాల మేరకైనా.. మేడిగడ్డ డ్యామేజీలో పాపం అంతా కేసీఆర్‌దేనని స్పష్టమవుతోంది. ఎంక్వైరీ కంప్లీట్ అయితేగానీ అసలు దోషులెవరో తేలదు. ఆనాటి సర్కారు ఆడిచ్చినట్టూ ఆడిన అధికారులకు సైతం చిక్కులు తప్పట్లేదు.

# తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై శ్రీవారి దర్శనం



తిరుపతి జిల్లా ప్రతి నిధి, మార్చి 24, భారత శక్తి:- సోమ, మంగళవారాల్లో వి ఐ పి బ్రేక్, బుధ, గురువారాల్లో రూ.300 స్పెషల్ దర్శనాలు ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై సోమవారం కి బదులు ఆదివారం దర్శనాలకు అనుమతిస్తారు.

కాగా ఈనెల 25న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 30న ఉగాది నేపథ్యంలో ఈ రెండు రోజుల్లో వి ఐ పి బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. 24, 29 తేదీల్లో సిఫారసు లేఖలు తీసుకోబోమని తెలిపింది.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 24: నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ అభిలాష అభినవ్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా అధికారులందరూ సమయానికి ప్రజావాణి కి హాజరుకావాలని ఆదేశించారు. ప్రజావాణి రిజిస్టర్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ఏప్రిల్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రజలందరికీ సన్నబియ్యం పంపిణీ చేయడానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ప్రత్యేక అధికారులు తనిఖీలు చేయాలని, ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శిస్తూ, నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.లి అధిక ఉష్ణోగ్రతల కారణంగా, జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పలు ప్రాంతాల నుంచి ప్రజల అర్జీలను ఫోన్ ద్వారా స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటిని నమోదు చేసుకొని, సంబంధిత అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కొరకు ఆదేశాలు జారీ చేశారు. కాగా సోమవారం టెలిఫోన్ ప్రజావాణి ద్వారా 8 మంది దరఖాస్తుదారులు వివిధ ప్రాంతాలనుండి తమ అర్జీలను సమర్పించారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి. ప్రజావాణిలో సమస్య నమోదుకు సంబంధించి రసీదును సంబంధిత వ్యక్తులకు వాట్సప్ ద్వారా అందించారు. దూరప్రాంత ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు పలువురు టెలిఫోన్ ప్రజావాణి అర్జీ దారులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గృహములో నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ,

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి మార్చి24: దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గృహములో ఆదివారం శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ చేశారు.ధూప,దీప, నైవేద్య అర్చక సంఘ అధ్యక్షులు వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ఆవిష్కరణ గావించడం జరిగింది. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ధూప,దీప, నైవేద్య అర్చక పూజారుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగానే ఉంటుందని అన్నారు.ధూప,దీప, నైవేద్య అర్చక అధ్యక్షులు వాసు దేవరావ్ మాట్లాడుతూ, త్వరలోనే. వేల మంది అర్చకులతో దేవాదాయశాఖ మంత్రిని కలవాలని మా సమస్యలు తెలుపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామన్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీదర్, కార్యదర్శి అన్న వజ్జల ప్రసాద్ శర్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీర్ల వంచ కృష్ణమాచార్యులు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అంజనప్ప స్వామి, 33 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు, పురోహితులు సుమారు 235 మంది పాల్గొన్నారు.



# హిందూ, క్రిస్టియన్ మరియు ముస్లింల ఐక్యతయే జమాఅతె ఇస్లామీ హింద్ లక్ష్యం.



సూర్యాపేట జిల్లా బ్యూరో(భారతశక్తి) మార్చి 24:జమాతే ఇస్లామీ హింద్ లింగగిరి అధ్యక్షుడు షేక్ జానీ పాష ఆధ్వర్యంలో హిందూ, క్రిస్టియన్ సోదరులకు ఇఫ్తార్ విందును లింగగిరి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జానీ పాష మాట్లాడుతూ హిందూ, క్రిస్టియన్ సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం శుభపరిణామమని, హిందూ, క్రిస్టియన్ ముస్లిం ఐక్యత కు దోహదం చేసే కార్యక్రమం చేపట్టడం సంతోషకరమైన విషయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త జానిమియా మాట్లాడుతూ మానవులంతా ఒకే జంట ఆదమ్ హవ్వల సంతానమని అందరూ పరస్పరం సోదరులేనని మరియు దైవం రంజాన్ ఉపవాసాలు కేవలం ముస్లింలకే విధించలేదు హిందూ మరియు క్రిస్టియన్ సమాజాలలో కూడా ఉన్నాయని అన్నారు. దైవం మనిషిని సృష్టించిన తరువాత మానవ మార్గ దర్శకత్వం కోసం దివ్య గ్రంథాలను, ప్రవక్తలను వివిధ కాలాలలో, వివిధ ప్రాంతాలలో ఒక లక్ష ఇరవై నాలుగు వేల మందిని పంపడం జరిగిందని ఆ క్రమంలో చిట్ట చివరి అంతిమ ప్రవక్త ముహమ్మద్ (స) ని పంపడం జరిగిందన్నారు. కనుక మనమంతా వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. మంచి పనులు చేస్తూ సమాజానికి ఉపయోగ పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ గఫ్ఫార్ ,హమీద్, నయూమ్, షంషుద్దీన్, అబ్దుల్ రషీద్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మల్లారెడ్డి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మార్చి 24: సోమవారం కామారెడ్డి మండలము చిన్నమల్లారెడ్డి గ్రామంలో గౌరవ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపట్టిన సుమారు 20 లక్షల విలువైన సిసి రోడ్డు పనుల ప్రారంభ పూజా కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి, బీజేపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ "ఆరోహన్" వార్షికోత్సవాన్ని అట్టహాసంగా ప్రారంభించిన ఛైర్మన్ నరేందర్ రెడ్డి





కరీంనగర్, మార్చి 24(భారత శక్తి): విద్యార్థులకు నైతిక విలువలతో పాటు సామాజిక అవగాహన చాలా అవసరం అని, వీటితో విజయాన్ని పరిపూర్ణంగా సాధించడమే కాకుండా సమాజంలో వ్యాప్తి చెందుతుందని ప్రముఖ రచయిత, %==% డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి లతో కలిసి అట్టహాసంగా అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ "ఆరోహన్" వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. నగరంలోని రేకుర్తి లో జరిగిన వేడుకలను సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉండడమే కాకుండా సమాజంలో జరుగుతున్నటువంటి పలు విషయాలను సమగ్రంగా తెలుసుకొని సమాజం పట్ల పూర్తి అవగాహనను కలిగి ఉండాలని చెప్పారు. నేడు సమాజంలో సాంకేతిక పరంగా అనేక విప్లవాలు చోటు చేసుకుంటున్నాయని ఈ విధానం పట్ల చాలా జాగ్రత్త వ్యవహరిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అమలు చేస్తున్న విద్యా విధానాలు చాలా మార్గదర్శకమని మధుసూదన్ రెడ్డి ప్రశంసించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు పయనియించాలని సూచిస్తూ అల్ఫోర్స్ విద్యాసంస్థలు గత 30 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని సేవలు చేస్తూ సంచలనాత్మక ఫలితాలను నమోదు చేయడం చాలా గొప్ప విషయమని చెప్పారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విషయాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ పట్టు సాధించాలని సూచించారు. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు ప్రతిభ పాటవ పోటీలలో మరియు క్రీడా పోటీలలో అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి పలు నాటికలు, నృత్యాలు %d% పాటలు చాలా అలరింప చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో 364 మంది పోలీసు సిబ్బంది బదిలీ

## -అరాచక శక్తులకు, ప్రతిపక్ష నేతలకు సహకరిస్తున్న పోలీసులపై చర్యలు

## -సమస్యాత్మక జిల్లాల్లో అక్రమాలపై ప్రభుత్వం ఆరా

## -పోలీసు శాఖలో ప్రక్షాళన చర్యలు వేగవంతం




తిరుపతి జిల్లా ప్రతి నిధి/రాయచోటి, మార్చి 24, (భారత శక్తి) : అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలో ప్రక్షాళన చర్యలు ప్రారంభమయ్యాయి. మొదట చిత్తూరు జిల్లాలో చేపట్టిన ఈ ప్రక్రియను, తాజాగా అన్నమయ్య జిల్లాలో కొనసాగిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో 264 మంది సిబ్బందిని బదిలీ చేసిన అధికారులు, తాజాగా అన్నమయ్య జిల్లాలో 364 మంది సిబ్బందిని బదిలీ చేశారు. వీరిలో 41 మంది ఏఎస్సైలు, 123 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 200 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు.క్షేత్రస్థాయిలో కొందరు పోలీసులు ప్రతిపక్ష నేతలకు సహకరిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగాయని తెలుస్తోంది. పుంగనూరుకు చెందిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ తన ప్రాణాలకు రక్షణ కల్పించాలని వేడుకున్నా పట్టించుకోకపోవడంతో ఆయన హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్‌గా స్పందించారు. అరాచక శక్తులను ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ గుప్తాను ఆదేశించారు.దీంతో అరాచక శక్తులను అణచివేయడంతో పాటు పోలీస్ శాఖలో ప్రక్షాళన చేపట్టారు. చిత్తూరు జిల్లా నుంచే డీజీపీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అరాచక శక్తులకు, ప్రతిపక్ష నేతలకు సహకరిస్తున్న పోలీసులను బదిలీ చేయించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాబల్యం ఉన్న ఒక పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది మొత్తాన్ని (42 మంది) తొలగించి కొత్త వారిని నియమించారు.అలాగే ఇతర జిల్లాల్లో కూడా ఇలాంటి సిబ్బందిని గుర్తించి బదిలీ చేసేందుకు అధికారులు జాబితా సిద్ధం చేస్తున్నారు. రాయలసీమ, పల్నాడు, గుంటూరు, విజయవాడ, కృష్ణా వంటి సమస్యాత్మక జిల్లాల్లో గతంలో జరిగిన అక్రమాలపై వివరాలు సేకరిస్తున్నారు. నేరస్తుల వివరాలు, వారిపై ఉన్న కేసులు, భూ కబ్జాలు, బెదిరింపులు, రౌడీషీట్లు, అక్రమ ఆస్తులు, కేసుల దర్యాప్తు స్థితి వంటి వివరాలను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేకరిస్తున్నారు.

# నేడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం,వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు.



తిరుపతి జిల్లా ప్రతి నిధి, మార్చి 24, (భారత శక్తి): తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 30న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మార్చి 25వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.మార్చి 25న ఉదయం 6 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారు.ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పుతారు. శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

::వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు::

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా మార్చి 25న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 24వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలియజేశారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ ఉద్యమంలో రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి:బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 24: నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల కేంద్రంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల గ్రామంలో ప్రజలకు, పంటపొలాలకు ఇబ్బందులు తలెత్తుతాయని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమం చేసారు. రైతు ఉద్యమానికి ప్రభుత్వం దిగివచ్చి ఫ్యాక్టరీని రద్దు చేస్తామని ప్రకటించింది. కానీ ఈ ఉద్యమంలో అనేక మంది మహిళలు, రైతులు, గ్రామ ప్రజలపై పోలీసులు కేసులు నమోదుచేశారు. తక్షణమే నమోదైన కేసులన్నీ కొట్టివేయాల్సిందిగా అసెంబ్లీలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రస్తావించారు. అమాయక ప్రజలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# బైంసాలో పశువైద్యశాల నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 24:నిర్మల్ జిల్లా లో గత పది సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో పంట పొలాలకు వెళ్లే రహదారుల నిర్మాణానికి అప్పటి పాలకులు నిధులు మంజూరు చేయకపోవడంతో, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. ఆదివారం బైంసా పట్టణంలోని కిసాన్ గల్లీలో 25 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రైతులు ట్రాక్టర్లు వాడుతున్న తరుణంలో పొలాలకు వెళ్లడానికి పానాజీ రోడ్ల నిర్మాణం అవసరమన్నారు. ఈ విషయంలో బి జె ఎల్ పి శాసనసభాపక్ష ఉపనేత పాయల శంకర్ అసెంబ్లీలో ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగిందని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. అదేవిధంగా గత శుక్రవారం బిజెపి శాసనసభ్యులం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలవడం జరిగిందని, ఉపాధి హామీ పథకం కింద ఈ రోడ్ల నిర్మాణం మహారాష్ట్రలో జరిగిన విధంగా జరగాలని సూచించడం జరిగిందన్నారు. వెంటనే సీఎం అధికారులను ఆదేశించడం జరిగిందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం హామ్ పథకం కింద పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మాణం చేపట్టడానికి పూనుకుందన్నారు. అదేవిధంగా పశు వైద్యధికారి విఠల్ పనితీరును అభినందించి, శాలువాతో



సత్కరించారు. వచ్చే సంవత్సరం ఇక్కడే పది లక్షల రూపాయలతో రైతు శిక్షణా కేంద్రం కోసం భవనాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. కుబీర్,బాసర,కల్లూర్ లో పశువైద్యశాల భవనాల నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు చేస్తానని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అదేవిధంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బి గంగాధర్, స్థానిక నాయకులు గాలి రవి, పలు సమస్యలు తెలియజేయడంతో. బాబుల్ గావ్, కమలాపూర్ వెళ్లే రోడ్డుకు త్వరలో నిధులు మంజూరు చేయించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ జిల్లా పశు వైద్యాధికారి బాలిక్ హైమద్, డి. ఇ.రాజేందర్, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్,నాయకులు గాలి రవి భైంసా మండల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి, స్థానిక నాయకులు తాలోడ్ శ్రీనివాస్,రావుల పోశెట్టి, తుమ్మోల్ల దత్తాత్రి,రవి, కాసరోల్ల ప్రవీణ్, గాలి రాజు, భీమ్ రావ్ డోంగ్రే, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వీకరించి తగిన పరిష్కారం చేయాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మార్చి 24: ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల విజ్ఞాపనలు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. సోమవారం పలు సమస్యలపై (131) అర్జీలు రావడం జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు 20,370 అర్జీలు రాగా, ఆయా అధికారులు పరిశీలించి 19,567 అర్జీలను పరిష్కరించడం, చర్యలు తీసుకోవడం జరిగిందని, 803 అర్జీలు పెండింగులో ఉన్నాయని, వాటిని వచ్చే వారం లోగా పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా పెండింగులో ఉన్న ధరణీ దరఖాస్తులను పరిశీలించి డిస్పోజ్ చేయాలని తహసీల్దార్లు, ఆర్డీఓ లను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సిద్ధంగా ఉంటే వెంటనే మార్క్ అవుట్ ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పరిశీలించాలని, ఎంపీడీఓ లు, ఎంపీఒ లు పర్యవేక్షించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డుల కొరకు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని రెవిన్యూ ఇన్స్పెక్టర్ ద్వారా, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వాటిని ఎంపీడీఓ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ లు విచారణ చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ వీణ, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ ఉద్యోగులకు లలిత హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం %-% విశేష స్పందన






నిర్మల్, భారత శక్తి ప్రతినిధి,మార్చి 24: నిర్మల్ జిల్లా పెంబీ అటవీ శాఖ ఉద్యోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, లలిత మల్టి స్పెషాలిటీ హాస్పిటల్, నిర్మల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై వైద్య సేవలను పొందారు.

::నాణ్యమైన వైద్య సేవలు %-% ఉచిత చికిత్స, మందుల పంపిణీ::

ఈ శిబిరంలో బీపీ, షుగర్, హృదయ, కిడ్నీ, నాడీ సంబంధిత పరీక్షలు, ఆర్థోపెడిక్ చికిత్సలు, స్కిన్, జనరల్ హెల్త్ చెకప్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. నిపుణులైన డాక్టర్లు ప్రత్యక్షంగా పరీక్షించి, ఆరోగ్య సూచనలు అందించారు.

::ఉద్యోగుల హర్షం %-% హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు::

ఈ శిబిరం నిర్వహణపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. "ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో మేలుగా ఉంటాయి.

ఉచితంగా పరీక్షలు, చికిత్సలు అందించిన లలిత హాస్పిటల్ కు మా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని అన్నారు.సామాజిక సేవలో ముందున్న లలిత హాస్పిటల్లలిత మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ ప్రతినిధులు మాట్లాడుతూ, "సామాజిక బాధ్యతగా ఆరోగ్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, అటవీ శాఖ అధికారులు కృషి ప్రశంసనీయమైనది. భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఉద్యోగులు ఆకాంక్షిస్తున్నారు.

# జాతీయస్థాయి షటిల్ క్రీడల్లో గడ్డం కేశవమూర్తి అత్యుత్తమ ప్రతిభ

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మార్చి24:గోవాలో ఐదు రోజులపాటు జరిగిన నలభై ఏడవ భారత మాస్టర్స్ (వెటరన్) నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల్లోహనుమకొండ జేఎన్ఐఎస్ క్రీడాకారుడు, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి అత్యుత్తమ ప్రతిభ వెటరన్ విభాగం 55 ప్లస్ లో ఆయన గుజరాత్ , రాజస్థాన్ , జట్టు క్రీడాకారులను సునాయాసంగా ఓడించారు. జాతీయస్థాయి మెయిన్ డ్రాలో ప్రవేశించి ఝూర?ండ్ జట్టు క్రీడాకారులపై 21-13, 21-11 స్కోరుతో విజయం సాధించారు. ఆరుపదుల వయసులో అద్భుత ఆటతో అందరిని ఆకట్టుకున్న గడ్డం కేశవమూర్తికి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ( బాయ్) జాతీయ ప్రధాన కార్యదర్శి సందీప్ , చీఫ్ కోచ్ త్రిలోక్ శుక్ల ప్రశంసా పత్రం అందజేశారు.గోవాలో జరిగిన ఈ పోటీల్లో వరంగల్ జిల్లా నుంచి 18 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. టీ బి ఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో 55 ప్లస్ షటిల్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ క్రీడాకారులు గడ్డం కేశవమూర్తి, కొత్తగట్టు సుధాకర్,కొలుగూరి ప్రభాకర్ రావు, పీచు రాజిరెడ్డి, కోట రమణారెడ్డి, పూజారి విజయకుమార్, పొరిక విజయ్ కుమార్, కోమాకుల మధుకర్, పడాల రాజు ప్రసాద్, ఎండ్ల బిక్షపతి,సుద్దాల సంపత్, వీసం మహేందర్రెడ్డి తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు. జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గడ్డం కేశవమూర్తి,




కొత్తగట్టు సుధాకర్ లను బొద్ధి రెడ్డి ప్రభాకర్ రెడ్డి తోపాటు,షటిల్ కోచులు కూరపాటి రమేష్, మాడిశెట్టి శ్రీధర్ , సహచర క్రీడాకారులు వైవి రాజేందర్ , చల్ల రాజు , విక్రం రెడ్డి, , గుడి దేవేందర్ రెడ్డి, కట్ల శ్రీనివాస్ క్రీడాకారులందర్నీ అభినందించారు. గోవాలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి మెరిటేరియస్ సర్టిఫికెట్లు సాధించడం పట్ల టీ బి ఏ అభినందనలు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ ,టి యు డబ్ల్యూ జే వరంగల్ జిల్లా, అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ తోపాటు,పలువురు జర్నలిస్టులు కేశవమూర్తిని అభినందించారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం: వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పడిగెల భూషణ్.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 24: నిర్మల్ జిల్లా కడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరమ్మ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి సీతక్క ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ పడిగెల భూషణ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత, అలాగే 42 శాతం బీసీలకు రిజర్వేషన్ బిల్లు శాసనసభలో ఆమోదింపజేసి దేశానికి మార్గం చూపిన సందర్భంగా ప్రజా ప్రభుత్వనికి ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తరి శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు యాదగిరి, నారాయణ నాయకులుకొండపురం లక్ష్మన్, బొడ్డు గంగన్న, ముస్కు



రాజు, లచ్చన్న, కోల శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, గాండ్ల శేఖర్, బబ్లు, రహీం తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో సంవత్సరమెల్ల పాదయాత్ర చేపట్టాలి:సి డబ్ల్యూ సి సభ్యులు చందర్ రెడ్డి



కరీంనగర్, మార్చి 24(భారత శక్తి):భారత రాజ్యాంగ పరిరక్షణపై ప్రతి పౌరుడికి వివరించి, అందుకే జై బాపు, జైబిం, జై సంవిధాన నినాదంతో సంవత్సరం వరకు గ్రామ పాదయాత్ర చేపట్టాలని సి దబ్ల్యూ సి మెంబర్, ఏ ఐ సి సి కార్యదర్శి వంశి చందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ డిసిసి కార్యాలయం లో జిల్లా కాంగ్రెస్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ సమన్వయకర్త రుద్ర సంతోష్ సమావేశానికి విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ఎల్ఈడి స్క్రీన్ మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ వివరించారు. అలాగే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,, సమన్వయకర్తలు నమిండ్ల శ్రీనివాస్, ఏఐసిసి ఆదేశాల మేరకు గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని, జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపడానికి ప్రణాళిక రూపొందిస్తామని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం సిడబ్ల్యుసి మెంబర్, ఏఐసీసీ సెక్రెటరీ చల్లా వంశీ చందర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి కష్టంతోనే పార్టీ అధికారంలోకి వచ్చిందనీ, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా తెలంగాణ మొదటి స్థానంలో ఉండేదనీ గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ప్రారంభించిన డిజిటల్ మెంబర్షిప్ లో దాదాపు 42లక్షల సభ్యత్వం చేసి తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని చెప్పారు.బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశం మొత్తంలో అత్యధికంగా సంతకాల సేకరణ చేసిన తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో మన తెలంగాణ ప్రథమ స్థానంలో ఉండాలాన్నారు.అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పటికీ అనుమతి తీసుకొని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం పార్టీ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప విషయమన్నారు.దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ ఏఐసీసీ అధ్యక్షులుగా పదవి చేపట్టి 100 ఏండ్లు పూర్తినయినందువల్ల ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెు మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమాన పరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై బాపు జై భీమ్ కార్యక్రమం చేపడుతున్నామని, పార్టీ శ్రేణులు గాంధీ అభిమానులు పెద్ద ఎత్తున రాజ్యంగా పరిరక్షణ పాదయాత్ర చేపట్టి ప్రతి పౌరునికి రాజ్యాంగం, ప్రజాస్వామ్యం గురించి వివరించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందనీ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజెప్పాలనీ, కార్యకర్తలకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి అవకాశాలు వస్తాయని, ఫలితాలు రావాలంటే ఈ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని చక్కగా ఉపయోగించుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమానికి సంబంధించి బెల్గం లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.జిల్లా స్థాయిలో కార్యక్రమం పూర్తి చేసుకొని మండల స్థాయిలో ఉగాది రంజాన్ లోపల మండల వార్డు డివిజన్ స్థాయిలో కార్యక్రమం చేయుటకు రూపకల్పన చేసుకోవాలనీ చెప్పారు.మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి ఆ వివరాలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు అందజేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ కట్టిన ఇందిరమ్మ ఇల్లు లేని ఊరులేదు, అంబేద్కర్ విగ్రహం లేని ఊరు ఉండదనీ చెప్పారు.పిసిసి అందజేసే కిట్ లో భారత రాజ్యాంగ పుస్తకం ఉంటుందనీ,ప్రతిజ్ఞ ను గ్రామీణ ప్రాంతాలలో పౌరాల చేత చెపించాలనీ, వారికి పిసిసి ఇచ్చిన కర ప్రతులను అందజేసి వివరించాలన్నారు.ఒక చేతిలో గాంధీ చిత్ర పటం, అంబేద్కర్ చిత్ర పటం, కాంగ్రెస్ జెండాతో ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి పాదయాత్ర చేపట్టాలనీ పిలుపునిచ్చారు. ఒక గ్రామంలో పాదయాత్ర చేపట్టిన వారు మరొక గ్రామంలో పాదయాత్ర చేసే వారికి ఇవి అందజేయాలి. గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, చివరగా జాతీయ స్థాయిలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమ విజయవంతం కోసం కష్టపడ్డ వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశానికి హాజరు కాని మండల కాంగ్రెస్ అధ్యక్షులకు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులకు, షోకాజ్ నోటీసులు జరిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అరపెల్లి మోహన్, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, అర్బన్ బ్యాంకు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యాప్రసన్న రెడ్డి, నాయకులు బొమ్మ శ్రీరామ్, పులి ఆంజనేయులు గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, మునిగంటి అనిల్, మడుపు మోహన్, కొరివి అరుణ్ కుమార్ లు పాల్గొన్నారు.

# యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలి:కాంగ్రెస్ నాయకుడు, అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, మార్చి 24(భారత శక్తి):యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలని కాంగ్రెస్ నాయకుడు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 94 వ వర్ధంతి వేడుకలు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజలకు వాక్ స్వాతంత్రమే కాకుండా, ఆర్థిక సామాజిక రాజకీయ స్వాతంత్ర్యంతో కూడిన సమానత్వం రావాలని భగత్ సింగ్ కోరుకున్నాడన్నారు. ఆయన రచనలు నేటి యువతరం అధ్యయనం చేయాలని పేర్కొన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న రాజగురు, సుఖదేవ్ లాంటి యువతరాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత అవినీతి రహితమైన రాజకీయాల్లోకి రావాలన్నారు.

# రోహిత్ మాటలకు ఆశ్చర్యపోయా.. తర్వాత అర్థమైంది: రమణ్‌దీప్




కేవలం జట్టులోని సభ్యుల బలాలను నమ్ముకోవడవే కాకుండా.. ప్రత్యర్థి పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనాలు వేసి వ్యూహాలు మార్చేవాడు గొప్ప నాయకుడిగా మారతాడు. ఈ విషయంలో రోహిత్ శర్మ )కు తిరుగులేదు. ముంబయి ఇండియన్స్‌కు ఐదు టైటిళ్లను అందించిన కెప్టెన్‌గా చరిత్రలో నిలిచిపోయాడు. ప్రస్తుతం ముంబయి సారథ్యం లేకపోయినా భారత జట్టుకు మాత్రం నాయకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. రోహిత్ కెప్టెన్సీలో ముంబయికి ఆడిన ఆల్‌రౌండర్ రమణ్‌దీప్ సింగ్ ఇప్పుడు కేకేఆర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. గతంలో తనకు ఎదురైన అనుభవం గురించి ఓ పాడ్‌కాస్ట్‌లో రమణ్ వెల్లడించాడు. రోహిత్‌లోని అసలైన నాయకుడు బయటకొచ్చాడని గుర్తు చేసుకున్నాడు. ఎంఎస్ ధోనీ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు తన చేతికి బంతినిచ్చాడని పేర్కొన్నాడు.

"నా బ్యాటింగ్ నైపుణ్యంపై నాకు నమ్మకం ఉంది. ఐపీఎల్‌లో (2022 సీజన్) తొలిసారి బౌలింగ్ చేసే అవకాశం వచ్చింది. అప్పటి వరకు నాకు ఇలాంటి మెగా లీగ్‌లో ఆడిన అనుభవం లేదు. అసలేం జరుగుతుందో కూడా తెలియదు. బ్యాటర్లకు మంచి రోజైతే వారిని ఆపడం చాలా కష్టం. నేను బౌలింగ్‌కు వచ్చినప్పుడు ధోనీ క్రీజ్‌లో ఉన్నాడు. నాకు బంతినిస్తూ రోహిత్ 'ధోనీ నిన్ను కొట్టాలని అనుకుంటున్నా' అని అన్నాడు. అదేంటి బౌలర్‌తో ఇలా ఎవరైనా అంటారా? అని అనుకొన్నా. కానీ, అప్పటికే సీఎస్కే ఏడు వికెట్లను కోల్పోయింది. వారు మా బౌలింగ్‌లో హిట్టింగ్ చేయడానికి ప్రయత్నిస్తే ఔట్ చేసేందుకు అవకాశం దొరుకుతుంది. అప్పుడు మేం గెలిచేందుకు ఆస్కారం ఉంటుందనేది ప్లానింగ్. రోహిత్ ఈ విషయం చెప్పడంతో అర్థమైంది. గొప్ప కెప్టెన్ మాత్రమే ఇలాంటి స్వేచ్ఛ ఇవ్వగలడు. అందుకే రోహిత్ అసలైన లీడర్'' అని రమణ్‌దీప్ ( వెల్లడించాడు.

అలా గెలిచారు...

వర్షం కారణంగా మ్యాచ్‌ను 16 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్కే 97 పరుగులు చేసింది. ధోనీ (36లి) టాప్ స్కోరర్. ఇన్నింగ్స్‌లో 14వ ఓవర్‌ను రమణ్‌దీప్ వేశాడు. కేవలం ఐదు పరుగులే ఇచ్చి వికెట్ తీశాడు. అనంతరం లక్ష్య ఛేదనలో ముంబయి 14.5 ఓవర్లలో ఐదు వికెట్లను నష్టపోయి 103 పరుగులు చేసి విజయం సాధించింది.



# నా తమ్ముడు కట్టప్పనా.. దీపక్ చాహర్ సోదరి పోస్ట్ వైరల్

: ఐపీఎల్ లో కొన్నేళ్ల పాటు చెన్నై సూపర్‌కింగ్స్ తరఫున ప్రాతినిధ్యం వహించిన ఫాస్ట్ బౌలర్ దీపక్ చాహర్ ఈ సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌కు ఆడుతున్న సంగతి తెలిసిందే. ఆదివారం ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ జరగ్గా.. ముంబయిపై చెన్నై నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. అయితే, ఈ మ్యాచ్ సందర్భంగా దీపక్ చాహర్ పై వచ్చిన మీమ్స్‌ను అతడి సోదరి మాలతి ఇన్‌స్టాలో షేర్ చేసింది. అందులో తన సోదరుడిని 'కట్టప్ప'తో పోల్చినట్లు ఉండటంపై ఆమె నవ్వులు చిందించింది. ఆ మీమ్‌లో ముంబయి జెర్సీతో ఉన్న దీపక్ ఫొటో కింద.. బాహుబలి సినిమాలో ప్రభాస్‌ను కట్టప్ప వెన్నుపోటు పొడిచిన సీన్ ఉంది. దీన్ని షేర్ చేసిన ఆమె నవ్వుతున్న ఎమోజీలను జత చేసింది.

ధోనీని స్లెడ్జ్ చేయబోయి..

ఇక, నిన్నటి మ్యాచ్‌లో మరో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. చెన్నై ఇన్నింగ్స్ సమయంలో బ్యాటింగ్‌కు వచ్చిన ధోనీపై దీపక్ చాహర్ సరదాగా స్లెడ్జింగ్ చేయబోయాడు. అతడికి చాలా దగ్గరగా ఫీల్డింగ్ చేస్తానన్నాడు. ధోనీ.. ధోనీ అంటూ చప్పట్లు కొట్టాడు. మ్యాచ్ గెలిచిన అనంతరం ధోనీ దాన్ని గుర్తుచేసుకుంటూ చాహర్‌ను బ్యాట్‌తో కొట్టినట్లుగా జోక్ చేశాడు.

2018 నుంచి చెన్నై సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించిన దీపక్ చాహర్‌ను గతేడాది వేలానికి ముందు ఆ జట్టు రిటైన్ చేసుకోలేదు. దీంతో అతడు వేలంలోకి వచ్చాడు. ఈ ఫాస్ట్ బౌలర్ కోసం చెన్నై గట్టిగా పోరాడినా.. ముంబయి ఇండియన్స్ (%వీబఎఝఱ ×అఇఖఱఅం%) రూ.9.25 కోట్లకు సొంతం చేసుకుంది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో దీవక్ బ్యాట్‌తో రాణించాడు. ముంబయి ఇన్నింగ్స్ ఆఖర్లో అతడు (28 నాటౌట్‌బీ 15 బంతుల్లో 2ఐ4, 2ఐ6) బ్యాట్ ఝుళిపించడంతో ఆ జట్టు పోరాడే స్కోరు చేయగలిగింది. ఆ తర్వాత బౌలింగ్‌లోనూ 2 ఓవర్లలో 18 పరుగులిచ్చి ఒక వికెట్ పడగొట్టాడు.

# నమ్మకం ముఖ్యం.. విరాట్‌కు పంపిన మెసేజ్‌పై ధోనీ ఆసక్తికర వ్యాఖ్యలు



: మూడేళ్ల కిందట భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి ( ఫామ్ కోల్పోయి తీవ్రంగా ఇబ్బందిపడ్డాడు. టీ20 సారథ్యం వదిలేశాడు. ఆ తర్వాత వన్డే, టెస్టు కెప్టెన్సీని కోల్పోయాడు. ఆ సమయంలో ఎంఎస్ ధోనీ మాత్రమే తనకు మద్దతుగా నిలిచాడని పలు సందర్భాల్లో విరాట్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ధోనీ ఒక్కడే తనకు టెక్ట్స్ మెసేజ్ చేశాడని గుర్తుచేసుకున్నాడు. అయితే, అదేంటనేది కోహ్లి వెల్లడించలేదు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ధోనీ ఎదుట ఇదే ప్రశ్న ఎదురైంది. ఆ సందేశం ఏంటని ధోనీని ప్రశ్నించగా.. అతడు మాత్రం చెప్పనంటూ బదులిచ్చాడు. ఇలాంటి విషయాల్లో నమ్మకం అత్యంత కీలకపాత్ర పోషిస్తుందని వ్యాఖ్యానించాడు.

"నేను కేవలం మా అనుబంధం పైనే మాట్లాడుతా. ఆ రోజు చేసిన మెసేజ్ గురించి కాదు. దానిని అలా ప్రైవేటుగానే ఉంచాలని అనుకుంటా. అప్పుడే ఇతర క్రికెటర్లు ఎవరైనా సరే ఎలాంటి సంకోచం లేకుండా నాతో తమ మనసులోని మాటను చెప్పగలరు. 'నాతో ఏం చెప్పినా ఫర్వాలేదు. బయటకు వెళ్లదు. మూడో వ్యక్తికి తెలియకుండా ఉంటుంది' అని వారు భావిస్తారు. ఇక్కడ నమ్మకం అనేది చాలా ముఖ్యం. మరీ ముఖ్యంగా ఎవరైతే మనతో ఇప్పుడు ఆడకపోయినా.. ఎప్పుడూ ఆడే అవకాశం లేకపోయినా సరే, భవిష్యత్తులో ఏదొక సాయం అవసరం కావచ్చు. అది క్రికెట్ అయినా సరే జీవితం గురించైనా సరే. అందుకే, వ్యక్తిగతంగా మాట్లాడుకున్న వాటిని అలాగే ఉంచుదామనుకుంటా" అని ధోనీ వెల్లడించాడు.

నిజాయతీగా అభిప్రాయం చెబుతా..

"విరాట్ కోహ్లి కెరీర్ ఆరంభం నుంచి నాతో ఆడాడు. కేవలం 40 లేదా 50 కొడితే చాలు అని సంతృప్తిపడే వ్యక్తి కాదు. సెంచరీ చేయడంతోపాటు చివరివరకూ క్రీజ్‌లో ఉండాలనుకొనే క్రికెటర్. మొదట్నుంచి ఇదే పరుగుల దాహంతో ఉండేవాడు. బ్యాటింగ్‌లో చాలా వేగంగా మెరుగయ్యాడు. ఫిట్‌నెస్ విషయంలో అద్భుతం. ఎప్పుడూ ఇలానే ఉండాలనుకుంటాడు. నా దగ్గరకు వచ్చి 'ఇంకేమైనా డిఫరెంట్‌గా చేయాలా?' అని అడుగుతాడు. చాలా విషయాలు మాట్లాడుకుంటాం. ఎప్పుడూ నిజాయతీగా నా అభిప్రాయం చెబుతా. అందుకే, మా ఇద్దరి మధ్య అనుబంధం పెరిగింది. ఎప్పుడైతే ఇలా మాట్లాడుకుంటారో.. వారు త్వరగానే స్నేహితులవుతారు. నేను ఇప్పటికీ మా మధ్య ఓ లైన్ ఉందని భావిస్తా. సీనియర్, జూనియర్ అవ్వొచ్చు. కానీ, ఇప్పటికీ వేం స్నేహితులుగా కొనసాగుతున్నాం. ఇప్పుడు మేమిద్దరం సారథులం కాదు. ఏదైనా మ్యాచ్‌లప్పుడు మాట్లాడుకొనేందుకు అదనపు సమయం మాకు దొరుకుతుంది" అని ధోనీ తెలిపాడు.

రుతురాజ్ కెప్టెన్సీపై..

"టోర్నీ ఆరంభం ముందే రుతురాజ్‌కు సూటిగా చెప్పా. నేను ఏదైనా సలహా ఇచ్చినా దానిని ఫాలో కావాల్సిన అవసరం లేదు. చాలామంది నేనే వెనకుండి నిర్ణయాలు తీసుకుంటానని అనుకుంటారు. ఇక్కడ నిజమేంటంటే.. 99 శాతం నిర్ణయాలు రుతురాజ్‌వే. బౌలింగ్‌లో మార్పులు, ఫీల్డింగ్ ప్లేస్‌మెంట్.. వంటి వాటిల్లో అతడిదే తుది నిర్ణయం. నేను కేవలం ఏమైనా సాయం చేయమంటేనే చేస్తా. ఆటగాళ్లను హ్యాండిల్ చేయడంలో అద్భుతంగా పనిచేస్తున్నాడు" అని ధోనీ వ్యాఖ్యానించాడు.



# జోఫ్రా ఆర్చర్ ఖాతాలో చెత్త రికార్డు.. రేసిజం వివాదంలో హర్భజన్ సింగ్

కొన్నేళ్ల విరామం తర్వాత ఐపీఎల్‌లో అడుగుపెట్టిన ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ తొలి మ్యాచ్‌లోనే చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఆదివారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ రాజస్థాన్ బౌలర్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈక్రమంలో కామెంటేటర్‌గా వ్యవహరించిన టీమ్‌ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ( చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ఆర్చర్ ( )ను 'కాలీ ట్యాక్సీ'తో పోల్చడంపై నెటిజన్లు మండిపడుతున్నారు.

18వ ఓవర్‌లో ఆర్చర్ వేసిన బౌలింగ్‌లో హైదరాబాద్ ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ వరుసగా బౌండరీలు బాదాడు. ఆ సమయంలో కామెంట్రీ చేస్తున్న భజ్జీ.. "లండన్‌లో కాలీ (నలుపు రంగు) ట్యాక్సీల మీటర్ల మాదిరిగానే.. ఆర్చర్ మీటర్ ఈ రోజు పెరుగుతూనే ఉంది'' అంటూ వ్యాఖ్యానించాడు. ఇదికాస్తా వివాదాస్పదంగా మారింది. అతడు జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడంటూ నెటిజన్లు ఆరోపిస్తున్నారు. కామెంట్రీ ప్యానెల్ నుంచి హర్భజన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆరోపణలపై భజ్జీ నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు.

తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ చేతిలో రాజస్థాన్ ఓటమి చవిచూసింది. ఈ మ్యాచ్‌లో 4 ఓవర్లు వేసిన ఆర్చర్ ఏకంగా 76 పరుగులు ఇచ్చాడు. గతేడాది గుజరాత్ బౌలర్ మోహిత్ శర్మ (73) పేరిట ఉన్న రికార్డును దాటి.. ఓ ఐపీఎల్ మ్యాచ్‌లో అత్యధిక పరుగులు సమర్పించుకున్న బౌలర్‌గా మారాడు.

# మైదానంలో తమీమ్ ఇక్బాల్‌కు గుండెపోటు.. పరిస్థితి విషమం..

%ఢాకా: బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఢాకా ప్రీమియర్ డివిజన్ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో అతడికి గుండెపోటు రావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తమీమ్ పరిస్థితి క్లిష్టంగానే ఉందని, వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చీఫ్ ఫిజీషియన్ దేబాశీష్ చౌధురి వెల్లడించారు. తమీమ్‌కు యాంజియోప్లాస్టీ చేసినట్లు వైద్యులు చెప్పారు. 'తమీమ్ ప్రాణాపాయ స్థితి నుంచి బయటికి వచ్చాడు. అతనికి గుండెపోటు వచ్చింది. మేము యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ చేశాం. ప్రస్తుతం అతను అబ్జర్వేషన్‌లో ఉన్నాడు. తమీమ్ వేగంగా కోలుకునేందుకు వైద్య బృందం కృషిచేస్తోంది' అని వైద్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# భవిష్యత్తులో ఆ రికార్డే టార్గెట్: ఇషాన్ కిషన్

తొలి మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ గత రికార్డును బద్దలు కొట్టాలని భావించింది. మ్యాచ్ ముగిసిన తర్వాత ఈ విషయాన్ని సెంచరీ హీరో ఇషాన్ కిషన్ స్వయంగా వెల్లడించాడు. "మ్యాచ్ మధ్యలో వాటర్ బాటిల్‌తో ఒకరు మైదానంలోకి వచ్చారు. 'ఈసారి మనం రికార్డు స్కోర్ (287)ను దాటాలి' అని అన్నారు. వారు దానిని లక్ష్యంగా పెట్టుకొన్నారా..? ఇంకేమైనానా అన్న విషయం తెలియదు. కానీ, మనం ఏదైనా లక్ష్యాన్ని సాధించలేనప్పుడు.. దానికోసం మరోసారి ప్రయత్నం చేయాలనిపిస్తుంది. ఆ లక్ష్యాన్ని మేము రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో సాధించలేదు. రానున్న రోజుల్లో వేం పుంజుకోవడానికి అదే గోల్ అవుతుంది. మాకు మంచి ఆరంభం వచ్చినప్పుడు రికార్డు స్కోర్ సాధించడానికి యత్నిస్తాం'' అని పేర్కొన్నాడు.

నాడు మొదటి కాల్ అభిషేక్ శర్మకే ..

వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేయగానే.. తొలుత మొబైల్ తీసి అభిషేక్ శర్మకు ఫోన్ చేసినట్లు ఇషాన్ కిషన్ వెల్లడించాడు. "నాడు ఫోన్ చేసిన వెంటనే.. మీరు నా నుంచి ఏం ఆశిస్తున్నారు. నేనొచ్చి ప్రతి బంతిని బాదాలనా..? అని ప్రశ్నించాను. దానికి అభిషేక్ స్పందిస్తూ.. 'అవును. అదే నీ పని. నువ్వు ఇక్కడికి రావడం.. ప్రతిబంతిని చితక్కొట్టడం. ఈ జట్టులో నువ్వు ఎంజాయ్ చేస్తావని అభిషేక్ చెప్పాడు. నేను ఈ మ్యాచ్‌కు ముందే దానిని ఫీల్ అయ్యాను. నాకు అందిన మెసేజ్ చాలా స్పష్టంగా ఉంది. బంతి కనిపిస్తే.. వీరబాదుడు బాదడమే. మ్యాచ్‌లో ప్రతిక్షణం ఆస్వాదించడం. ఈ టోర్నీ మొత్తం మేము అలానే ఆడనున్నాం. వేము చాలా పటిష్ఠమైన స్థితిలో ఉన్నా సరే.. ప్రతి మ్యాచ్‌లో అలానే ఆడతాము'' అని ఇషాన్ వెల్లడించాడు.

బీసీసీఐ కాంట్రాక్టుపై..

ఈసందర్భంగా బీసీసీఐ కాంట్రాక్టు నుంచి తొలగించడంపై ఇషాన్‌ను ప్రశ్నించగా.. సానుకూల దృక్పథంతో స్పందించాడు. "పరిస్థితి ఏదైనా సరే.. చెడు గురించి ఆలోచించే వ్యక్తిని కాదు. వర్తమానంలో జీవిస్తాను. బాగా ఆడటం




# సెల్లర్లకు అమెజాన్ గుడ్‌న్యూస్..
# ఆ ఉత్పత్తులపై జీరో కమీషన్

ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్.. తమ వేదికపై ఉత్పత్తులు విక్రయించే చిన్న విక్రేతలకు గుడ్‌న్యూస్ చెప్పింది. 135 కేటగిరీలకు చెందిన రూ.300 కంటే తక్కువ విలువ కలిగిన 1.2 కోట్ల ఉత్పత్తులకు సెల్లర్ ఫీజును (రిఫరల్ ఫీజు) రద్దు చేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఏప్రిల్ 7 నుంచి ఇది అమల్లోకి రానుంది. ఇప్పటివరకు తమ వేదికను ఉపయోగించుకొని ఉత్పత్తులు విక్రయించినందుకు గానూ సెల్లర్ల నుంచి అమెజాన్ కమీషన్ తీసుకుంటుంది. ఈ మొత్తం కేటగిరీని బట్టి 2 శాతం నుంచి 16 శాతం వరకు ఉంటుంది. అమ్మకం ధర ఆధారంగా ఈ ఫీజును నిర్ణయిస్తుంటుంది.

దీంతోపాటు వెయిట్ హ్యాండ్లింగ్, షిప్పింగ్ ఛార్జీలను సైతం అమెజాన్ తగ్గించింది. ఈజీ షిప్, సెల్లర్ ఫ్లెక్స్ వంటి ఇతర ఫుల్‌ఫిల్‌మెంట్ ఛానెల్స్ ద్వారా చేసే షిప్పింగ్ రేట్లను రూ.77 నుంచి రూ.65కి తగ్గించినట్లు అమెజాన్ తెలిపింది. వెయిట్ హ్యాండ్లింగ్ ఫీజును సైతం కేజీకి రూ.17 వరకు తగ్గిస్తున్నట్లు పేర్కొంది. సెల్లర్ ఎవరైనా ఒకటికంటే ఎక్కువ వస్తువులను షిప్పింగ్ చేసినప్పుడు రెండో వస్తువుపై 90 శాతం వేర సెల్లింగ్ ఫీజును ఆదా చేసుకోవచ్చని అమెజాన్ ఓ ప్రకటనలో తెలిపింది.

కొత్త ఫీజు విధానంలో 'రెండు కొంటే 10 శాతం తగ్గింపు' వంటి ఆఫర్లను ప్రకటించడం ద్వారా సెల్లర్లు ఎక్కువ ఆదా చేసుకోవడం వీలుపడుతుందని అమెజాన్ తెలిపింది. తక్కువ ధరకు, మరిన్ని ఉత్పత్తులను విక్రయించుకోవడానికి వీలుగా తమ వేదికను తీర్చిదిద్దే ఉద్దేశంతో ఫీజు విధానంలో మార్పులు చేపట్టినట్లు అమెజాన్ ఇండియా డైరెక్టర్ అమిత్ నందా తెలిపారు. చిన్న విక్రేతలకు ఇది ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. 2024 సెప్టెంబర్‌లోనూ 59 రకాల ఉత్పత్తులపై సెల్లర్ ఫీజును 3 నుంచి 12 శాతం మేర తగ్గించింది.

# గ్రోక్ 3లో ఎడిట్ ఇమేజ్ ఫీచర్..
# చిటికెలో నచ్చినట్టుగా ఫొటో



స్పేస్‌ఎక్స్ అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలోని సంస్థలు సరికొత్త ఆవిష్కరణలతో యూజర్లను ఎప్పుడూ ఆశ్చర్యపరుస్తుంటాయి. ఇప్పటికే కృత్రిమ మేధ ( అంకుర సంస్థ 'ఎక్స్‌ఏఐ ( గ్రోక్ 33) సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చిన ఆయన.. తాజాగా దానిలో కొత్త ఫీచర్‌ని జత చేశారు. అదే 'ఎడిట్ ఇమేజ్'. మీకు కావల్సిన విషయాన్ని టెక్ట్స్ రూపంలో ఇమేజ్‌లో తక్షణమే మార్పులు చేసి అందిస్తుంది.

గ్రోక్ 3 తో ఎడిట్ ఇమేజ్ ఆప్షన్ అందుబాటులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వీడియోను ఎలాన్‌మస్క్ స్వయంగా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. గ్రోక్ 3 అకౌంట్‌ని లాగిన్ అయ్యాక సెర్చ్ బార్ కింద డీప్‌సెర్చ్, థింక్ అని రెండు ఆప్షన్లు కనిపిస్తాయి. దాని పక్కనే కొత్తగా ఎడిట్ ఆప్షన్‌ను జత చేశారు. ఈ %జుఎఙ్ ×ఎ-ఖఙ్రవ% ఆప్షన్‌ను ఎంచుకొని మీకు ఎలాంటి మార్పులు కావాలో దానికి సంబంధించిన టెక్ట్స్ అందిస్తే చాలు. వెంటనే చిత్రాన్ని మార్చి పంపుతుంది. దీంతో మీకు నచ్చినట్టుగా ఫొటోలను మీరే ఎడిట్ చేసుకోవచ్చన్నమాట. ప్రస్తుతం డెస్క్‌టాప్‌లో గ్రోక్3 వినియోగిస్తున్న వారికి దాదాపుగా ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. త్వరలోనే అందరికీ రోలవుట్ కానుంది.



# ఆరో రోజూ అదే జోరు..
# ఇంట్రాడేలో సెన్సెక్స్ 78వేల పైకి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ స్టాక్స్ సూచీలను ముందుండి నడిపించాయి. దీంతో వరుసగా ఆరో ట్రేడింగ్ సెషన్‌లోనూ సూచీలు భారీగా లాభపడ్డాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా లాభపడడంతో చాలా రోజుల తర్వాత మళ్లీ 78 రోజుల మార్కును అందుకుంది. నిఫ్టీ 23,700 స్థాయిని దాటింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలోని కంపెనీల మార్కెట్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్ల మేర పెరిగి రూ.418 లక్షల కోట్లకు చేరింది. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు సైతం ఒక శాతం మేర లాభపడ్డాయి.

సెన్సెక్స్ ఉదయం 77,456.27 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,905.51) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 78,107.23 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1078.87 పాయింట్ల లాభంతో 78వేలకు కాస్త దూరంలో 77,984.38 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 23,700 పాయింట్ల మార్కును దాటింది. చిరికి 307.95 పాయింట్లు లాభపడి 23,658.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 35 పైసలు బలపడి 85.64కు చేరింది.

సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.54 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3030 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కారణాలు ఇవే..

గత కొన్ని నెలలుగా విదేశీ సంస్థాగత మదుపర్లు అమ్మకాలకు దిగడంతో మార్కెట్లు తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నాయి. గత మూడు నాలుగు సెషన్లుగా నెట్ బయ్యర్లుగా నిలుస్తుండడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. శుక్రవారం పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు దాదాపు రూ.7,470 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.

అమెరికాలో బాండ్ల రాబడి తగ్గుముఖం పట్టడం కూడా మన మార్కెట్లకు పాజిటివ్‌గా మారింది. అమెరికాలో పదేళ్ల ట్రెజరీ రాబడులు ఫిబ్రవరితో పోలిస్తే 40 బేసిస్ పాయింట్లు క్షీణించి 4.28 శాతానికి చేరాయి. దీంతో భారత్ వంటి వర్ధమాన మార్కెట్లవైపు విదేశీ మదుపర్లు దృష్టి సారిస్తున్నారు.

గతేడాది అక్టోబర్ నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు తగ్గుముఖం పడుతూ వస్తున్నాయి. ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ గరిష్ఠాల నుంచి దాదాపు 14 శాతం వేర క్షీణించగా.. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు 20 శాతం మేర పతనమయ్యాయి. ఇదీ కూడా కొనుగోళ్ల మద్దతుకు మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

# ఫోన్ కొనేటప్పుడు ఈ సంఖ్య చూడాలా?

స్మార్ట్‌ఫోన్ కొనుగోలు సమయంలో ఒకప్పుడు కెమెరా ఎంత? బ్యాటరీ ఎన్ని రోజులు వస్తుంది? వంటి వివరాలు ఆరా తీసేవారు. ఈ మధ్యకాలంలో ఫలానా ఫోన్ గేమింగ్‌కు పనికొస్తుందా? ప్రాసెసర్ సరిపోతుందా? వంటి విషయాలు చూస్తున్నారు. ఈ క్రమంలో మనకు ఆంటుటు స్కోరు అనే పదం బాగా వినిపిస్తూ ఉంటుంది. దీన్ని ఆధారంగా చేసుకొని మొబైల్ కొనేవారూ ఉంటున్నారు. దీంతో మొబైల్ కంపెనీలు సైతం అత్యధిక స్కోరు తమదేనంటూ ఊదరగొడుతుంటాయి. ఇంతకీ ఏమిటీ ఆంటుటు స్కోరు? దీన్ని ఎలా కొలుస్తారు? దీని వల్ల ఉపయోగం ఏమిటి?

స్మార్ట్‌ఫోన్‌లు లేదా ట్యాబ్‌లెట్ సామర్థ్యాన్ని కొలిచే ఓ బెంచ్‌మార్క్ ఇండెక్సుల్లో ఈ %ూాఅుబుబ% స్కోర్ ఒకటి. దీంతో పాటు గీక్‌బెంచ్, 3డీ మార్క్ వంటివీ అందుబాటులో ఉన్నాయి. కానీ, ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువగా దీన్ని ప్రామాణికంగా తీసుకుంటూ ఉంటారు. ఫోన్ వేగం గ్రాఫిక్స్ , ర్యామ్ , యూజర్ ఎక్స్‌పీరియన్స్ వాటిని పరీక్షించి డివైజ్ సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. వీటన్నింటి ఫలితాల్ని కలిపి ఒక సంఖ్య రూపంలో ఇస్తారు. దాన్నే ఆంటుటు స్కోరుగా పేర్కొంటారు.

స్కోరును బట్టి వేగం

ఈ స్కోర్ ఎంత ఎక్కువ ఉంటే మొబైల్ అంత శక్తివంతమైందని, వేగంగా పనిచేస్తుందని అర్థం. ఉదాహరణకు 4,00,000 స్కోరు ఉన్న ఫోన్ కంటే 8,00,000 స్కోరు ఉన్నది రెట్టింపు శక్తితో పనిచేస్తుంది. ఎక్కువ యాప్స్ ఓపెన్ చేసినా ఫోన్ హ్యాంగ్ అవ్వదు. పెద్ద పెద్ద ఆన్‌లైన్ గేమ్స్ ఆడేటప్పుడు కూడా ఎలాంటి అవాంతరాలు ఎదురు కావు. ఒకవేళ తక్కువ స్కోరు ఉంటే.. గేమ్స్ ఆడుతుంటే ఫోన్ ఆగిపోవడం, హ్యాంగ్ అవడం, స్క్రీన్ బ్లాక్ అవడం, యాప్ మూసుకుపోవడం లాంటి ఇబ్బందులు ఎదురవుతాయి.

ఎవరికి ఉపయోగం?

మొబైల్‌ని అన్ని రకాలుగా వినియోగించే వారు, గేమింగ్ కోసం వాడాలనుకునేవాళ్లు ఈ %ూాఅుబుబ% స్కోర్‌ను చూడడం బెటర్. కానీ కేవలం కాల్స్ లేదా కెమెరా కోసమే అనుకునేవాళ్లకు దీన్ని పెద్దగా పట్టించుకోనవసరం లేదు. ఎంట్రీ లెవల్ ఫోన్లలో 2,00,000 - 4,00,000 స్కోర్ ఉంటుంది. కాల్స్, మెసేజ్‌లు, సాధారణ యాప్‌ల వినియోగానికి ఇది సరిపోతుంది. మిడ్-రేంజ్ ఫోన్లు 4,00,000 - 7,00,000 స్కోర్‌తో వస్తాయి. మల్టీటాస్కింగ్, గేమ్‌లు ఆడేందుకు ఈ స్కోరు చాలు. ఫ్లాగ్‌షిప్ ఫోన్లలో




700,000 - 15,00,000ం స్కోర్ ఉంటుంది. హై ఎండ్ గేమింగ్, వీడియో ఎడిటింగ్ వంటివాటిని హ్యాండిల్ చేయాలంటే ఈ స్కోరు ఉండాల్సిందే.

ఇలా చెక్ చేయొచ్చు..

అనేది చైనీస్ యాప్. ప్లే స్టోర్‌లో అందుబాటులో లేదు. కంపెనీ అధికారిక వెబ్‌సైట్ నుంచే నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. సంస్థ అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లగానే పైన '%ఛుఅఎఙఅస్త్ర%' ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని ఎంచుకోగానే తాజాగా మార్కెట్లోకి వచ్చన మొబైల్స్ దాని స్కోర్ డిస్‌ప్లే అవుతాయి. ప్రస్తుతం ఐకూ 13,26,98,668 స్కోర్‌తో మొదటి ప్లేస్‌లో ఉంది. మీ ఫోన్ ఎంత స్కోరుందో ఆన్‌లైన్‌లో సెర్చ్ చేసినా దొరుకుతుంది. మార్కెట్లోకి మొబైల్‌ను విడుదల చేసే కంపెనీలు ఈ స్కోరును హైలైట్ చేస్తుంటాయి. పోకో త్వరలో తీసుకురాబోతున్న ఎఫ్7 సిరీస్ ఫోన్లలో 28 లక్షలకు పైగా ఆంటుటు స్కోరుతో వస్తున్నట్లు చెబుతోంది.

నిజమైన స్కోరేనా?

ఏదైనా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు సమయంలో ఈ స్కోరును టెక్ రివ్యూయర్లు ఎక్కువగా ప్రస్తావిస్తుంటారు. గేమ్స్ ఆడేవారు మాత్రమే ఈ స్కోరును పరిగణనలోకి తీసుకుంటే సరిపోతుంది. ఈ స్కోరును ట్యాంపర్ చేసే అవకాశం కూడా లేకపోలేదని టెక్ నిపుణులు చెబుతున్నారు. డివైజ్ ఎక్కువ స్కోరు చేసేలా కంపెనీలు తమ డివైజులను ఆప్టిమైజ్ చేస్తుంటాయని పేర్కొంటున్నారు. ప్రస్తుతం కంపెనీలు చెబుతున్న స్కోర్‌లకు, రియల్‌టైమ్ వేగానికి అద్దంపట్టకపోవచ్చని టెక్ నిపుణులు చెప్తుంటారు.

# బీమాపై జీఎస్టీ 5 శాతం..?

ఆరోగ్య, జీవిత బీమా పాలసీలను జీఎస్టీ నుంచి మినహాయించాలన్న డిమాండ్ చాలా రోజుల నుంచి వినిపిస్తోంది. దీనిపై జీఎస్టీ కౌన్సిల్‌లో పలుమార్లు చర్చించినా నిర్ణయం మాత్రం వాయిదా పడుతూ వస్తోంది. అయితే త్వరలో జరగబోయే సమావేశంలో ఈ పాలసీలపై పన్ను తగ్గించేందుకు జీఎస్టీ కౌన్సిల్) అంగీకరించవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం 18 శాతంగా ఉన్న జీఎస్టీని పూర్తి రద్దుకు బదులు 5 శాతానికి తగ్గించొచ్చని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

"జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలను జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయించడానికి మేం అనుకూలంగా లేం. కానీ పన్ను రేట్లు తగ్గించాలని కోరుకుంటున్నాం. ఈ దిశగా మా నివేదికను సిద్ధంచేశాం. ఇక దీనిపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత జీఎస్టీ కౌన్సిల్‌దే. కొత్తగా ప్రతిపాదించిన 5 శాతం జీఎస్టీ, పాలసీ తీసుకునేవారిపై భారాన్ని తగ్గిస్తుంది" అని మంత్రుల బృందంలోని సభ్యుడొకరు ఓ ఆంగ్లపత్రికకు వెల్లడించారు. మెజార్టీ సభ్యులు పన్ను తగ్గింపును సమర్థిస్తున్నారు. అటు బీమా సంస్థలు సైతం జీఎస్టీ పూర్తి రద్దును వ్యతిరేకిస్తున్నాయి. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను పొందడానికి అవకాశం లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి.

బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి నేతృత్వంలోని మంత్రుల బృందం హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై నివేదికను ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్ ముందు ఉంచింది. టర్మ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీని పూర్తిగా మినహాయించాలని ప్రతిపాదించింది. సీనియర్ సిటిజన్లకు టర్మ్ ఇన్సూరెన్స్‌లు, హెల్త్ ఇన్సూరెన్స్ చెల్లింపులపై పూర్తి మినహాయింపు ఇవ్వాలని పేర్కొంది.

అలాగే ఆరోగ్య బీమా పాలసీలపై రూ.5 లక్షల వరకు 5 శాతం జీఎస్టీ విధించాలని మంత్రివర్గం ప్రతిపాదించింది. దీనిపై డిసెంబర్ 21న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్రాల ఏకాభిప్రాయం వ్యక్తమైనప్పటికీ.. అప్పటికి నిర్ణయం వాయిదా పడింది. ఇటీవల బీమా నియంత్రణ ప్రాధికార సంస్థ జీఎస్టీ కోతపై తన అభిప్రాయాన్ని తెలియజేసిన సంగతి తెలిసిందే. దీంతో ఏప్రిల్ నెలాఖరులో గానీ, మే నెలలో గానీ కౌన్సిల్ సమావేశం ఉండొచ్చు. అక్కడ తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.



# ఆమెతో విడాకులు.. తీవ్ర కుంగుబాటుకు లోనయ్యా: ఆమిర్ ఖాన్



ముంబయి: బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ ( ఇటీవల వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన మాజీ భార్య రీనా దత్తా గురించి మాట్లాడారు. ఆమెను తాను ఎంతగానో ప్రేమించానని అన్నారు. తామిు ఎంతో ఆనందంగా జీవితాన్ని ప్రారంభించినప్పటికీ అనుకోని విధంగా విడాకులు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఆ పరిణామాలను తాను ఏమాత్రం ఊహించలేదని అన్నారు. విడాకుల కారణంగా తాను మద్యానికి బానిసయ్యానని వెల్లడించారు. ఆ బాధ నుంచి బయటపడటానికి తనకు ఎంతో సమయం పట్టిందని వెల్లడించారు.

"రీనాతో విడిపోయిన సమయంలో నేనెంతో బాధపడ్డా. సుమారు మూడేళ్లపాటు అలానే గడిపా. వర్క్‌పై దృష్టి పెట్టలేకపోయా. దాంతో షూటింగ్స్‌కు దూరంగా ఉన్నా. స్క్రిప్ట్ వినలేదు. ఇంట్లో ఒంటరిగా కూర్చొని బాధపడే వాడిని. నిద్ర పట్టేది కూడా కాదు. ఏం చేయాలో అర్థం కాలేదు. ప్రశాంతంగా నిద్రపోవడం కోసం మద్యం తాగడం అలవాటు చేసుకున్నా. అసలు ఆల్కహాల్ గురించి ఏమీ తెలియని నేను ఉన్నట్టుండి రోజుకో బాటిల్ తాగడానికి అలవాటు పడ్డా. ఒక విధంగా చెప్పాలంటే ఏడాదిన్నరపాటు దానికి బానిసయ్యా. దేవదాస్‌లా అయ్యా. తీవ్ర మానసిక కుంగుబాటుకు గురయ్యా. ఆ పరిస్థితి నుంచి బయటపడటానికి ఎక్కువ సమయమే పట్టింది. పరిస్థితిని అర్థం చేసుకున్నా. ఇష్టపడిన వారు పక్కన లేకుండానే జీవితాన్ని కొనసాగించాలని తెలుసుకున్నా" అని ఆమిర్ ఖాన్ చెప్పారు.

1986లో ఆమిర్ ఖాన్ – రీనాదత్తా ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు కుమార్తె ఐరా, కుమారుడు జునైద్ ఉన్నారు. 2002లో ఈ జంట విడాకులు తీసుకుంది. అనంతరం ఆమిర్.. కిరణ్‌రావును వివాహం చేసుకున్నారు. 2021లో వీరిద్దరూ విడిపోయారు. ప్రస్తుతం ఆయన గౌరీ అనే స్నేహితురాలితో రిలేషన్‌లో ఉన్నారు. ఇదే విషయాన్ని ఇటీవల తన పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు.

# రష్మికకు లేని ఇబ్బంది మీకెందుకు? ఏజ్ గ్యాప్‌పై సల్మాన్ రియాక్షన్

%ముంబయి: సల్మాన్‌ఖాన్ రష్మిక ) ప్రధాన పాత్రల్లో కోలీవుడ్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించిన చిత్రం 'సికందర్' . ఈద్ సందర్భంగా ఈ నెల 30న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ట్రైలర్ ఈవెంట్ నిర్వహించింది. ఆ వేడుకలోనే హీరో హీరోయిన్ల వయసు తేడా గురించి ప్రశ్న ఎదురవగా సల్మాన్ ఖాన్ స్పందించారు. ఆమెకు లేని ఇబ్బంది మీకెందుకు?అన్నారు. "నాకు, హీరోయిన్‌కి మధ్య దాదాపు 31 ఏళ్ల తేడా ఉందని కొందరు అంటున్నారు. హీరోయిన్‌కు గానీ, ఆమె తండ్రికి గానీ లేని సమస్య మీకెందుకు? రష్మికకు పెళ్లై పాప పుడితే ఆమె కూడా బిగ్ స్టార్ అవుతుంది. కలిసి నటిస్తాం. అప్పుడు కూడా.. తల్లిగా రష్మిక అనుమతి తప్పనిసరిగా తీసుకుంటా" అని సమాధానమిచ్చారు.



రష్మిక గురించి మాట్లాడుతూ.. "పుష్ప 2' షూటింగ్ రాత్రి 7 గంటలకు పూర్తయిన తర్వాత మా సినిమా షూటింగ్‌కు రాత్రి 9 గంటకు హాజరయ్యేది. ఉదయం 6:30 గంటలకు వర్క్ చేసింది. మళ్లీ 'పుష్ప 2' సెట్స్‌కు వెళ్లేది. కాలికి గాయమైనా చిత్రీకరణలో పాల్గొంది. ఒక్క రోజు కూడా షూట్ క్యాన్సిల్ చేయలేదు'' అని ప్రశంసించారు.

# సుకుమార్ కుమార్తె సినిమా: మరో ఓటీటీలో 'గాంధీ తాత చెట్టు'

ప్రముఖ దర్శకుడు సుకుమార్ తనయ సుకృతి వేణి ప్రధాన పాత్రలో రూపొందిన సినిమా 'గాంధీ తాత చెట్టు' . జనవరిలో బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ చిత్రం.. ఇటీవల ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో రిలీజైంది. ఇప్పుడు మరో ఓటీటీ 'ఈటీవీ విన్' లోకి వచ్చింది. ఆదివారం నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ మొదలైనట్లు సదరు సంస్థ సోషల్ మీడియా వేదికగా తెలిపింది.



పద్మావతి మల్లాది దర్శకత్వం వహించిన ఈ సినిమాకి సుకుమార్ సతీమణి తబితా సమర్పకురాలిగా వ్యవహరించారు. గాంధీజీ సిద్ధాంతాల్ని అనుసరించే అమ్మాయి.. తన ఊరిని కాపాడుకునేందుకు ఏం చేసిందన్నది కథాంశం. ప్రతిష్ఠాత్మక 'దాదాసాహెబ్ ఫిల్మ్ ఫెస్టివల్', 'దుబాయ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్', 'ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా' తదితర పురస్కారాలు ఈ సినిమాని వరించాయి.

నిజామాబాద్ జిల్లా అడ్లూర్‌లో జరిగే కథ ఇది. గాంధీజీకి గుర్తుగా తన తండ్రితో కలిసి పొలంలో ఓ చెట్టు నాటుతాడు రామచంద్రయ్య (ఆనంద చక్రపాణి). ఎప్పుడూ ఆ చెట్టు చెంతనే గడుపుతూ, అందులోనే తన ప్రాణం ఉందని చెబుతుంటాడు. గాంధీ సిద్ధాంతాల్ని నమ్మి అనుసరించే ఆయన.. తన మనవరాలికి గాంధీ (సుకృతి వేణి) అని పేరు పెడతాడు. పేరే కాదు, గాంధీ సిద్ధాంతాల్ని బోధిస్తూ పెంచుతాడు. ఊరిలోనూ, కుటుంబంలోనూ చోటు చేసుకున్న పరిణామాల కారణంగా రామచంద్రయ్య తన భూమికి, చెట్టుకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడతాయి. తన తాత ప్రాణప్రదంగా భావించే చెట్టుని కాపాడేందుకు చిన్నారి గాంధీ ఏం చేసింది? తన తాత బోధించిన గాంధీజీ సిద్ధాంతాలతో ఆమె శాంతియుతంగా చేసిన పోరాటం ఎలాంటి ఫలితాన్నిచ్చిందన్నది తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.

# ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్.. ఆ విషయంలో టెన్షన్ లేదు కానీ: మంచు విష్ణు

హైదరాబాద్: 'కన్నప్ప' చిత్రంతో నటుడిగా రీ ఎంట్రీ ఇస్తున్నట్టు ఉందని మంచు విష్ణు అన్నారు. ఈ సినిమా తన జీవితంలో పాజిటివిటీ నింపిందన్నారు. 'బుక్ మై షో' ఆధ్వర్యంలో జరిగిన రెడ్ లారీ ఫిలిం ఫెస్టివల్ లో ఆయన మాట్లాడారు. "ముందుగా ఈ సినిమా కోసం స్టోరీబోర్డ్ ఆర్టిస్టులను లాస్‌ఏంజెల్స్ నుంచి తీసుకొచ్చా. కన్నప్ప గురించి చేసిన రీసెర్చ్ తర్వాత చాలా డ్రాయింగ్స్ వేశాం. అలా 2015లోనే ఈ మూవీ ప్రయాణం మొదలైంది. 'నేను తక్కువ బడ్జెట్‌లో తెరకెక్కించగలను. కానీ, నువ్వు అనుకున్న స్థాయిలో తీయలేను. కథ ఇస్తా తీసుకో' అని తనికెళ్ల భరణి అన్నారు. ఆయన ఐడియాతో నేను స్క్రిప్టును డెవలప్ చేశాం. ఈ సినిమా ప్రారంభానికి ముందు నేను శివ భక్తుడిని కాదు. ఆంజనేయస్వామి భక్తుడిని. ఎందుకో తెలియదుగానీ 'కన్నప్ప' ప్రయాణంలో శివ భక్తుడిగా మారా. జ్యోతిర్లింగాల దర్శనం నుంచి నా జీవితంలో పాజిటివిటీని చూస్తున్నా. వృత్తిపరంగా ఒత్తిడి ఉన్నా పాజిటివిటీ ముందు అది కనిపించట్లేదు. 'కన్నప్ప'.. నటుడిగా నా నటజీవితం పునః ప్రారంభం అనుకుంటున్నా" అని అన్నారు.



'కన్నప్ప'లో పోషించిన రుద్ర పాత్రలో ప్రభాస్ చాలా కొత్తగా కనిపిస్తారని, నటనకు ఫిదా అవుతారని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తన తండ్రి, నటుడు మోహన్‌బాబుపై ఉన్న ప్రేమ, గౌరవంతోనే ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, శరత్‌కుమార్ తదితరులు ఆ చిత్రంలో నటించారని తెలిపారు. ఆయా హీరోల స్క్రీన్ ప్రెజెన్స్ విషయంలో టెన్షన్ పడలేదని, వారి పోర్షన్ల డిజైనింగ్‌లోనే టెన్షన్ పడ్డానని నవ్వులు పూయించారు. ప్రతి పాత్రకూ ప్రాధాన్యం ఉంటుందన్నారు. నిర్మాతగా వ్యవహరించిన మోహన్‌బాబు కూడా ఓ కీలక పాత్ర పోషించారు. 'మహాభారతం' సీరియల్ ఫేమ్ ముకేశ్ కుమార్ సింగ్ 'కన్నప్ప'కు దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25న సినిమా విడుదల కానుంది.



# మండుటెండలో చెప్పుల్లేకుండా తమన్నా.. 'మిల్కీ బ్యూటీ' అయితే చేయకూడదా

హైదరాబాద్: తమన్నా ఈ కథ ఒకే చేయకపోతే 'ఓదెల2' చేసేవాడిని కాదని దర్శకుడు సంపత్ నంది అన్నారు. ఆయన క్రియేటర్‌గా వ్యవహరిస్తున్న చిత్రమిది. అశోక్ తేజ దర్శకుడు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్ పతాకంపై డి.మధు నిర్మించారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్.సింహా, యువ, నాగ మహేష్, వంశీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఏప్రిల్ 17న విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో శనివారం చిత్ర బృందం విలేకరుల సమావేశం (%ాణజుూా 2 వీశీజుఅ ాఱవీవం వీవవ%) నిర్వహించింది. ఈ సందర్భంగా ఈ మూవీకి కథ అందించిన సంపత్ నంది మాట్లాడారు.

''సాధారణంగా ఒక స్టార్‌కు అవకాశాలు వెళ్తాయి. సూపర్ స్టార్ కోసం మాత్రమే అవకాశాలు వెతుక్కుంటూ వెళ్తాయి. అందుకే ఈ పాత్ర అనుకున్న తర్వాత తమన్నా దగ్గరకు వెళ్లింది. తమన్నా ఒప్పుకోకపోతే, ఈ సినిమా చేసేవాడినే కాదు. 20 ఏళ్లుగా ఎలాంటి ఈగో లేకుండా తమన్నా ఇండస్ట్రీలో పనిచేస్తోంది.

# 'కల్కి2' అప్‌డేట్.. పార్ట్2లో ఎక్కువ భాగం ఆ పాత్రలదే: నాగ్ అశ్విన్

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ ( దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'కల్కి 2898 ఏడీ' గతేడాది విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ప్రేక్షకులు అందరూ 'కల్కి2' కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో పార్ట్–2పై దర్శకుడు నాగ్ అశ్విన్ స్పందించారు.

ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. అసలు ప్రాజెక్ట్–%ఖ% అంటే ఏంటి అనే దగ్గరే ఉన్నాం. అది పూర్తయిన దాని బట్టి షూటింగ్ మొదలు పెడతాం. ఈ ఏడాది చివర నాటికి సెట్స్‌పైకి వెళ్లే ప్రయత్నం చేస్తాం. 'కల్కి'లో మహాభారతం నేపథ్యాన్ని సెట్ చేసుకుని, సుమతి, అశ్వత్థామ పాత్రలను డిజైన్ చేసుకుని ఇక్కడి వరకూ వచ్చాం. ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్ పార్ట్2లో కచ్చితంగా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా భైరవ, కర్ణ యాంగిల్‌లోనే కథ సాగుతుంది. రెండో భాగంలో వీటికి అధిక ప్రాధాన్యం ఉంటుంది. ఇందుకు చాలా వర్క్ చేయాల్సి ఉంది. విడుదల తేదీపై ప్రస్తుతం స్పందించలేను. ఇప్పటివరకూ ఎవరూ ప్రయత్నించని కాన్సెప్ట్‌లనే ఎంచుకుని సినిమాలు చేశా –విలేకరుల సమావేశంలో నాగ్ అశ్విన్

ప్రస్తుతం భారతీయ ఇండస్ట్రీలో ఏ హీరో చేయనన్ని వరుస ప్రాజెక్ట్‌లతో ప్రభాస్ బిజీగా ఉన్నారు. 'ది రాజా సాబ్', 'ఫౌజీ (వర్కింగ్ టైటిల్) ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్నాయి. సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్' త్వరలోనే మొదలుకానుంది. ఇది కాకుండా ప్రశాంత్ నీల్‌తో 'సలార్2: శౌర్యంగ పర్వం', ప్రశాంత్ వర్మతో ఓ మూవీ చేయనున్నారు. 'స్పిరిట్' మూవీ స్క్రిప్ట్ లాక్ అయింది. వీలైనంత త్వరగా పూర్తి చేయాలని దర్శకుడు సందీప్ భావిస్తున్నారు. అందుకు ప్రభాస్‌ను వరుస డేట్స్ అడిగినట్లు టాక్ వినిపిస్తోంది. అంతేకాదు, సినిమా పూర్తయ్యే వరకూ మరో మూవీకి వెళ్లకూడదని కండీషన్ పెట్టారట. ఎంత వేగంగా తీసినా ఈ ఏడాది చివరి నాటికి కానీ, ప్రభాస్ 'స్పిరిట్' నుంచి బయట పడలేరు. ఈలోగా నాగ్ అశ్విన్ 'కల్కి2' ఫుల్ స్క్రిప్ట్‌ను రెడీ చేసుకోవడంతో పాటు, పార్ట్2లో ఇతర పాత్రలకు సంబంధించి కొంత షూటింగ్ పూర్తి చేయాలని భావిస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి :జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులు 169



కరీంనగర్, మార్చి 24(భారత శక్తి):ప్రజావాణికి వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, ఎన్నో వ్యయ ప్రయాసలతో ఇక్కడికి వస్తున్న వారి దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. సంబంధిత అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులతో పాటు పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణికి మొత్తం 169 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓలు రమేష్, మహేశ్వర్, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల మనోభావాలు దెబ్బతిస్తే సహించేది లేదు:మాజీ మేయర్ సునీల్ రావు



కరీంనగర్, మార్చి 24(భారత శక్తి):భారత రాష్ట్ర సమితి ఉమ్మడి జిల్లా సన్నాహక సమావేశం కాదనీ, అధికారం కోల్పోయి ఆ బాధతో ఓదార్పు సమావేశం ఏర్పాటు చేసారనీ మాజీ నగర మేయర్, బిజెపి నాయకులు వై. సునీల్ రావు ఎద్దేవా చేశారు. కేటీఆర్ అయోధ్య నుండి వచ్చినవి అక్షింతలు కావనీ, రేషన్ బియ్యం తెచ్చి అక్షింతల పేరుతో పంచి ప్రజలను మోసం చేశారని చేసిన వాఖ్యలను తీవ్రంగ ఖండించారు. సోమవారం నగరంలోని ఓ ప్రైవేట్ పంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక వర్గం ఓట్ల కోసం, మద్దతు కోసం యావత్తు హిందు సమాజాన్ని కించ పరచడం శోచనీయమన్నారు.హిందువుల మనోబాలను కించ పరుస్తే.. హిందు సమాజం అంతా ఏకమౌతుందనీ దాంతో పార్టీ నష్టపోతుందని సూచించారు.మీరు చేసిన వాఖ్యలను హిందు సమాజం అంతా గమనిస్తుందనీ చెప్పారు.ఎన్నికల సందర్భాల్లో తగిన రీతిలో మీకు బుద్ది చెప్పినప్పటికీ,బి ఆర్ ఎస్ తీరు మారడం లేదనీ ఆరోపించారు. అయోధ్యలో గుడి నిర్మాణం చేయడం అనేది హిందు ప్రజల చిరకాల వాంఛన్నారు. ఆ వాంచను నెరవేరుస్తున్న ఘనత భారతీయ జనతా పార్టీ నరెంద్ర మోడిదేనని చెప్పారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు అభివృద్ధి అంటే తెలియదని విమర్శలు చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. గుడి పేరుతో పునాది వేశారే తప్ప,ఇటుక పెల్లె కూడ పెట్టని ఘనత అప్పటి మీ ప్రభుత్వానిధని గుర్తుచేశారు.కేంద్ర మంత్రి సంజయ్ రాజకీయంగా ఎలాంటి పదవి లేని సమయంలో నగరంలో శక్తి టెంపుల్ నిర్మాణం చేసిన ఘనత బండి సంజయ్ కుమార్ దక్కుతుందన్నారు.కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ కుమార్ నాయకత్వం లో చాలా దిగ్విజయంగా కొనసాగుతున్నాయనీ చెప్పారు.కరీంనగర్ కు స్మార్ట్ సిటీ హోదా ఎలా వచ్చిందనే విషయం పురపాలక శాఖ మంత్రి గా పని చేసిన మీకు తెలియక పోవడం మూర?త్వం. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా 100 స్మార్ట్ సిటీ నగరాలను ఎంపిక చేస్తే కరీంనగర్ కు ఆ హోదా దక్కిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. మీరు ఏంశారు...? కరీంనగర్ నగరానికి కేబుల్ బ్రిడ్జ్ అని తెచ్చి, వేసిన రోడ్లు లేచి పోయి బిగించిన లైట్లు రాకుండ కళావిహీనంగా ఉందనీ ఆరోపించారు. మానేరు రివర్ ఫ్రంట్ పరిస్థితి ఎలా ఉందంటే.. మొండి గోడలు,మట్టి కట్టలు పోసి వందల కోట్ల రూపాయల దుర్వినియోగానికి సజీవ సాక్ష్యంగా అవన్నారు.200 కోట్ల పనులని చేసి ఎలా ప్రజాధనం దండుకున్నారో త్వరలోనే కరీంనగర్ ప్రజలకు విన్నవించ బోతున్నామని చెప్పారు.వందల కోట్ల రూపాయల తో మానేరు వాగుకు చెక్ డ్యాంలు కడితే ఎలా కూలిపోయాయో సజీవ సాక్ష్యాలుగా కనిపిస్తున్నాయన్నారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు దుబాల శ్రీనివాస్, మొండయ్య, చంద్రమౌళి, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ దేశవ్యాప్తంగా ఒక యజ్ఞంలా ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మార్చి 24: కామారెడ్డి పట్టణంలోని శుభం ఫంక్షన్ హాల్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్, సన్నాహక సమావేశం నిర్వహించారు. దీనికి అబ్జర్వర్లుగా కామారెడ్డి నియోజకవర్గా ఇంచార్జ్ ఓబిసి జాతీయ ఉపాధ్యక్షుడు కత్తి వెంకటస్వామి, బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర గిరిజన శాఖ కార్పొరేషన్ చైర్మన్, కొట్నక తిరుపతి, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ నరేష్ జదవ్, ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొన్నారు. సభాధ్యక్షులుగా కైలాస్ శ్రీనివాసరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేయడానికే ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అంబేద్కర్ పై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు గాను హోం మంత్రి అమిత్ షాను పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేయాలనే దీమా ప్రధాన డిమాండ్,జిల్లా అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, ప్రతి వాడవాడలో ఇంటింటికి మన రాజ్యాంగ అవశ్యకతను తెలుపుతూ, మహాత్మా గాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని చేత పట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరకంగా నిరసనలు తెలిపి ప్రజలను చైతన్యవంతులను చేయాలి.అలాగే గాంధేయ మార్గంలో ఊరూర పాదయాత్ర చేపట్టాలి. పాదయాత్రలో జాతీయ జెండాతో మహాత్మా గాంధీ చిత్ర పటం,అంబేద్కర్ చిత్రపటం రాజ్యాంగం తీసుకెళ్ళాలి.రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశమనగడ సాధ్యం అన్నారు. కేంద్రంలోని బిజెపి రాజ్యాంగ విలువలను కాలరాస్తూ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తుందన్నారు. మతవాదుల నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే మరోసారి గాందేయ మార్గంలో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్, పేరుతో గ్రామ గ్రామాన పాదయాత్రలు చేపట్టాలి. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రతి గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేయాలి.అంబేద్కర్ గొప్పతనాన్ని చాటి చెప్పి మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి. అని కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరూ ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొనని పనిచేయని పార్టీ నేతలపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే ఈ పాదయాత్రలో పాల్గొని ప్రజల బాగోగులు తెలుసుకొని వారి సమస్యలు తీస్తేనే మనం విజయం సాధిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధం సంస్థ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, కౌన్సిలర్లు, సర్పంచులు,వార్డ్ మెంబర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చొప్పదండి మండల పంట నష్టపోయిన రైతులకు భరోసా కల్పించాలి: బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి



కరీంనగర్, మార్చి 24(భారత శక్తి):చొప్పదండి మండలంలో పంట నష్టపోయిన రైతులను ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం పరామర్శించి భరోసా కల్పించి, నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఇప్పటివరకు పంట నష్టపోయిన రైతులను, రాష్ట్ర మంత్రులు గాని, శాసనసభ్యులుగాని పరామర్శించకపోవడం విడ్డూరమని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే ఆలోచనలో లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. సోమవారం సిచొప్పదండి మండలం కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామాల్లో అకాల వర్షం, గాలి దుమారాల ధాటికి దెబ్బ తిన్న వివిధ రైతుల మొక్కజొన్న, వరి పంటలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి తో కలసి పరిశీలించి ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యను తీసుకు వెళ్తామని భరోసా కల్పించారు.అనంతరం సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్క కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే సుమారు మూడు వందల ఎకరాల పంట నష్టం జరిగిందని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం అంచనాలు రూపొందించి నివేదిక పంపమని క్షేత్ర స్థాయి ఆదికారులను అదేశించలేదని దీనితో గతంలో మాదిరే ఎలాంటి నష్ట పరిహారం అందదనే ఆందోళన లో రైతులు ఉన్నారని అందుకే స్థానిక శాసన సభ్యులు ఒక్కసారి నియోజక వర్గం పర్యటించి రైతుల్లో భరోసా నింపాలని ఆయన కోరారు. వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు తయారు చేస్తున్న పంట నష్ట పరిహార నివేదికలు ఏ రోజుకారోజు గ్రామ, మండల పంచాయతీ నోటీసు బోర్డులో అంటించాలని ప్రజల అభ్యంతరాలను పరిష్కరించాలని సర్వే పారదర్శకంగా సాగాలని అంతే కాని అధికార పార్టీ నాయకుల దొడ్ల లో కూర్చుని నివేదికలు రూపొందించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.ఒకవైపు భూగర్భ జలాలు తగ్గిపోయి రైతులు ఆందోళన లో ఉంటే మరోవైపు చేతికి అందివచ్చిన పంటలు అకాల వర్షాలతో నెలమట్టమవడం చూసి రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు.ప్రకృతీ వైపరీత్యాలను తట్టుకోడానికి పంటల భీమాను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన చేతిగుర్తు ప్రభుత్వం ఇప్పుడు రైతులకు మొండి చేయి చూపడం వలననే ఇలాంటి విపత్తు సంభవించినప్పుడు రైతులు నష్ట పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు తోట కోటేష్ , గొల్ల గట్టయ్య ,మొగిలి సారయ్య,, గన్ను నరసింహారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు,దొంతి సారపు సంపత్ , గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలసాగరం అంజయ్య , సాదుల రమేష్ వెంకటరమణ ,బండారి సంపత్ రైతులు చీకటి శ్రీనివాస్ ,ఎడవల్లి లచ్చయ్య, దొంతి సారపు కనకయ్య ,గన్ను బుచ్చి రామ్ రెడ్డి ,వెంకటస్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి :జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, మార్చి 24(భారత శక్తి):ప్రజావాణికి వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, ఎన్నో వ్యయ ప్రయాసలతో ఇక్కడికి వస్తున్న వారి దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. సంబంధిత అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులతో పాటు పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణికి మొత్తం 169 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓలు రమేష్, మహేశ్వర్, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# గడ్డం కేశవమూర్తిని సన్మానించిన ప్రెస్ క్లబ్ బాద్యులు

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మార్చి24:గోవాలో జరిగిన 47వ భారత మాస్టర్స్ (వెటరన్) నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తిని సోమవారం సన్మానించిన ప్రెస్ క్లబ్ బాధ్యులు. నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్స్ వెటరన్ విభాగంలో 55 ప్లస్ లో గడ్డం కేశవమూర్తి గుజరాత్ , రాజస్థాన్ , జట్టు క్రీడాకారులను సునాయాసంగా ఓడించారు. జాతీయస్థాయి మెయిన్ డ్రాలో ప్రవేశించి ఝూర?ండ్ జట్టు క్రీడాకారులపై 21-13, 21-11 స్కోరుతో విజయం సాధించారు. ఆరుపదుల వయసులో మాటల్లోనే కాకుండా క్రీడల్లో కూడా అద్భుత ఫాంతో పథకం సాధించిన గడ్డం కేశవమూర్తిని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ లు శాలువాకప్పి, జ్ఞాపిక అందించి సత్కరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి సలహాలు, సూచనలు క్లబ్ కు అవసరమని, నిరంతరం జర్నలిస్టుల పక్షాన నిలుస్తూ తన వాధ్గాటితో తప్పొప్పులను నిర్భయంగా వెల్లడించే గొప్పననసున్న నాయకుడు కేశవమూర్తి అని కొనియాడారు. ఎంతో క్రమశిక్షణతో ఉంటే తప్ప 59 ఏళ్ల వయస్సులో షటిల్ ప్లేయర్ గా రాణించడం సాధ్యం కాదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, ఈసీ మెంబర్ దిలీప్, జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు కక్కెర్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గీతా వాణి పుస్తక ఆవిష్కరణ చేసిన యువ నాయకులు బాజీరావు.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 24: నిర్మల్ జిల్లా బైంసా మండలం ఈలేగాం గ్రామవాసి లిడా. రెడ్ల బాలాజీలి గారు రచించిన లిగీతా వాణిలి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం యువ నాయకులు బాజీరావు నివాసం వద్ద జరిగింది,ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమాజంలో శాంతి మరియు ఆధ్యాత్మికత పెరగాలంటే బాలాజీ రెడ్ల రచనలు గీత వాణి, గీత శక్తి ఉపయోగపడతాయని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నాగేష్ , డాక్టర్ రజనీకాంత్ , చార్టెడ్ అకౌంటెంట్ సంపత్. మరియు అతిథులుగా సంగీత కళాకారులు వర్షా, అనిలా మేడం, కవి కృష్ణమూర్తి , అడ్వకేట్ వినాయక, మోటివేషనల్ స్పీకర్ లక్ష్మణ్, డా. గణేష్, గంగాధర్ యాదవ్ గారు, ఉప్పు భోజన్న , మాధవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy